ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 192, పేజీలు : 12 వెల : 6.50

మణిపూర్‌లో మరో దారుణంపై పోలీసులకు మహిళ ఫిర్యాదు
5లో

యుద్ధానికి సిద్ధంకండి: సైన్యానికి కిమ్ ఆదేశం

# వీగిన 'అవిశ్వాసం'



● లోక్‌సభలో విపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన 'అవిశ్వాస పరీక్ష'లో ఎన్‌డిఎ ప్రభుత్వం విజయం ● మణిపూర్ శాంతికి నా హామీ: ప్రధాని మోడీ ● కాంగ్రెస్ రాజకీయంవల్లే ఈశాన్య రాష్ట్రం నలిగిపోతోందన్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** లోక్‌సభలో విపక్ష కూటమి ఇండియా ప్రధానిమోడీప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. లోక్‌సభలో ఈతీర్మానాన్ని అధికారపక్షం ఓడించింది. అంతే కాకుండా లోక్‌సభలో ప్రతిపక్షనేత ఆధిర్‌రంజన్ చౌదరిని సభనుంచి సస్పెండ్‌చేసారు. బిజెపి ఎంపి వీరేంద్రసింగ్, కాంగ్రెస్ నేత ఆధిర్‌రంజన్ చౌదరిల ప్రవర్తన సభసాంప్రదాయాలకు అనుగుణంగా లేదని స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తంచేసారు. బిజెపి ఎంపిని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి సమర్థించి ఆయన సభాసాంప్రదాయాలను పాటించారని చెపుతూ ఆధిర్‌రంజన్ చౌదరిని సస్పెండ్ చేయాలని తీర్మానం ప్రవేశపెట్టడంతో సభ ఆమోదించింది. దీనితో స్పీకర్ ఆధిర్‌ను సభనుంచి సస్పెండ్‌చేస్తున్నట్లు ప్రకటించారు. మూజువాణి ఓటుతో ఎన్‌డిఎ ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన తీర్మానం ఓడిపోయినట్లు స్పీకర్‌ప్రకటించారు. ప్రధానిమోడీ తీర్మానంపై జరిగిన చర్చలో సుదీర్ఘ ప్రసంగం చేస్తుండగానే ప్రతిపక్ష ≫6

# రైతులు, మహిళలకు ఆర్థిక చేయూత



గురువారం సహకారబ్యాంకుల లక్ష్యాలు, పురోగతి నివేదిక ప్రతిని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

## వారు బలీయంగా ఉంటేనే గ్రామీణ వ్యవస్థ పటిష్టం

## రైతు భరోసా కేంద్రం ఉంటే ఆప్కాబ్ డిసిసిబి ఉన్నట్లే: సిఎం

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:**మహిళలు, రైతులు ఆర్థికంగా బలీయంగా ఉన్నప్పుడే గ్రామీణ వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతులు, మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేదిశలో ప్రభుత్వం శక్తివంతమైన కార్యాచరణను అమలు చేస్తోందన్నారు. సహకార, ఆప్కాబ్, మార్కెటింగ్ వ్యవస్థలపై గురువారం తన మజిలీ కార్యాలయంలో సిఎం జగన్ సమీక్షను నిర్వహించారు. సహకారబ్యాంకుల లక్ష్యాలు, పురోగతికి నివేదిక ప్రతిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపి వ్యవసాయాధిరత రాష్ట్రమన్న విషయాన్ని ఎప్పుడు గుర్తుపెట్టుకోవాలన్నారు. వ్యవసాయ కార్యక్రమాలకు, మహిళల స్వయం ఉపాధి కార్యక్రమాలకు తక్కువ వడ్డీకే రుణాలు అందించాలన్నారు. తద్వారా వారినిచేయిపట్టుకుని నడిపించగలుగుతామన్నారు. ఈ లక్ష్యసాధనల ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, పిఎసిఎస్‌లు, ఆర్బీకేలు భాగస్వామ్యం ≫2

## గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలు

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:**శాసన మండలిలో గవర్నరు కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎంఎల్‌సీ స్థానాలను భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ప్రభుత్వ ఎక్స్‌అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా గురువారం ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌చే నామినేట్ చేయబడిన కర్రిపద్మశ్రీ, డాక్టర్ కుంభా రవిబాబులను ఆ ఖాళీ స్థానాల్లో శాసన మండలి సభ్యులుగా నియమిస్తూ జీఓఎంఎస్ సంఖ్య 87ను ≫2

# సర్పంచ్‌ల ఆత్మహత్యలకు ప్రభుత్వానిదే బాధ్యత

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని అపహాస్యం పాలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తీరు, రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన సర్పంచ్ వ్యవస్థను నీరుగారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి చోద్యం చూస్తున్న రాష్ట్రప్రభుత్వం, మిత్రపక్షమైన జనసేనతో కలిసి సర్పంచ్‌లకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై పోరు కొనసాగిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. సర్పంచ్‌ల అధికారాలను నిర్వీర్యం చేసి గ్రామాల అభివృద్ధిని కాలరాస్తూ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర వైఎస్సార్సీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బిజెపి జనసేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ప్రధాన కేంద్రాలు కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా గురువారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ ప్రకాశం భవనం ధర్నాస్థలి వద్ద బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి నేతృత్వంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు, జీవనాడులు, దేశ సమగ్రతను సజీవంగా ఉంచుతూ దాదాపు 80శాతం ప్రజలు గ్రామాల్లో నివసిస్తున్నారని, అక్కడి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి రాజ్యాంగం స్పష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసిందని, ఆ వ్యవస్థకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉన్నా ప్రస్తుతం రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా వారి పాలన పంచాయతీ రాజ్ వ్యవస్థను శూన్యం ≫2

## నేడు సిఎం జగన్
# అమలాపురం రాక

## వైఎస్సార్ సున్నా వడ్డీకి బటన్ నొక్కి పంచనున్న సిఎం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తొలిసారిగా నేడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వస్తున్నారు. ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం ఉదయం 9.45 నిమిషాలకు పోలీస్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన సభావేదిక వద్దకు చేరుకుంటారు. అనంతరం పది నిమిషాలు ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తారు. 11 గంటల నుండి 11.20 వరకు ఉన్నతాధికారులు, మంత్రులు ప్రసంగిస్తారు. 11.25 నుండి మధ్యాహ్నం 12గంటల వరకు సిఎం జగన్ మహిళలను ఉద్దేశించి మాట్లాడతారు. అనంతరం వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకానికి బటన్ నొక్కి ప్రారంభిస్తారు. కార్యక్రమం అనంతరం సిఎం జగన్ తిరిగిహెలిప్యాడ్‌వద్దకు చేరు ≫2





గురువారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ప్రసంగిస్తున్న రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి

# ప్రభుత్వానిదే బాధ్యత

≫ చేస్తున్నారని, సర్పంచ్‌లకు ప్రత్యేకమైన ఖాతాలు ఏర్పాటు చేసిన నిధులు పంపించాల్సి ఉందని, కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను సర్పంచ్‌ల ప్రమేయం లేకుండానే దారి మళ్లిస్తుందని, నిధుల లేమితో సర్పంచ్‌లు తాము ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి బయట నుంచి అప్పు సొమ్ము చేసి ఆ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాని తాలూకా బిల్స్ కూడా సరైన సమయానికి పాస్ చేయకుండా వారిని ప్రభుత్వం అభద్రత భావంలోకి నెట్టేసిందని, సర్పంచ్‌లను ఆత్మహత్యలకు పాల్పడేలా రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందన్నారు.

మహాత్మగాంధీ రూరల్ డవలప్‌మెంట్ గ్యారెంట్ యాక్ట్ ద్వారా రూ.8629 కోట్లు వస్తే వానిని సంపద సృష్టికి ఖర్చు చేయకుండా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలనిర్మాణానికి ఉపయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధిపై సీతకన్ను వేసిందని, రాజ్యాంగబద్ధమైన సర్పంచ్ వ్యవస్థను అవమాన పరుస్తూ అవస్థలు పాలు చేస్తుందని, గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్వీర్యం చేస్తూ గాంధీని అవమాన పరుస్తున్నారని సర్పంచ్‌గా ఎన్నికై కూడా గ్రామాభివృద్ధి సాధించలేక చేసిన పనుల బిల్స్ ప్రభుత్వం అందించకపోవడం వల్ల దర్శిలో బాదం ధనలక్ష్మీ, పల్నాడులో వెంకటేశ్వర్లు, విజయనగరం తదితర జిల్లాల్లో ఒకటి ఎండు ఆతన్మత్యలు పత్రిక కథనాల్లో మనం చూస్తున్నామని తెలిపారు. వీరి మరణాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.

వైఎస్సార్సీ అధికారిక ట్విట్టర్ అకౌంట్లో 85శాతం సర్పంచ్‌లు మా వైఎస్సార్సీ వారే ఉన్నారని, మరి మా సర్పంచ్‌లకు అన్యాయం ఎలా చేస్తామని పోస్ట్ పెట్టుకున్నారని, మరి మరణించిన వైఎస్సార్సీ సర్పంచ్‌లకు ఎలాంటి, ఎవరు సమాధానం చెప్తారని వారికి న్యాయం ఎవరు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులను పంచాయతీలకు సకాలంలో చెల్లించాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు తక్షణం చెల్లించాలని, సర్పంచ్‌లు అప్పులు చేసి పంచాయతీల అభివృద్ధి కోసం పెట్టిన వ్యయం వెంటనే విడుదల చేయాలన్నారు.


గ్రామ పంచాయతీల ఆదీనంలోనే వాలంటీర్లు, గ్రామ సచివాలయాలు, కార్యకలాపాలు నిర్వర్తించాలని, ఇప్పటి వరకు పంచాయతీల కోసం ఖర్చు చేసిన కాంట్రాక్టర్ల బిల్లులు తక్షణం చెల్లించాలనే డిమాండ్లతో జాయింట్ కలెక్టర్‌కు విజ్ఞానపత్రం అందించారు.

ధర్నా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు డి.పురందేశ్వరి, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ లంకాదినకర్, జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, ఈదర హరిబాబు, జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, సర్పంచ్‌లు, బిజెపి జనసేన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


# మహిళలకు ఆర్థిక చేయూత

≫ కావాలన్నారు. అందుకే వీటి నెట్‌వర్క్‌ను కుడా విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు రైతు భరోసా కేంద్రాల రూపంలో ప్రతి గ్రామంలో కుడా ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు శాఖలు ఉన్నట్లే అన్నారు. రైతు భరోసా(ఆర్బీకె)ల స్థాయి లోనే రైతులకు రుణాలు అందించే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టినట్లు వివరించారు. రైతులకు వ్యవసాయపెట్టుబడులకు సమీపంలోనే రుణాలందించాలనే నిర్ణయంతో పలు సంస్కరణలు అమలులోకి వచ్చాయన్నారు. రైతు భరోసా కేంద్రాలంటే గ్రామాల్లో బహుళ ప్రయోజన కరమైనవి ఉండాలన్నదే ఆశయమన్నారుమరే ఇతర బ్యాంకు లేని అవకాశం సహకార బ్యాంకులకు మాత్రమే ఉందన్నారు. వీటి ద్వారా కార్యకలాపాలను మరింత ముమ్మరం చేయాలన్నారు. ఈ లక్ష్యందిశగా పిఏసిఎస్ (ప్యాక్స్), డిసిసిబి, డిసిఎంఎస్, ఆప్కాబ్‌లు వాటి కార్యకలపాలు పెంచాలన్నారు. ఆప్కాబ్‌లో గతంలో చూడని పురోగతి కనిపిస్తోంది. ఆప్కాబ్ మన బ్యాంకు, దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలన్నారు. సహకార రంగంలో మనం తీసుకున్న కీలక మార్పులు ఫలితంగాపూ డిసిసిబిలు నష్టాల నుంచి బయటపడి లాభాల బాటన ప్రయాణం చేస్తున్నాయన్నారు. సహకార బ్యాంకులు కమర్షియల్ బ్యాంకులతో పోటీ పడుతున్నాయన్నారు, సహకార రంగంలో రాష్ట్రంలో కొత్త నిర్ణయాలు ఆచరిస్తున్నామన్నారు. దేశం అనుసరిస్తుందన్నారు. ఆప్కాబ్ నిలబడిన పరిస్థితి చూస్తే గర్వంగా ఉందన్నారు. ఆప్కాబ్ కార్యకలాపాల్లో పాలుపంచుకుంటున్న వారందరికి ధన్యవాదాలు, చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతికి ఆప్కాబ్ కృషి చేస్తోందన్నారు. ఆప్కాబ్ రైతులకు ఇస్తున్న చేయూత ఎనలేనిదన్నారు. విప్లవాత్మక మార్పులు ఆప్కాబ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయన్నారు. ఆప్కాబ్‌తోనే రైతులకు బ్యాంకింగ్ వ్యవస్థ చేరువైందన్నారు. 2019 నాటికి ఆప్కాబ్ టర్నోవర్ కేవలం రూ.13,322 కోట్లు టర్నోవర్‌కు పరిమితమైందన్నారు. ఈ నాలుగేళ్లలో రెండు సార్లు జాతీయ అవార్డులను ఆప్కాబ్ సాధించిందన్నారు. 2023 నాటికి మార్చి నాటికి ఆప్కాబ్ 36,732.,43 కోట్లు ఆప్కాబ్ ఆర్థిక కార్యకలపాలు పెరిగాయన్నారు. ఈ నాలుగేళ్లలో 175శాతం వృద్ధిరేటు పెరిగింద న్నారు. 50శాతానికి నిరర్ధక ఆస్తులు తగ్గాయన్నారు. చేయూత ద్వారా మహిళల స్వయం శక్తి సంఘాల ఉపాధికి ఆప్కాబ్ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తించిన లబ్దిదారునకు వరుసగా నాలుగేళ్ళ పాటు ప్రభుత్వం ఆ మహిళ చేతిలో డబ్బులు పెడుతుందన్నారు. దీన్ని స్వయం ఉపాధి మార్గం దిశగా నడిపించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలోను ఆర్బీకె, ప్యాక్స్‌కు అనుంధానం కంపూటరైజేషన్, డిజిటలైజేషన్, అక్కడ నుంచి డీసీసీబీ, అక్కడ నుంచి ఆప్కాబ్‌కు అనుసంధానం ఈ రకమైన భారీనెట్‌వర్క్ ఏ బ్యాంకుకు లేదన్నారు. వీటన్నింటికి తోడు ఆర్బీకెల్లోను బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఉన్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. ప్రతి గ్రామంలోను డిజిటల్ లైబ్రరీలు తయారవుతున్నాయి. గ్రామ స్థాయిలోనే ఫైబర్ గ్రిడ్ చేరుకుంటుందన్నారు. ఇవన్ని రాబోయే రోజుల్లో మంచి మార్పులకు నాందిఅన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు, రైతు భరోసా కేంద్రాలను ఒక దానితో ఒకటి అనుసంధానం చేసామన్నారు. ప్రతి పాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోకి 3 నుంచి 4 రైతు భరోసా కేంద్రాలను తీసుకుని వచ్చామన్నారు. క్రెడిట్, నాన్ క్రెడిట్ సేవలు పిఏసిఎలు ఆర్బీకేలు ద్వారా అందిస్తున్నాయి.

రుణాలకు సంబంధించి దరఖాస్తుల ఆర్బీకేలు ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు స్వీకరిస్తాయన్నారు. ప్రైమరీ, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ వ్యవస్థలు డిసిఎంఎస్‌ల ద్వారా ఇంటిగ్రేడ్ కావాలని పేర్కొన్నారు. వీటన్నింటి మీద సమూల అధ్యయనం చేసి చర్యల కోసం తగిన నివేదిక ఇవ్వాలన సిఎం జగన్ అధికారులను కోరారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో ప్రొఫెషనలిజం పెంచామని సిఎం జగన్ తెలిపారు. పిఏసిఎస్‌లు, డీసీఎంఎస్‌లోను ప్రొఫెషనలిజం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పిఏసిఎస్‌ల ద్వారా రైతులకు అందించే ఎరువులు, మిగిలిన వాటిలో నాణ్యత చాలా ముఖ్యమని, కల్తీలకు ఆస్కారం లేకుండాచూడాలని సీఎం జగన్ చెప్పారు. నవంబర నాటికి పిఏసిఎస్‌లలో పూర్తి స్థాయి కంప్యూటరీకరణ రావాలని తెలిపారు. పిఏసిఎస్‌ల కింద నడిచే పెట్రోలు బంకుల్లో ఎలక్ట్రిక్ వాహనాలకు చార్జింగ్ యూనిట్లు కుడా ఏర్పాటు చేయాలని సొఎం జగన్ అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పిఏసిఎస్‌లు కీలకపాత్ర పోషించాలన్నారు, వెబ్‌ల్యాండ్స్, రెవెన్యూ రికార్డులనును పూర్తి అప్‌డేట్ చేయాలన్నారు. కమర్షియల్ బాంకులకన్నా, తక్కువ వడ్డీలకే రైతులకు, మహిళలకు వడ్డీలు ఇవ్వాలని సీఎం జగన్ అధికారలకు సూచించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పిఏసిఎస్‌లు కీలక పాత్ర వహించాలని సిఎం జగన్ పదే, పదే సమావేశంలో ప్రస్తావించారు. ఆప్కాబ్‌లో వ్యవసాయ, మార్కెటింగ్, సహకారశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహం రెడ్డి, వ్యవసాయం, సహకార శాఖ ముఖ్యకార్యదర్శి చిరంజీవి చౌదరి, ఆర్థికశాఖ కార్యదర్శి కెవీవీ సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు,



జూలై 14న ల్యాండర్ ఇమేజ్ కెమెరా చిత్రీకరించిన భూమి ఫొటో



ఆగస్టు 6న ఎల్‌హెచ్‌విసి కెమెరా తీసిన చంద్రుని ఫొటో

# దూసుకు వెళ్తున్న చంద్రయాన్

## విడుదలవుతున్న జాబిల్లి చిత్రాలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 10 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్ అద్భుత పనితీరును ఆస్వాదిస్తోంది. గత నెల 14న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం ఇప్పటికే పలు మార్లు ఫొటోలు తీసి భూకేంద్రాలకు పంపించి ఉంది. అయితే తాజాగా ఇస్రో మరో రెండు అత్యద్భుత ఛాయాచిత్రాలను విడుదల చేసింది. ఇందులో ఒకటి రాకెట్ ప్రయోగం జరిగిన రోజు అందులోని ఆన్‌బోర్డు కెమెరా ఒక చిత్రాన్ని తీసి భద్రపరిచి ఇప్పుడు పంపించింది. వెళుతూ వెళుతూ ఎల్‌విఎం3 బాహుబలి రాకెట్‌లో అమర్చిన ల్యాండర్ ఇమేజర్ కెమెరా తీసిన భూమి ఫొటో ఇది. ఆ తర్వాత ఈ నెల 6న చంద్రయాన్-3 చంద్రుని చుట్టూ పరిభ్రమిస్తున్నప్పుడు చంద్రుని ఇంకో భాగాన్ని చిత్రించి పంపించింది. చంద్రయాన్-3లో ప్రవేశపెట్టిన అత్యంత శక్తివంతమైన ల్యాండర్ హారిజంటల్ వెలాసిటి కెమెరా (ఎల్‌హెచ్‌విసి) ఈ ఛాయాచిత్రం తీసింది. ప్రస్తుతం ఇస్రో వీటిని అధికారికంగా ప్రకటించింది.

# అమలాపురం రాక

≫ కుంటారు. హెలిప్యాడ్ వద్ద మద్యాహ్నం 12.30 గంటల నుండి 1గంట వరకు అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని వైఎస్సార్సీ నాయకులతో ముఖాముఖి మాట్లాడతారు. అనంతరం హెలికాప్టర్‌లో తాడేపల్లి ఆయన నివాసానికి బయలుదేరతారు. ప్రతిపక్షంలో ఉండగా పాదయాత్రలో అమలాపురం వచ్చిన జగన్ మరల అధికారంలోకి వచ్చాక సిఎం హోదాలో మొట్ట మొదటిసారిటా అమలాపురం వస్తున్నందున ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. సీఎం జగన్ సభకు లక్ష మంది జనాన్ని తీసుకువచ్చేలా కూడా అధికార యంత్రాంగం సిద్ధమైంది. అందుకు ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు, ఆటోలను వినియోగిస్తున్నారు. సభా వేదిక వద్ద సుమారు 45వేల మంది కూర్చునేలా 32 గ్యాలరీలు ఏర్పాటు చేశారు. క్రింది స్థాయి నుండి ఉన్నతాధికారుల వరకు సిఎం జగన్ సభ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఆర్డీఓ బి వసంత రాయుడు ఉపాధ్యాయునిలా అవతారమెత్తారు. విధులకు హాజరయ్యేందుకు వచ్చిన అధికారులకు అటెండెన్స్ వేసి వారికి కేటాయించిన బాధ్యతలను అప్పగించారు. తహసీల్దార్ పరమట శ్రీ పల్లవి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నారు. తొలిసారిగా అమలాపురం వస్తున్న సీఎం జగన్‌కు ఘనస్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ స్పష్టం చేశారు.

సిఎం సభ ఏర్పాట్లను మంత్రి విశ్వరూప్, ఎంపి చింతా అనురాధ, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్ కుమార్, రాపాక వరప్రసాద్, ఎమ్మెల్సీలు తలశీల రఘురాం, బొమ్మి ఇజ్రాయిల్, మంత్రి తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించారు. అదేవిధంగా పోలీసు శాఖ పరంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఇద్దరు ఎమ్మెల్సీలు

≫ జారీ చేసారు. గతంలో గవర్నరు కోటాలో శాసనమండలి సభ్యులుగా నియమించబడిన చాదిపిరాళ్ల శివనాథరెడ్డి, ఎన్ఎండి ఫరూక్ పదవీ కాలం గత నెల 20వ తేదితో ముగిసిన నేపథ్యంలో ఆ ఖాళీస్థానాల్లో నూతనంగా వీరిరువురిని నియమిస్తూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ప్రభుత్వ ఎక్స్అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్‌కుమార్ మీనా ఉత్తర్వులను జారీ చేసారు.

# వైద్య, ఆరోగ్యంలో మరో విప్లవం

## కేన్సర్ రోగులకు అత్యాధునిక వైద్య సదుపాయం

## ఆరోగ్య ఆసరాకింద సహాయం పొందే కేన్సర్ రోగులకు ఉచిత బస్ ప్రయాణం: సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పరిధిలో ఉన్న అన్ని ఆస్పత్రుల్లో క్యాన్సర్ రోగుల పాలియేటివ్ కేర్ కోసం 5శాతం పడకలను కచ్చితంగా కేటాయించే విధంగా చర్యలు తీసుకున్నారు. సీఎం జగన్ ఈ విషయంలో ప్రత్యేకంగా శ్రద్ద చూపించాలని ఆరోగ్యశ్రీ పరిధిలోని ప్రతికా యన్సర్ ఆస్పత్రిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ క్యాన్సర్ ఆస్పత్రులను హోమిబాబా క్యాన్సర్ ఆస్పత్రుల్లో నడుస్తున్న క్యాన్సర్ గ్రిడ్‌కు అనుసంధానం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. ఐబ్రెస్ట్ స్క్రీనింగ్‌ను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. రూ.10వేల ఆసరా ఫించను పొందుతున్న వారికి ఉచిత బస్ ప్రయాణానికి పాస్‌లు అందజేయాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టుతో పాటు, పలాసలో కిడ్నీకేర్ సెంటర్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తామన్నారు. పిడుగురాళ్ల, పులివెందులలో ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభించనున్న క్రమంలో ఆయాచోట్ల టీచింగ్ ఆస్పత్రుల నిర్మాణం వేగంగా పూర్తిచేయాలన్నారు. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదలరజనీఆధ్వర్యంలో ఇందుకు సంబంధించి వివిధ రంగాల ప్రభుత్వ వైద్యశాఖాధిపతులతో సమీక్షించి, సంబంధిత నివేదికను సిఎం జగన్‌కు అందజేసారు. నివేదికను పరిశీలించిన సిఎం జగన్ అందుకు సంబంధించి అధికారులకు కీలకాదేశాలు ఇచ్చారు.



ఇదే సమయంలో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యసేవలు పటిష్టంగా అమలు చేసే క్రమంలో తీసుకుని వచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మంచి ఫలితాలను ఇస్తోందన్నారు. గ్రామీణ వైద్యఆరోగ్య వ్యవస్థలో ప్రభుత్వం కీలక మార్పులు, సంస్కరణలు తీసుకుని వస్తోంది. గ్రామాల్లో రెండువేల మందికి ఒక వైద్యకేంద్రం అందుబాటులోకి తీసుకుని వస్తోంది. గ్రామంలోనే సాధారణ వ్యాధులతో పాటుగా దీర్ఘకాలిక, సంక్లిష్ట వ్యాధులకు మందులను వైద్యసేవలను అందుబాటులోకి తెస్తోంది. సిఎం జగన్మోహనరెడ్డి గ్రామాల్లోనే ప్రభుత్వరంగ వ్యవస్థల ద్వారా ఆధునీక వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో విలేజీ క్లినిక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో 11వేల వరకు విలేజీ క్లినిక్కులకు శాశ్వత భవనాలను రూ.నాలుగువేల కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు, సుమారు 200ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు భవన సదుపాయాలతో పాటు, ఆధునీక వైద్యసేవలను కొత్తగా అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తుంది. వీటిలో అత్యధిక భాగం కొత్తగా ఏర్పాటవుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లోను ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 560 పట్టణ ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్దమైంది. వీటిలో ఇప్పటికే పిపిపి పద్దతిలో పనిచేస్తున్న 259 కేంద్రాల గడువు ముగిసిన దశలో ప్రభుత్వమే వీటి నిర్వాహణా బాధ్యతలను చేపట్టింది. ప్రతి వార్డుకు రెండు కిలో మీటర్లదూరంలో అర్భన్ హెల్త్‌క్లినిక్కు ఉంటుంది.

ఇక్కడకు ప్రజలు వైద్య అవసరాల నిమిత్తం 15 నిమిషాల్లో నడిచి వేళ్ళే విధంగా ఏర్పాట్లు చేసింది. 110 మున్సిపాలిటీల్లో ఇప్పటికే అర్భన్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటుకు అనువుగా మ్యాపింగ్ చేసారు. పట్టణాల్లో 215 ఆరోగ్య కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి. 355 ఆస్పత్రుల్లో సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే స్థలాలను గుర్తించింది. వీటిలో నిర్మాణ పనులను ఈ ఏడాది చివరికల్లా ప్రారంభించాలన్న ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ చర్యలను చేపట్టింది. గతంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో డాక్టరు, నర్సు మాత్రమే అందుబాటులో వున్నారు. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ తాజాగా తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి ప్రతి కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు స్టాప్ నర్సులు సేవలందిస్తారు. అదే విధంగా ప్రస్తుతం ప్రతి వైద్యకేంద్రంలోను ఒక ఫార్మసిస్టు, ల్యాబ్ టక్నిషియన్ అందుబాటులో ఉంటారు. గతంలో ఈ కేంద్రాల్లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం అయిదుగంటల వరకు మాత్రమే వైద్యసేవలను అందించే వారు. అయితే ప్రభుత్వం ఈ వేళలను మార్చింది. ఈ ఆరోగ్యకేంద్రాలు ఉదయం 8గంటలనుంచి రాత్రి 8గంటలవరకు అందుబాటులో ఉంటాయి. ఈ వైద్యకేంద్రాల్లో కొన్నింటిని 24గంటల పాటు వైద్యసేవలను అందించే దిశలో తీర్చిదిద్దుతున్నారు. ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటే ల్యాబ్‌ల్లో 60 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు రక్తపరీక్షలను ఇక్కడ అందుబాటులో ఉంచుతారు. గ్రామీణప్రజలకు విద్యా, వైద్య అందిస్తే వారి ప్రాథమిక అవసరాల్లో ఎదురవుతున్న అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని ముఖ్యమంత్రి జగన్ తరచు అభిప్రాయపడుతుంటారు.

## వారం - వర్జ్యం

11-8-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
దశమి ఉ.07-20; రోహిణి ఉ.07-12
వర్జ్యం మ.01-02 ల 02-42
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** శత్రువుల బాధలు సమసిపోతాయి. రుణాలు తీరుస్తారు.

**వృషభం:** క్రయ-విక్రయాలు సామాన్యం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన ప్రాప్తి.

**కర్కాటకం:** సంయమనంతో వ్యవహరించండి. విద్యార్థులకు విజయం.

**సింహం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**తుల:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. సమస్యలు తీరుతాయి.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు యథాతథం. శుభ వార్తలు వింటారు.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కుంభం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఖర్చులధికం.

**మీనం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:10/08/23

DAY - SINGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 396352
2nd Prize Rs.7000/- 83913
3rd Prize Rs.3500/-
00519 02467 08545 22899 29169
38286 43267 86462 91522 93049
4th Prize Rs.200/-
0502 1393 2538 2697 4051 4117 5347
6182 6792 8828
5th Prize Rs.100/-
0488 1007 1399 2022 2288 4608 5789
8342 9070 9302
6th Prize Rs.50/-
0019 1402 3261 4466 5881 7187 8341
0114 1536 3286 4482 5914 7234 8436
0233 1600 3368 4486 5926 7524 8505
0422 1617 3414 4543 6298 7599 8771
0513 1655 3554 4677 6302 7612 8874
0536 1735 3753 4867 6325 7740 8981
0585 1887 3773 4993 6491 7788 9251
0669 1959 4017 5139 6562 7790 9801
0980 2186 4022 5162 6808 7792 9834
1034 2430 4125 5261 6868 7803 9874
1063 2521 4165 5308 6889 7860
1183 2596 4233 5388 6897 7949
1196 2856 4247 5433 6937 8250
1312 3034 4408 5487 7051 8259
1381 3244 4452 5640 7103 8322

DAY - KUIL SERIES Dr No:199
1st Prize Rs.100000/- 578573
2nd Prize Rs.7000/- 58093
3rd Prize Rs.3500/-
00751 00807 09399 23630 45989
62650 71930 75879 95330 97400
4th Prize Rs.200/-
1629 3535 3834 3999 4900 4921 5772
6501 7005 9001
5th Prize Rs.100/-
0132 2681 2856 3552 3720 3914 3941
4766 5815 8775
6th Prize Rs.50/-
0057 1726 2343 3802 5585 6792 8937
0102 1741 2412 3957 5677 6815 9060
0117 1755 2419 4071 5749 6859 9093
0180 1787 2479 4190 5756 7676 9284
0245 1802 2582 4207 6000 7780 9387
0328 1857 2596 4379 6066 7846 9423
0370 1886 2859 4394 6094 7937 9490
0382 1945 2951 4489 6115 8037 9628
0452 2223 2956 4671 6119 8058 9637
0671 2254 3080 4770 6134 8102 9649
1245 2262 3122 4824 6147 8111
1448 2264 3353 4924 6189 8489
1489 2276 3520 5000 6229 8767
1572 2304 3563 5201 6601 8813
1677 2337 3726 5399 6675 8876

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:10/08/23

DAY - ROSA SERIES Dr No:199
1st Prize Rs.100000/- 721149
2nd Prize Rs.7000/- 63653
3rd Prize Rs.3500/-
07960 09631 13760 22097 48359
62732 65938 80513 98172 99481
4th Prize Rs.200/-
1536 4241 4350 5951 5967 6005 7102
7640 8508 9811
5th Prize Rs.100/-
1483 3187 4179 4603 5725 6210 6484
6928 8467 9371
6th Prize Rs.50/-
0012 1395 2981 4540 5862 7476 8770
0252 1410 3113 4619 5890 7624 8869
0308 1457 3246 4761 6094 7882 8889
0318 1501 3338 4907 6246 7933 8978
0511 1634 3487 5021 6263 7952 9106
0519 1710 3738 5273 6357 8053 9542
0573 1721 3849 5335 6611 8147 9570
0587 1762 3924 5348 6638 8324 9581
0596 1898 3929 5364 6964 8436 9758
0751 2055 4084 5440 7191 8464 9926
0932 2194 4123 5441 7203 8523
0978 2319 4147 5548 7221 8560
1181 2410 4178 5620 7255 8683
1207 2594 4188 5730 7370 8696
1383 2679 4333 5781 7474 8708

DAY - DEAR SERIES Dr No:199
1st Prize Rs.100000/- 785190
2nd Prize Rs.7000/- 18100
3rd Prize Rs.3500/-
09576 18828 31003 32165 49733
57639 61608 65389 70777 95346
4th Prize Rs.200/-
0669 1349 1489 1623 5417 5846 6937
7781 7983 8237
5th Prize Rs.100/-
2004 2366 4023 4141 4373 5582 5619
6230 6975 8742
6th Prize Rs.50/-
0407 2631 4031 5105 6729 8062 9451
0602 2783 4096 5334 6746 8145 9513
0709 2847 4238 5402 6760 8327 9599
0814 2891 4397 5407 6768 8453 9680
1058 3053 4409 5489 7060 8616 9734
1278 3181 4414 5509 7203 8719 9754
1468 3192 4505 5556 7428 8741 9898
1515 3381 4515 5796 7540 8895 9913
1654 3393 4612 6027 7623 8949 9961
1690 3442 4625 6085 7694 9046 9966
2029 3471 4661 6163 7751 9211
2081 3569 4855 6295 7854 9227
2368 3817 4888 6349 7939 9267
2408 3885 5048 6423 8046 9358
2630 3934 5066 6686 8048 9376

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:10/08/23

DAY - THANGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 615687
2nd Prize Rs.7000/- 41024
3rd Prize Rs.3500/-
05335 09665 15810 30479 32822
36903 40617 69037 77437 96819
4th Prize Rs.200/-
0368 3293 4487 5751 6625 6798 7021
7848 7959 8303
5th Prize Rs.100/-
1414 1537 1570 1918 2604 3524 3780
6708 7002 9619
6th Prize Rs.50/-
0196 1635 3102 4658 6042 7198 8753
0313 2190 3103 4694 6046 7494 8963
0327 2301 3219 4858 6218 7715 9303
0392 2318 3395 4977 6315 7748 9345
0505 2331 3461 5033 6354 7836 9589
0591 2396 3541 5371 6371 7874 9759
0677 2471 3658 5464 6401 7898 9763
0692 2489 3689 5526 6463 7935 9765
0868 2578 3766 5774 6530 8015 9786
1064 2581 3771 5832 6647 8206 9788
1086 2727 4160 5833 6652 8276
1170 2807 4328 5898 6937 8284
1268 2850 4442 5966 6962 8439
1358 2969 4492 5972 7010 8480
1459 2993 4591 5987 7081 8535

DAY - VAIRAM SERIES Dr No:58
1st Prize Rs.50000/- 598634
2nd Prize Rs.7000/- 77546
3rd Prize Rs.3500/-
36993 37542 55307 57269 69587
80539 85517 87167 88685 99828
4th Prize Rs.200/-
0396 0701 1580 2611 2797 2826 4689
5322 6900 8001
5th Prize Rs.100/-
0414 1306 2911 2943 2992 3538 3768
3969 5406 9679
6th Prize Rs.50/-
0013 1171 2610 4420 6094 7986 9092
0132 1240 2626 4464 6510 8023 9156
0171 1244 2849 4510 6690 8184 9222
0416 1400 2853 4556 6725 8539 9243
0594 1427 2991 4587 6847 8553 9310
0646 1429 3078 4624 7006 8567 9343
0737 1529 3362 4634 7265 8646 9507
0744 1753 3525 4841 7274 8658 9534
0791 1814 3695 4940 7320 8738 9695
0819 1995 3873 5111 7465 8804 9866
0835 2052 4023 5488 7477 8851
0907 2356 4099 5678 7479 8877
1023 2545 4100 5800 7506 8889
1069 2579 4202 5930 7537 8993
1090 2587 4410 5955 7702 9055

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:10/08/23

DAY - NALLANERAM SERIES Dr No:199
1st Prize Rs.50000/- 822914
2nd Prize Rs.7000/- 71034
3rd Prize Rs.3500/-
15437 15627 34648 44112 64312
68334 72161 88266 95224 96256
4th Prize Rs.200/-
1331 1717 1946 2096 4179 5768 7103
7236 7536 9066
5th Prize Rs.100/-
0662 2790 3257 4120 6722 7499 7679
8905 9382 9639
6th Prize Rs.50/-
0012 1000 2970 4191 5791 6636 9074
0017 1221 2977 4537 5845 6647 9083
0113 1440 3146 4557 5916 6831 9296
0293 1744 3164 4596 5924 7183 9354
0345 1763 3181 4668 6002 7193 9397
0468 1854 3239 4775 6141 7353 9469
0497 1908 3482 4900 6203 7742 9535
0595 2103 3537 4986 6212 8076 9595
0601 2106 3557 5116 6233 8216 9601
0742 2149 3670 5214 6307 8407 9891
0817 2158 3685 5286 6342 8594
0834 2254 3729 5487 6346 8619
0854 2347 3807 5498 6371 8657
0930 2850 3928 5612 6469 8683
0998 2858 4168 5683 6580 8825

DAY - MANI SERIES Dr No:58
1st Prize Rs.50000/- 735316
2nd Prize Rs.7000/- 85970
3rd Prize Rs.3500/-
09390 29484 43210 43471 45605
50795 51314 59037 74441 87761
4th Prize Rs.200/-
0552 2581 4005 5132 5767 8555 8904
8916 9678 9822
5th Prize Rs.100/-
0591 0662 1264 1367 3149 3343 5075
5331 8004 9188
6th Prize Rs.50/-
0158 2529 3653 5367 6543 7825 8853
0167 2575 4030 5432 6577 7853 8878
0352 2641 4190 5825 6647 7909 9112
0830 2669 4336 5905 6713 8014 9218
1136 2704 4368 5971 6733 8195 9222
1287 2801 4495 6335 6764 8265 9331
1303 2852 4581 6337 6809 8277 9357
1638 2904 4632 6362 7114 8351 9362
1680 2927 4673 6363 7134 8394 9755
1754 3008 4711 6479 7180 8400 9915
1800 3126 4801 6480 7282 8406
1921 3191 5109 6485 7396 8455
2348 3208 5202 6515 7686 8506
2513 3302 5354 6537 7784 8523
2521 3619 5363 6539 7798 8540

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:10/08/23

DAY - KUMARAN SERIES Dr No:199
1st Prize Rs.50000/- 324928
2nd Prize Rs.7000/- 43148
3rd Prize Rs.3500/-
03014 06578 15335 35877 63513
67435 71066 72949 85380 92947
4th Prize Rs.200/-
0769 1037 3609 3677 4528 4659 5082
8218 8311 8499
5th Prize Rs.100/-
1829 2262 2648 2972 3740 4390 4626
5428 8059 8775
6th Prize Rs.50/-
0470 1469 3189 4870 6335 7830 9133
0531 1733 3202 4936 6402 7921 9209
0649 1779 3213 4986 6414 7934 9309
0701 1850 3276 5300 6434 8023 9321
0798 2075 3370 5616 6472 8082 9387
0851 2117 3509 5656 6504 8086 9500
0870 2120 3750 5830 6671 8441 9511
1029 2182 3991 5851 6703 8500 9833
1038 2252 4020 5861 7021 8619 9898
1049 2391 4092 5916 7291 8758 9983
1053 2486 4127 5947 7293 8804
1190 2617 4239 5964 7368 8870
1360 2697 4255 6225 7381 8918
1393 2944 4609 6267 7397 8957
1448 3089 4749 6268 7727 9009

DAY - VISHNU SERIES Dr No:199
1st Prize Rs.50000/- 532123
2nd Prize Rs.7000/- 63739
3rd Prize Rs.3500/-
04208 05963 09599 15357 50025
66933 73379 86905 96726 97336
4th Prize Rs.200/-
0092 1052 1338 1704 2345 2810 3132
5403 7298 7350
5th Prize Rs.100/-
1365 1545 2088 2301 4306 7106 8024
8644 9653 9804
6th Prize Rs.50/-
0040 1649 2492 5016 6821 7864 9252
0183 1678 2590 5124 6875 7870 9392
0196 1708 2668 5384 7059 7974 9505
0497 1760 2874 5437 7062 7983 9632
0506 1854 3022 5464 7189 8115 9671
0784 1862 3047 5514 7248 8309 9723
0823 1923 3352 5683 7314 8316 9774
0848 2051 3991 6064 7335 8389 9853
0936 2063 4121 6084 7418 8417 9858
1042 2180 4450 6184 7483 8488 9922
1073 2198 4599 6319 7568 8705
1145 2229 4646 6407 7604 8790
1357 2266 4745 6424 7657 8905
1405 2335 4870 6522 7668 8959
1514 2431 4961 6564 7717 8995

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:10/08/23

SWARNALAXMI SERIES Dr No:199
1st Prize Rs.50000/- 913716
2nd Prize Rs.7000/- 35120
3rd Prize Rs.3500/-
13124 24237 35306 46539 57444
68305 68713 79638 81588 92717
4th Prize Rs.200/-
0332 1331 1635 1775 2664 3113 3582
3621 3823 9384
5th Prize Rs.100/-
1308 2036 2370 3217 3798 6055 8014
8409 8483 9476
6th Prize Rs.50/-
0066 1999 3017 4108 5665 7433 8864
0194 2011 3020 4308 5689 7513 8912
0515 2053 3030 4345 5695 7607 8930
0732 2085 3094 4558 5730 7800 9011
0797 2188 3170 4736 5959 7852 9041
0806 2278 3238 4801 6249 7920 9150
0926 2421 3291 4839 6316 8017 9333
1223 2473 3316 4869 6382 8068 9360
1243 2539 3522 4929 6522 8224 9951
1343 2642 3585 5121 6580 8356 9987
1429 2725 3613 5378 6591 8475
1483 2735 3734 5455 6852 8497
1526 2754 3802 5508 6997 8771
1564 2797 3862 5522 7040 8844
1927 2817 4091 5564 7264 8851

DAY - LION SERIES Dr No:58
1st Prize Rs.50000/- 523740
2nd Prize Rs.7000/- 67916
3rd Prize Rs.3500/-
12341 23280 34382 34943 45913
56696 67296 78408 89318 91333
4th Prize Rs.200/-
0703 2058 2164 2292 3942 4214 4500
5384 7317 9716
5th Prize Rs.100/-
2052 2375 3091 3625 6302 6331 6811
7941 8816 8868
6th Prize Rs.50/-
0054 2077 3337 5327 6814 8186 9307
0173 2089 3449 5521 6831 8280 9327
0220 2109 3585 5551 6853 8358 9458
0349 2171 3633 5663 6916 8388 9510
0493 2208 3658 5792 7192 8447 9518
0720 2263 3900 6113 7229 8536 9621
0721 2270 3946 6324 7244 8545 9657
1054 2353 4059 6334 7510 8787 9704
1077 2471 4324 6348 7514 8814 9890
1443 2476 4482 6426 7699 8908 9987
1528 2656 4485 6491 7768 9033
1684 3127 4520 6494 7804 9056
1841 3156 4665 6635 7817 9133
1977 3229 4815 6724 7984 9176
2005 3245 4847 6780 8135 9259

# స్వామి సేవకులకు సేవకుడిని!

## ధనవంతుల సేవలో తరించేవాడిని కాదు

## హిందూ ధార్మికతను ప్రపంచవ్యాప్తం చేస్తాం

### టిటిడి నూతన ధర్మకర్తలమండలి ఛైర్మన్ భూమన



ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం అనంతరం కరుణాకర్‌రెడ్డికి శ్రీవారి ప్రసాదాలు అందజేస్తున్న టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, ఆగస్టు 10ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చే స్వామివారి సేవకులకు తాను సేవకుడిగా పనిచేస్తానని, ధనవంతుల సేవలో తరించేవాడిని కాదని టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం మరింత సంతృప్తికరంగా చేయించడానికే ప్రాధాన్యతనిస్తానని అన్నారు. ధనవంతులు, విఐపిలు దర్శనాల గురించి తాపత్రయపడితే స్వామివారి ఆశీస్సులు లభించవనే వాస్తవం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. మనం ఎంతసేపు స్వామివారిని దర్శించుకున్నామనేది ముఖ్యంకాదని, క్షణకాలంపాటు మనల్ని భగవంతుడు చూస్తున్నాడనేది విఐపిలు గుర్తుంచుకోవాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి నూతన ఛైర్మన్‌గా గురువారం ఉదయం 11.44గంటలకు తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో భూమన కరుణాకర్ రెడ్డి చేత టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కుటుంబసభ్యులు, అనుచరులు, అధికారులతో కలసి నూతన ఛైర్మన్ హోదాలో కరుణాకర్‌రెడ్డి ఏడుకొండల వెంకన్న దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్నారు. అనంతరం అన్నమయ్య భవనంలో మీడియాప్రతినిధుల సమావేశంలో టిటిడి ఛైర్మన్ హోదాలో మాట్లాడారు. లక్షలమంది ఛైర్మన్ పదవికోసం పోటీపడినా ...తనకు ఆ స్వామివారి ఆశీస్సులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి ఆలోచనతో సామాన్యుడైన తనకు రెండవసారి ఛైర్మన్ పదవి లభించిందని చెప్పారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా పట్టించుకోనన్నారు. ఆలయ అభివృద్ధితో బాటు సామాన్యభక్తులకు ఏ ఇబ్బంది లేకుండా సులభతరంగా దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంతటి అదృష్టం ఇచ్చిన స్వామివారికి, మరోసారి పనిచేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 2006 నుండి 2008వ సంవత్సరం వరకు ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా పనిచేసిన సమయంలో ఒకవైపు సనాతన హిందూ ధర్మాన్ని దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తూనే, సామాన్యభక్తులకు అవసరమైన వసతులు కల్పనకు అనేక నిర్ణయాలు తీసుకుని అమలుచేశామన్నారు.

ఎందరో ధర్మకర్తలమండలి అధ్యక్షులు, ఇఒలు, కార్యనిర్వాహక అధికారులు, ఉద్యోగుల కృషి, స్వామివారి పట్ల అచంచల భక్తి విశ్వాసంతో పని చేయడంతోనే టిటిడిలో మంచి వ్యవస్థ ఏర్పడిందన్నారు. దీన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లి సనాతన హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తంగా ప్రచారం చేయడంతోబాటు సామాజిక కార్యక్రమాలు నిర్వహించేలా తమ ధర్మకర్తల మండలి పని చేస్తుందన్నారు.

**ప్రపంచంలోని హిందువులను ఏకతాటిపైకి:**
సామాన్యభక్తులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చేలా, ఇంకా ఏలాంటి కార్యాచరణ అమలుచేస్తే బావుంటుందనేది ఆలోచన చేస్తామన్నారు. స్వామివారి వైభవాన్ని ప్రజల హృదయాల్లో ఆధ్యాత్మిక వెలుగులు నింపుతామని చెప్పారు. హోదా, అధికారం, తాము ముఖ్యులమనే భావనతో దేవుని దగ్గరకు వచ్చే వారిని ఆయన క్షణకాలమైనా చూడకపోతే ఉపయోగం లేదన్నారు. దేశవిదేశాల్లోని హిందువులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి హిందూధర్మాన్ని ప్రచారం చేసేలా టిటిడి నాయకత్వం వహిస్తుందని భూమన తెలిపారు. స్వామివారిని భక్తుల చెంతకే తీసుకెళ్లి భక్తిప్రసాదం పంచుతామని ఉద్ఘాటించారు.

గతంలో టిటిడి ఛైర్మన్‌గా ఉన్నసమయంలో దళితగోవిందం, శ్రీనివాసకల్యాణాలు, కళ్యాణమస్తు, అందరికీ అన్నప్రసాదం, నాలుగుమాడవీధుల్లో పాదరక్షల నిషేధం, చంటిబిడ్డ తల్లులకు మహాద్వారం పక్కనుండి ఆలయ ప్రవేశం, పౌర్ణమి గరుడసేవ, ఎస్వీబిసి, వేదవిశ్వవిద్యాలయం, 108అడుగుల అన్నమయ్యవిగ్రహం, ఎస్సీ ఎస్టీలకు అర్చక శిక్షణ, ఉద్యోగులకు ఇంటిస్థలాలు మంజూరు వంటి కార్యక్రమాలు అమలుచేసిన ఘనత మా పాలకమండలిదేనని కరుణాకర్‌రెడ్డి మరోసారి వెల్లడించారు.

ఈ మీడియాసమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, భాస్కర్, ఓఎస్‌డి రామకృష్ణ. పిఆర్‌ఒ డాక్టర్ తలారిరవి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు నుంచి రేషన్‌గా ఫోర్టిఫైడ్ బియ్యం



### మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

**విజయవాడ, ఆగస్టు10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సెప్టెంబరు నుంచి రేషన్‌గా ఫోర్టిఫైడ్ బియ్యంను అందజేయనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. గురువారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫోర్టిఫైడ్ బియ్యంలో ఐరన్, ఫోలిక్‌యాసిడ్, బి12 ఉంటాయని తెలిపారు. వీటి వలన ఐరన్ రక్తహీనతను నిరోధిస్తుందని వివరించారు. ఫోలిక్ యాసిడ్ రక్తం ఏర్పడటానికి సహాయపడుతుందన్నారు. బి12 విటమిన్‌తో నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుందని వివరించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్‌ను సాధారణ బియ్యంలో 1:100 నిష్పత్తిలో కలపటం వలన పోషిక బియ్యంతయారవుతుందన్నారు. ఈ బియ్యం గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఫోర్టిఫైడ్ బియ్యం వండటానికి నీళ్లలో కలిపినప్పుడు అవి నీటిపై తేలటంతో ప్లాస్టిక్ అని అవగాహనలేని కొందరు అపోహపడుతున్నారన్నారు. మరి కొంత మంది కావాలని ప్రభుత్వం ప్లాస్టిక్ బియ్యం సరఫరా చేస్తుందని సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ చేస్తున్నారన్నారు. ఇది మంచి పద్ధతి కాద్నారు. ఫోర్టిఫైడ్ బియ్యంపై అనుమానం వస్తే మెడికల్‌షాపులోకి వెళ్లి అయోడిన్ తీసుకుని వచ్చి పోస్తే నీలంగా మారతాయన్నారు. అదే ప్లాస్టిక్ బియ్యం అయితే రంగుమారవన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మహోన్నత ఆశయంతో రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యం చేకూర్చటానికి ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్‌గా ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పంపిణీచేస్తుండగా ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా పిడిఎస్, ఎండిఎం, ఐసిడిఎస్ ద్వారా అందించనున్నట్లు చెప్పారు.

దేశంలో ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రాల్లో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ నెల నుంచి ఐసీడీఎస్ ద్వారా గర్భిణీలకు, బాలింతలకచు మూడు కేజీల పోషక బియ్యం ప్యాకెట్లును ఇంటికే రేషన్ పథకం కింద పంపిణీ చేస్తున్నామన్నారు. రాయలసీమ జిల్లాల్లో రేషన్ పంపిణీలో బియ్యంతో పాటు రాగులు, జొన్నలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే రాగులు జొన్నలు పంపిణీ చేస్తామన్నారు. వచ్చే తరుణంలో 50లక్షల ధాన్యం సేకరిస్తామన్నారు.

# రాజకీయాల్లో క్రియాశీలకమవుతున్న వంగవీటి రాధా

### విజయవాడలో ముఖ్య అనుచరులతో కీలక సమావేశం



**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ మాజీ ఎంఎల్‌ఏ వంగవీటి రాధాకృష్ణ (రాధా) తన భవిష్యత్తు కార్యచరణపై కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుతం తెలుగుదేశంలో ఉన్న వంగవీటి రాధా ఆ పార్టీలో క్రియాశీలకంగా ఉండటం లేదు. ఈ క్రమంలో మరి కొద్ది నెలల్లో శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. దీంతో వంగవీటి రాధా రాజకీయాల్లో క్రియాశీలకమవుతున్నారు. దివంగత నేత వంగవీటి మోహనరంగా తనయునిగా రాధాకు ఒక సామాజిక వర్గంలో గుర్తింపు ఉంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాధా అసెంబ్లీకి పోటీ చేయాలనుకుంటున్నారు. ఈ క్రమంలో ఆయన తన ముఖ్య అనుచరులతో ఈ రోజు సమావేశమయ్యారు, సమావేశ అనంతరం ఆయన ఒక కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. రాధా టిడిపిలో కొనసాగాలంటే తనకు సెంట్రల్ నియోజకవర్గం అభ్యర్థిత్వం కేటాయించాలని కోరినట్లు సమాచారం. ఈ విషయంలో చంద్రబాబు స్పష్టత ఇవ్వడం లేదంటున్నారు. ఈ పరిస్థితు పార్టీ మారాలని రాధా నిర్ణయం తీసుకున్నారంటున్నారు. గతంలో వైకాంగ్రెస్‌లో ఉన్న రాధా అప్పట్లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టిక్కెట్లును అడిగి భంగపడ్డారు. దాంతో పార్టీ నుంచి బయటకు వచ్చి టిడిపిలో చేరారు.

దేవినేని అవినాష్ వైకాంగ్రెస్‌లో ఉన్నందున ఆయన అటుగా అడుగు వేసే అవకాశం లేదు. పైగా అవినాష్ సెంట్రల్ నియోజకవర్గ ఇన్‌చార్జీగా ఉన్నరు. అయితే వైఎస్సార్సీ ఎంఎల్‌ఏలు కొడాలినాని, వల్లభనేని వంశీలతో సాన్నిహిత సంబంధాలున్నాయి. వారి ద్వారా రాధా తిరిగి వైఎస్సార్సీలో అడుగుపెట్టే అవకాశాలు లేక పోలేదు. ఇప్పటికి అందిన సమాచారం ప్రకారం ఆయన జనసేన వైపుకు మొగ్గచూపేందుకు అవకాశం ఉంది.

# సామాన్యభక్తుడే నా మొదటి ప్రాధాన్యత

### అనేకసార్లు సామాన్యభక్తుడిలా మహాలఘులో దర్శనం చేసుకున్నా

### టిటిడి ధర్మకర్త మండలి నూతన అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

**తిరుమల,ఆగస్టు 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే సామాన్యభక్తుడికి మెరుగైన సేవలందించడమే నా మొదటిప్రాధాన్యత అని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. గత నాలుగేళ్లలో టిటిడి పాలకమండలిలో సభ్యుడిగా ఉన్నా నాలుగుసార్లు కూడా విఐపి బ్రేక్ దర్శనానికి వెళ్లలేదన్నారు. సామాన్యభక్తుడిలాగే స్వామివారిని మహాలఘులో అనేకసార్లు దర్శించుకున్నానని ఉద్ఘాటించారు. టిటిడి ఛైర్మన్‌గా పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నానని, ఎక్కువ సమయం స్వామివారిని దర్శించుకోవాలన్న కోరిక సమంజసం కాదన్నారు. భక్తుల వద్దకే ఆధ్యాత్మిక కార్యక్రమాలను తీసుకువెళతామన్నారు. చిన్నసమస్య కూడా లేకుండా రోజుకు 85వేలమందికి భక్తులకు దర్శనం చేయిస్తున్న ఆలయం తిరుమల ఒక్కటేనన్నారు. తానే దర్శనాలు చేసుకోవడానికి, చేయించడానికి అధ్యక్షుడుని కాదన్నారు. సామాన్యభక్తులకు మేలుచేసేలా మా ధర్మకర్తలమండలి నిర్ణయాలు తీసుకుంటుందన్నారు.

టిటిడి ధర్మకర్త మండలి అధ్యక్షుడిగా భూమన కరుణాకర్ రెడ్డి చేత గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలో గరుడాళ్వార్ సన్నిధిలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. అంతకుముందు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 ద్వారా వచ్చిన ఆయనకు మహాద్వారం వద్ద ఇఒ ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి ఆనందనిలయుడిని, వకుళమాత, విమాన వేంకటేశ్వరస్వామిని, సబేర, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందించారు. అంతకుముందు ఆయన తిరుపతిలో తాళ్లపాక గంగమ్మను దర్శించుకున్నారు. అలిపిరిలోని సప్తగోప్రదక్షిణ మందిరాన్ని దర్శించి గోపూజలో పాల్గొని పాదాల మండపంలోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలకసంస్థ మేయర్ డాక్టర్ శిరీష, రాష్ట్రమంత్రులు రోజా, అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జంగాలపల్లి శ్రీనివాసులు, జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి కమిషనర్ హరిత, సిఇ నాగేశ్వరరావు, పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా కార్తీకేయని రథోత్సవం

### పులకించిన భక్త జనం

**శ్రీకాళవస్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా వెలసిన కుమారస్వామితిప్ప, ఆలయంలోని చెంగల్వరాయ స్వామి ఆలయంలో జరుగుతున్న మహోత్సవాలు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం 'రథోత్సవం'ను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో అలంకార గురుకుల్ రాజేష్, సూరిలు చక్కగా ముస్తాబు చేసారు. బోయిలు మోసుకుంటూ శివయ్య గోపురం, రాజగోపురం మార్గాల ద్వారా వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ రథంలో ప్రతిష్ఠించారు. ముందుగా ఆలంకార మండపంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హారతులిచ్చి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఉత్సవాల నిర్వహణలో సమయపాలనకు సంబంధించి ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు సూచ నలతో సిబ్బంది నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ఇన్‌చార్జిగా ఆలయ ఇన్సెపెక్టర్ హరియాదవ్ నాగభూషణంలకి బాధ్యతలు అప్పగించారు. వారు ఉత్సవాల్ని సమయం ప్రకారం తీసుకురావటంలో కృషి చేశారు. అలంకార గురుకుల్స్‌తో సమ న్వయంతో ప్రణాళిక రూపకల్పన చేసుకు న్నారు. బోయిలతో పనులు చేయించటంలో ఆయన సఫలీకృతులయ్యారు. రథోత్సవం సంద ర్భంగా రథాన్ని చక్కగా పూలతో అలంకరించారు. ఉత్సవంతో పాటు అర్చకులు షణ్ముగం పాల్గొన్నారు.

# ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు విజయవంతం

### చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళవస్తి,ఆగస్టు 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్వహిస్తూ విజయవంతం చేస్తున్నామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. గురువారం సమావేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వారం రోజులుగా నిర్వహిస్తున్న ఆడికృత్తిక మహోత్సవాల ప్రదాన ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగాయన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయటానికి ఆలయ ద్వితీయ శ్రేణి నాయకులు, సిబ్బంది సహకారం అద్వితీయమన్నారు. అంతేకాక మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, డివైయస్‌పి బీమారావు, శానిటరి శాఖకు చెందిన శ్రీనివాసులు, సిఐలు విక్రమ్, అజయ్ కుమార్‌లు వారి సిబ్బంది ఎంతోచక్కగా సహకరించారన్నారు. వారి సహకారంతోనే ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించగల్గుతున్నామని వివరించారు.

ఆడికృత్తిక సందర్భంగా బుధవారం వేకువ జాము నుంచి గురువారం ఉదయం వరకు సుమారు 60వేల మంది భక్తులు దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారన్నారు. ఈ ఏడాది కొత్తగా క్యూలైన్లు ఏర్పాటు చేసామని విఐపిల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లలో కొందరు నియమనిబంధనలు పాటించనందువల్ల కొంత ఇబ్బంది కల్గిందన్నారు. అయితే వచ్చిన భక్తులు స్వామి వారిని సుదర్శనం చేసుకున్నారన్నారు.

**రూ.3కోట్లతో అభివృద్ధి**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కుమారస్వామి కొండపై రాబోవు రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో రూ.3కోట్లతో అభివృద్ధి పరచుటకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ నేపథ్యంలో కొండపై భాగాన వెలసిన స్వామి సన్నిధి చుట్టూ 30 అడుగుల పాటు ప్లాట్‌ఫారాన్ని పెంచనున్నట్లు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. గత ఏడాది దుర్గాంబకొండపై ఆధునీకరించామన్నారు. ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ్వరాలయాన్ని 30 సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని పరిపాలించిన తెలుగుదేశం నాయకులు పట్టించుకోక పోగా తాము రూ.40లక్షలతో జీర్ణోద్ధారణ గావించామన్నారు. తాము ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత పురాతన ఆలయాలకు పూర్వ వైభవం తీసుకురావటానికి కృషి చేసామన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయటానికి వివిధ శాఖల సమన్వయంతో విజయవంతం చేస్తున్నామని అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.

# రాజకీయంగా నా మద్దతు పవన్‌కే: రేణుదేశాయ్

### పవన్ డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తికాదు



**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాజీ భార్య రేణుదేశాయ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. తమ కుటుంబ విషయాలను రాజకీయాల్లో తీసుకుని రావొద్దని ఆమె విడుదల చేసిన ఓ వీడియోలోను, ప్రకటనలోను విజ్ఞప్తి చేసారు. ప్రతి కుటుంబంలోను సమస్యలుంటాయన్నారు. అవి అంతరంగిక అంశాలన్నారు. పవన్‌కల్యాణ్ డబ్బులు కోసమో, ప్యాకేజీల కోసమో రాజకీయాల్లోకి రాలేదన్నారు. ఆయన డబ్బులకు అమ్ముడు పోయేవారు కారన్నారు. ఒకరికి సహాయం చేసారేగాని, ద్రోహం చేయలేదన్నారు. ఆయనకు సమాజం పట్ల అవగాహన ఉందన్నారు. ప్రజలకు సేవ చేయాలని. వ్యవస్థలో మార్పుతేవాలనే తపన ఉందన్నారు. డబ్బు పట్ల ఆయనకు వ్యామోహం లేదన్నారు. చిత్తశుద్ధితో అంకిత భావంతో ప్రజల మధ్యకు వచ్చారన్నారు. కుటుంబ జీవనంలో కొన్ని పొరపాట్లు ఉండవచ్చునన్నారు. తన విషయంలో తప్పే చేసి వుండవచ్చునన్నారు. ఇవి తమ సోంత విషయాలన్నారు. ఆయనకు మూడు పెళ్లిళ్లు అయ్యాయనో, మరోకటనో రాజకీయాల్లో కీలకాంశం చేయడం సరికాదన్నారు. తమ పిల్లలను రాజకీయాల్లో లాగవద్దన్నారు. బ్రో సినిమా వివాదం సందర్భంలో తాను విదేశాల్లో ఉన్నానన్నారు. శ్యాంబాబు పాత్రను ఎందుకు వివాదం చేసుకుంటున్నారో వారికే తెలియాలన్నారు. సినిమాల్లో వ్యంగ్యాస్త్రాలు, పాత్రలుండటం సహజమన్నారు. పవన్ వ్యక్తిత్వం తెలియకుండా ఆయనపై విమర్శలు చేయడం, మాట్లాడితే కుటుంబ వ్యవహారాలను రొడ్డుపైకి తేవడం సరికాదన్నారు. ఉన్నత ఆశయాలతో రాజకీయాల్లో మార్పుకు పవన్ ప్రయత్నం చేస్తున్నారు.

రాజకీయంగా ఆయనకు తాను అండగా ఉంటానని రేణుదేశాయ్ స్పష్టం చేసారు. రాజకీయాలంటే హుందాతనంతో ఉండాలి తప్పించి, ఇటువంటి చిల్లరితనంతో ఉండకూడదన్నారు. పవన్ తన కుటుంబ జీవితంలో చేసిన తప్పులను ప్రస్తావించి రాజకీయాలు చేయడం అంత మంచిది కాదన్నారు. ఇది బహిరంగ రహస్యం అన్నారు. ప్రజలందరికి తెలిసిందన్నారు. ఈ విషయాన్ని రాద్ధాంతం చేయడం సరికాదన్నారు.

# శిద్దాపై శుభాకాంక్షల జల్లు



పుట్టినరోజు సందర్భంగా బియ్యం పంపిణీచేస్తు శిద్దా రాఘవరావు దంపతులు

### అట్టహాసంగా మాజీమంత్రి పుట్టినరోజు వేడుకలు

### ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు

**ఒంగోలు, ప్రభాతవార్త:** ప్రజల ఆశీస్సులు.. అనుచరుల ఆప్యా యత.. అభిమానుల ఆనందోత్సవాలు.. ఎటుచూసిన అభిమానంతో ప్రజా నీరాజనం.. తమ అభిమాన నేత నిండునూరేళ్ళ అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలనే ఆకాంక్ష.. ఎటుచూసిన సంబరాలు, శుభాకాంక్షల నీరాజనాలతో.. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు జన్మదిన వేడుకలు ఉమ్మడి ప్రకాశంజిల్లాలో అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుండి శిద్దా రాఘవరావు ఇంటి వద్ద జన సందోహంగా ఆ పరిసరాలు మారిపోయాయి. జిల్లాలోని ప్రముఖులు అక్కడికి చేరుకుని శిద్దా రాఘవరావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు చీమకుర్తి శ్రీ హరిహరక్షేత్రంలో అభిమానులు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ వేడుకలలో పాల్గొని కేక్ కట్‌చేశారు. అనంతరం జ్యోతి గ్రానైట్ ఆధ్వర్యంలో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు వీల్ ఛైర్స్ బహుకరణ కార్యక్రమంలోపాల్గొని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దివ్యాంగులకు వీల్‌ఛైర్స్‌ను అందజేశారు. పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన పలు కార్యక్రమంలో శిద్దా రాఘవరావు పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు.

మాజీమంత్రి శిద్దా రాఘవరావు జన్మదిన వేడుకలు ఉమ్మతి ప్రకాశం జిల్లాలోని 56 మండలాల్లోని ఆర్యవైశ్యులు ముఖ్యులు, వాసవి సత్రాల నిర్వహకుల ఆధ్వర్యంలోఅట్టహాసంగా నిర్వహించారు. ఒంగోలు ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని ఆర్యవైశ్య భవన్‌లో జిల్లా ఆర్యవైశ్య మిత్రలు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ ఆద్యాంతం అత్యంత ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య అధ్యక్షులు రావూరి జనార్ధన్, ప్రధానకార్యదర్శి జలదంకి కృష్ణారావు, ట్రెజరర్ కొత్తూరి రంగనాయకులు, కుప్పంప్రసాద్, దేవకివెంకటేశ్వర్లు, ఇమిడిశెట్టి సుబ్బారావు, పల్లపోతువెంకటేశ్వర్లు, కనమర్లపూడి హరి పాల్గొన్నారు.

మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఆధ్వర్యంలో చీమకుర్తిలో సేవా, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లార్డ్ కృష్ణా బ్యాట్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ వేడుకలలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పాల్గొన్నారు. అక్కడ కేక్ కట్‌చేయడంతో పాటు శిద్దా రాఘవరావును ఘనంగా అభిమానులు, నిర్వహకులు సన్మానించారు. ఈ వేడుకల్లో వైకాపా జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పానుగంటి చైతన్య, అద్దంకి పరిశీలకులు మారం వెంకారెడ్డి, చీరాల ఇంచార్జి కరణం వెంకటేష్, చలువాది బదిరి నారాయణ, డాక్టర్ జవహర్, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, జ్యోతి ఎక్స్‌పోర్ట్స్ సిఈవో శివరాం, గోల్డెన్‌గ్రానైట్ మేనేజర్‌గిరి, తదితరులు పాల్గొన్నారు.



పుట్టినరోజు సందర్భంగా స్కూలు పిల్లలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న శిద్దా రాఘవరావు

# బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అవగాహన సదస్సు



వేదికపై మాట్లాడుతున్న విజయవాడ శాఖ సీనియర్ డైరెక్టర్ ఎంఎజె వినోద్

**విజయవాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త :** వస్తు ప్రమాణాల ప్రాముఖ్యతను వివరించే అవగాహన సదస్సు ఆంధ్రప్రదేశ్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు జాయింట్ డైరెక్టర్ టి.సుజాత మీడియా సమావేశంలో తెలిపారు. మెుగల్రాజపురంలోని ప్రముఖ హోటల్లో ఆగష్టు 10, 11 తేదీల్లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి విజయవాడ శాఖ సీనియర్ డైరెక్టర్ ఎంఎజె వినోద్ మరియు జాయింట్ డైరెక్టర్ వి సాయికుమార్ హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎజె వినోద్ మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) యొక్క ముఖ్య ఉద్దేశం ప్రోడక్ట్ స్టాండర్డ్స్ గురించి అవగాహన మరియు మనకున్న సైన్స్ అండ్ టెక్నాలజీకి అనుగుణంగా స్టాండర్డ్‌గా ఎలా తయారు చేయాలో అనే అంశంపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దేశ భవిష్యత్తు గొప్పతనం స్టాండర్డ్స్‌గా ఉండే ప్రోడక్ట్స్‌పైనే కొంతమేర ఆధారపడి ఉంటుందన్నారు. బంగారం స్టాండర్డ్స్ తెలుసుకోవాలంటే హాల్‌మార్క్ ఎలా ఉంటుందో, ఏదైనా ప్రోడక్ట్ గొప్పతనం, స్టాండర్డ్‌పైనే ఆధారపడితేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, నాణ్యత తెలుసుకోవాలంటే ఎలా అనేది ఈ కార్యక్రమం ద్వారా వివరిస్తున్నామని, అందుకనుగుణంగా సైన్స్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న టీచర్లను, 15నుండి50మంది స్టూడెంట్స్‌ను మెంటర్లగా తీసుకోవడం జరిగిందన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ

నెం.06/టి.ఓ/2023-24, **ఇ-ప్రాక్యూర్‌మెంట్ టెండరు నోటీసు** తేది: 9.8.2023

కార్యనిర్వాహక ఇంజనీరు (ర.భ) డివిజను, అమలాపురం వారు రామచంద్రాపురం సెక్షన్ ప్యాకేజి రోడ్ల 2023-24 సంవత్సరానికి వివిధ రోడ్ల నిర్వహణకు బిడ్లను కోరబడుచున్నవి. టెండరుదార్లు వారి బిడ్స్‌ను 23.08.2023, మ.2.30గం.వరకు ఆఫర్ చేయవచ్చును. పని విలువ: రూ.11.54 లక్షలు. ఇతర వివరాలను www.apeprocurement.gov.in లో పొందగలరు. ఫోన్: 9440818052.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, అమలాపురం.

DIPR.No.10530/CL/Advt/1/1/2022-23 తేదీ: 10.08.2023

వార్త

భయం, స్వలాభం అనేవి రెండూ మనుషులను నడిపిస్తాయి.

-నెపోలియన్

# చేజారుతున్న ధరల నియంత్రణ!


సన్నాయినొక్కులే కానీ సంగీతం లేనట్టుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపుఆజ్ఞ లేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్ల బజారు వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదేమాటలు చెప్తున్నారే కానీ ఆచరణలోమాత్రం చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాటమాత్రం పాతదన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తంచేసి, రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారేమోననిపిస్తున్నది. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ప్రజా అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. ఒక రోజు ఉన్నధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్నధర మరొక నగరంలో ఉండడం లేదు. ధరలు ఇలా కొండెక్కడానికి కారకులు ఎవరు?కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కూడా కొట్టుమిట్టాడుతున్నాయి. పోని ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. గిట్టుబాటు ధరలురాక అన్నదాతలు అల్లాడిపోతున్నారు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళాన్ని తాకుతున్నాయి. వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి పెరిగిపోతున్నాయి. ఇదేదో ఇప్పుడు వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రాను రాను పెరిగిపోతున్నది. ఈ విషయాలన్నీ పాలకులకు తెలియనివి కావు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి అటు వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలక పాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు ఇటు రైతులకు అటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు.ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో ఇదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు. నామినేషన్‌పద్ధతి ఎప్పుడు ఎవరు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధికి బదులు నేతల బంధుమిత్రులకు, తమ అనుచరులను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచే తిరస్కరించబడినవారు, ఎన్నికల్లో పోటీ చేసేసత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియని వారిని సైతం ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపికైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రమే కాదు కొన్ని ప్రాంతాల్లో దళారులతో కుమ్మక్కైపోతున్నారు. రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతులను దెబ్బతీస్తున్నారు. టమోటనే తీసుకుందాం. గతంలో ఎన్నడూలేని విధంగా కిలో రెండువందల రూపాయలకుపైగా ధర పెరిగింది. రెండు,మూడు నెలల క్రితం వరకు యాభై నుంచి డెబ్భై రూపాయల వరకు ఉండేది. రైతులకు ఆశాజనకంగా ఉండడంతో టమోట సాగువైపు మొగ్గుచూపారు. కానీ వారి పంటలు వచ్చేసరికి పొరుగు రాష్ట్రాల నుంచి లారీల కొద్దీ టమోటాలు తెప్పించి పదిరూపాయలకు కిలో అమ్మడం ప్రారంభించారు. ఇది కేవలం రైతులను దెబ్బతీసే కుట్రలో భాగమనే ఆరోపణలు కూడావచ్చాయి.ఒక దశలో కిలో రూపాయివరకు వచ్చేసింది. పంట పెట్టుబడి సంగతి దేవుడెరుగు. కనీసం కోసిన కూళ్లు, రవాణా ఖర్చులు కూడా ఎల్లక రైతులు ట్రాక్టర్లకొద్దీ టమోటాలను రోడ్లపై పోశారు. ఆ నష్టాలను భరించలేక రైతులు టమోట సాగును తగ్గించుకున్నారు. మళ్లీ ఇప్పుడు ఒక్కసారిగా రెండు వందలకుపైగా చేరుకున్నది. టమోటసాగు మళ్లీ ఊపందుకుంది. మరో నెలరోజుల్లో రైతుల టమోట పంట మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది.ఆ పంట వచ్చేసరికి ఏ ఇరవై,ముప్పై రూపాయలకు చేరుకుంటుందోననే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ భాగోతమంతా బహిరంగంగా జరుగుతున్నా అటు రైతులు, ఇటు ప్రజలు అల్లాడుతున్నా అధికార యంత్రాంగం సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్పఏమీ చేయలేకపోతున్నారు. ఒక్క విషయం మాత్రం వాస్తవం. అదుపు లేకుండా పెరిగిపోతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేదవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయం గల వారి గురించిచింతలేదుకానీ రెక్కాడితే కానీ డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమితి ఆదాయం గలవారి పరిస్థితి అయోమయంగా తయారైంది. రానురాను ఈ వర్గాల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ఈ ధరల పెరుగుదల సమస్యను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

ప్రపంచంలో అనేక అద్భుతాలున్నాయి. కాని మనిషి కన్నా అద్భుతమైనది ఏమీలేదు.



సొఫొక్లిస్

# ప్రజావాక్కు

## రైతు మెచ్చే పాలన కావాలి

రైతుగా జన్మించినందుకు గర్వపడుతున్నాను అని ప్రజలు అనుకునే స్థాయిలో ఆయాప్రభుత్వాలు ఒక మంచి సుపరిపాలనను అన్నదాతలకు అందించాలి. ఈ దేశానికి, ఈ ప్రపంచానికి తన కష్టార్జితంతో ఎలాంటి మోసాలకు పాల్పడకుండా, నీతి నిజాయితీలతో పట్టెడు అన్నం పెట్టే రైతన్న మన దృష్టిలో నిజమైన పోరాటయోధుడు,ఆత్మాభిమానం గలవాడు. ఎన్ని కష్టనష్టాలూ,ఆటుపోట్లు ఎదురైనా దీటుగా ఎదుర్కొంటాడు.కానీ దేహీ అంటూ ఇతరుల ముందుచేయిచాచాడు. తలవంచడు. చివరకు ఎటుపాలుపోనిపరిస్థితుల్లో భూమితల్లి తనకు భారమైనప్పుడు ప్రాణత్యాగానికైనా సిద్ధమే గాని అవమాన భారాన్ని మాత్రం ఎలాంటి పరిస్థితుల్లో సహించడు. ఒక విధంగా చెప్పాలంటే రైతు అనేవారు ఈ దేశానికి వెన్నెముక లాంటి వారు. రైతు లేనిదే ఏ రాజ్యం, దేశం మనుగడ సాగించలేదు. రైతు మంచి పాడిపంటలతో పది కాలాలపాటు సుభిక్షంగా ఉంటేనే ఏ దేశమైన, రాష్ట్రమైన, సుఖ, సంతోషాలతో వర్ధిల్లుతుంది.

-బి.మధుపాళి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు, గృహలక్ష్మి, సంక్షేమ పథకాలలో దళిత వికలాంగులకు రిజర్వేషన్ ప్రకారంగా ప్రతి వంద నియామకాలలో ఐదు శాతం వికలాంగులు, వారి కుటుంబాలు లబ్ధి పొందే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## బెట్టింగ్ మత్తులో యువత

క్రికెట్ క్రీడలో అసామాన్యమయిన క్రీడాకారులను గుర్తించి దేశానికి అందించడమే కాకుండా వారిలోని నైపుణ్యానికి పదును పెట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచిందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. అయితే ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. ఫ్రాంచైజ్‌ల తరపున ఆడుతున్న కొంతమంది ఆటగాళ్లు కొన్ని సందర్భాల్లో గెలుపుకోసం ఆరాటంలోఒకరిపై ఒకరు రాగద్వేషాలను ప్రదర్శిస్తూ తమ మధ్య దూరాన్ని పెంచుకుంటున్నారు. దేశం కోసం కలసికట్టుగా ఆడే అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఈ పరిస్థితి కొనసాగితే చాలా ప్రమాదం. అంతేకాకుండా మితిమీరిన క్రికెట్ ఆడడం వలన క్రీడాకారులు ఫిట్నెస్ కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. ఈ అంశాలను ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం ఉన్నది.

-రత్నాల ప్రకాశరావు, విశాఖపట్నం

## ఫీజుల దందా

కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల దందా శృతిమించి రాగాన పడుతోంది. సాధారణ ఫీజులతోపాటు విహార యాత్రలు, ప్రాజెక్ట్ వర్కులు, కంప్యూటర్ కోర్సుల పేరిట ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అయితే ఫీజులు ఒకపక్క పెరుగుతుంటే మరొకపక్క విద్యార్థులపై అనవసరపు ఒత్తిడిని ఈ విద్యా సంస్థలు మోపుతున్నాయి.ఫీజుబారెడు, చదువుమూరెడు, హోంవర్కు బండెడు అన్న చందాన నేటి చదువులు సాగుతున్నాయి. ఎంత ఎక్కువ ఫీజు వసూలు చేస్తే, ఎంత ఎక్కువ హోంవర్క్ ఇస్తే అంత ఆ స్కూల్ అత్యుత్తమైనదన్న సిద్ధాంతం నేడు కొనసాగుతోంది. ఫలితంగా ఆభారం విద్యార్థులపై పడుతోంది. విద్యావిధానం మార్పు పేరుతో హద్దుమీరిన హోంవర్క్ నేడు విద్యార్థుల పాలిట శాపంగా మారింది. ఈ హోంవర్క్ కారణంగా విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వకేంద్రీయ విద్యాలయాల్లో బయట పాఠశాలలకన్నా విద్యార్థులకు బోధన భిన్నంగా సాగుతూ కేవలం రెండు రోజులు మాత్రమే విద్యార్థులకు హోంవర్కు ఉంటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఎస్సీ,ఎస్టీ చట్టాలు

భారత రాజ్యాంగంలోని ఎస్సీ,ఎస్టీ చట్టాలపై పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో మండలకేంద్రాలలో ఎస్సీ,ఎస్టీ ఉన్నత విద్యావంతుల,రచయితల,సామాజిక కార్యకర్తల, దళిత సంఘాల ఆధ్వర్యంలోఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి కమిటీలను, అట్రాసిటీ నూతన కమిటీలను ఏర్పాటుచేయాలి. వివిధ యూనివర్సిటీలలో డాక్టరేట్ పట్టాపొందిన ఎస్సీఎస్టీ విద్యావంతులను సన్మానించాలి. ఇది ప్రతి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## హోటళ్లలో నాణ్యతాలోపం

రాష్ట్రంలో చాలా హోటళ్లలో నాణ్యత ఉండటం లేదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహార పదార్థాల నాణ్యత ఉండేలా చూడాల్సిన అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేడనే ధీమాతో హోటల్ యాజమాన్యం యధావిధిగా నాణ్యత పాటించడం లేదు.ప్రభుత్వ నియమం ప్రకారం హోటల్‌యజమానులు వారుఅందించే ఉత్పత్తులుసేవ, మెనూ, ధర ట్యాగ్‌ను పోస్ట్ చేయాలి. అయినప్పటికీ ఇది సక్రమంగా అమలు చేయబడటం లేదు.చాలా మంది ప్రయాణికులు గత్యంతరం లేక హోటళ్లకు వెళుతున్నారు.

-పి.శివసాయి, నల్గొండజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సాంకేతిక నైపుణ్యాలే యువత భవితకు అస్త్రాలు!

**మహిళా విద్యావంతుల్లో ఆధునిక టెక్నాలజీకి సంబంధించిన నైపుణ్యాలు, పటిష్టమైన శిక్షణలు, ఔత్సాహిక వ్యాపారవేత్తలకు మార్కెట్ అనుసంధానం చేయడం, స్టార్టప్‌లకు బాసటగా నిలవడం జరగాలి. కార్పొరేట్, పారిశ్రామిక రంగాలు ఆశిస్తున్న ఆధునిక నైపుణ్యాలకు విశ్వవిద్యాలయాలు బోధిస్తున్న నైపుణ్యాలకు చాలా వ్యత్యాసాలు ఉన్నాయని, వీటి మధ్య గ్యాప్‌ను తగ్గిస్తేనే అధిక శాతం భారతీయ నైపుణ్య యువతకు అర్హతకు తగిన ఉద్యోగాలు దొరుకుతాయని విశ్లేషణలు వివరిస్తున్నాయి. ఈ విషయంలో మన ఉన్నత విద్యాసంస్థలు శ్రద్ధ వహించి అత్యాధునిక అవసర నైపుణ్యాలను బోధిస్తూ యువ భారతాన్ని ప్రపంచ వేదికపై నిలపాలని కోరుతున్నారు.**

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

ఇటీవల మెర్సర్స్ అండ్ మెటిల్ సంస్థ విడుదల చేసిన భారతీయ గ్రాడ్యుయేట్స్ నైపుణ్య సూచిక (ఇండియాస్ గ్రాడ్యుయేట్స్ స్కిల్ ఇండెక్స్) 2033 నివేదికతోపాటు వీబాక్స్ విడుదల చేసిన 'ఇండియా స్కిల్ రిపోర్ట్ -2023 నివేదిక కూడా పలు ఆశాజనక యువనైపుణ్య సామర్థ్య అంశాలకు సంబంధించిన ఆసక్తికర అధ్యయన ఫలితాలను వెల్లడించాయి. భారతీయ గ్రాడ్యుయేట్ యువతలో 45 శాతం మందికి ఆధునిక ఉద్యోగ సాధన నైపుణ్యాలు ఉన్నాయని తాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. మెర్సర్స్ సంస్థ నిర్వహించిన అధ్యయనంలో 2,500 క్యాంపస్‌లు, 4,40,000 గ్రాడ్యుయేట్ యువత అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు. నాన్-టెక్నికల్ రంగాల్లో 53 శాతం ,టెక్నికల్ రంగాల్లో 44 శాతం మంది యువతకు ఉద్యోగ సాధన నైపుణ్యాలు ఉన్నట్లు తేలింది. భారతీయ గ్రాడ్యుయేట్స్‌లో 48 శాతం యువత ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) ఎంఎల్ (మెషిన్ లెర్నింగ్) రంగాల్లో ఉద్యోగాలు పొందగల నైపుణ్యాలను సొంతం చేసుకున్నట్లు నివేదిక స్పష్టం చేస్తున్నది. బ్యాకెండ్ డెవలప్‌మెంట్, డాటా సైన్స్, డాటా అనాలిసిస్, క్యూఏ ఆటోమేషన్ రంగాల్లో కూడా 39శాతం యువత నైపుణ్య అర్హతలు కలిగి ఉన్నట్లు తేలింది. అప్లైడ్ మ్యాథమెటిక్స్ రంగ యువతలో అత్యధికంగా 72 శాతం యువత ఆధునిక నైపుణ్యాలను కలిగి ఉద్యోగాలు పొందగలుగుతున్నట్లు స్పష్టం అవుతున్నది. డాటా సైన్స్, మైఎస్‌క్యూఎల్ యువతకు 57 శాతం, ఒరకిల్ ఎస్‌క్యూఎల్ రంగాల యువతకు 54 శాతం, ఎంఎస్ ఆఫీస్‌లో 61 శాతం, అకౌంటింగ్‌లో 60 శాతం, న్యూమరికల్ ఎబిలిటీలో 57 శాతం యువత ఉద్యోగాలు పొందగలుగుతున్నారని వివరించబడిఇంది. యూత్ డెవలపర్స్‌కు 36 శాతం, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ రంగంలో 42 శాతం, ఫ్రంట్ ఎండ్ డెవలపర్స్‌కు 40 శాతం, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ యువతకు కనిష్టంగా 23 శాతం మంది ఉద్యోగాలు పొందగలుగుతున్నారు. నాన్ టెక్నికల్ రంగాల్లో ఫైనాన్సియల్ అనలిస్టులకు 45 శాతం,హుమర్ రిసోర్స్ అసోసియేట్స్‌కు 44 శాతం, బిజినెస్ అనలిస్టులకు 45 శాతం ఉద్యోగాలు పొందగలిగిన నైపుణ్యాలు ఉన్నాయని పేర్కొనబడింది. ఉద్యోగ క్షేత్రాలకు అవసరమైన సమస్యల పరిష్కార నైపుణ్యాలు, సృజనశీల నైపుణ్యాలు నేటి గ్రాడ్యుయేట్ యువతలో గణనీయంగా పెరగడం గమనించారు. భారతీయ కళాశాలలో విద్యానాణ్యత, బోధన, నైపుణ్యవికాస విధానాలను బట్టి టైయర్-1, టైయర్ -2, టైయర్-3 అనబడే మూడు రకాల కళాశాలలుగా విభజించారు. ఉన్నత ప్రమాణాలు కలిగిన టైయర్-1 కళాశాలల యువతలో 46 శాతం, టైయర్-2 కళాశాలల యువతలో 44 శాతం, టైయర్-3 కళాశాలల యువతలో 43 శాతం మంది ఉద్యోగాలు పొందగలుగుతున్నట్లు తేలింది. టెక్నికల్ స్కిల్స్‌తో పోల్చితే నాన్-టెక్నికల్ స్కిల్స్ పొందడంలో యువత ముందున్నారని కూడా తెలుస్తున్నది. ఇండియాస్ గ్రాడ్యుయేట్స్ స్కిల్స్ ఇండెక్స్-2023 ప్రకారం యూపీ, మహారాష్ట్ర, ఢిల్లీ ప్రాంతాల్లో యువతకు నైపుణ్యాలు అధికంగా ఉన్నాయని పేర్కొనబడింది. బిటెక్, ఎంబిఏ, బికామ్ కోర్సులకు



ఉద్యోగ సాధన సులభంగా జరుగుతున్నట్లు తేలింది. అంతేకాకుండా ముంబయి, లక్నో, మంగళూరు నగరాల్లో యువతకు ఉద్యోగ సాధన నైపుణ్యాలు మెండుగా ఉండడం గమనించారు. ఇతర భారతీయ మహానగరాలతో పోల్చితే బెంగళూరు, మంగుళూరు, ఢిల్లీ, చెన్నై మహానగరాల్లో ఉద్యోగాలకు యువత ప్రాధాన్యం ఇస్తున్నారని విశ్లేషించబడింది. 2023-2030 మధ్యకాలంలో రిటైల్, పునరుత్పాదక శక్తి రంగాలు అధిక ప్రాధాన్యాలను పొందుతాయని తేలింది. జీరో కార్బన్ ఎమిషన్, అధికశక్తి తలసరి వినియోగాలు పెరుగుట వలన దేశ సుస్థిరాభివృద్ధి, ఇన్‌క్లూజివ్ గ్రోత్‌లను దృష్టిలో పెట్టుకొని భారీ పెట్టుబడులు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం/ నైపుణ్యాలు కలిగిన యువతకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నాయి. 2030 నాటికి రిటైల్ మార్కెట్ రంగంలో 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు,25 మిలియన్ల కొత్త ఉద్యోగాలు కావలసి వస్తుందని అంచనా. మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో 27.3 మిలియన్లు, వ్యవసాయేతర రంగాల్లో 90 మిలియన్లు, హెల్త్‌రంగంలో 12 మిలియన్ల నూతన ఉద్యోగాలు కల్పించబడుతున్నాయి. సిఐఐ, ఎఐసిటిఈ, ఎకనమిక్ టైమ్స్ లాంటి ప్రముఖ సంస్థల సహకారంతో చేసిన వీబాక్స్ అధ్యయనంలో కూడా భారతీయ నైపుణ్య నివేదిక 2023 పేరున విడుదలైన నివేదిక ప్రకారం గత యేడాది 46.2 శాతం యువత ఉద్యోగాలు పొందితే, ఈ యేడాది 50.3 శాతం నైపుణ్యయువత ఉద్యోగాలకు ఎంపిక అవుతున్నట్లు ఆశాజనక అంశాలను వెల్లడించింది. మహిళా యువ విద్యావేత్తల్లో 52.8 శాతం, పురుషుల్లో 47.2 శాతం ఉద్యోగ సాధన నైపుణ్యాలను సొంతం చేసుకున్నట్లు తెలుస్తున్నది. 2047 నాటికి శతవసంతాల స్వతంత్ర భారత ఉత్సవాల వరకు భారతం ప్రపంచానికే నైపుణ్య దారిదీపం కావాలని, ఆ దిశలో ఉన్నత విద్యాసంస్థలు తమ బోధన, శిక్షణాంశాలకు పదును పెట్టాలని కోరుకుందాం. ఇండియా స్కిల్ రిపోర్టు -2023 వెల్లడించిన నివేదికలో భారతీయ గ్రాడ్యుయేట్లలో ఉద్యోగ సాధన నైపుణ్యాల్లో సానుకూల అభివృద్ధి సాధించాయని, మహిళల ఉద్యోగ సాధనలో 52.8 శాతం,పురుషుల్లో 47.2 శాతం సఫలం అవుతున్నారని తేలింది. ఇదే క్రమంలో నైపుణ్య యువత నిర్మించబడినప్పుడు 2030 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ గణనీయ వృద్ధి రేటును నమోదు చేసుకొంటుందని వివరించబడింది. మహిళా విద్యావంతుల్లో ఆధునిక టెక్నాలజీకి సంబంధించిన నైపుణ్యాలు, పటిష్టమైన శిక్షణలు, ఔత్సాహిక వ్యాపారవేత్తలకు మార్కెట్ అనుసంధానం చేయడం, స్టార్టప్‌లకు బాసటగా నిలవడం జరగాలి. కార్పొరేట్, పారిశ్రామిక రంగాలు ఆశిస్తున్న ఆధునిక నైపుణ్యాలకు విశ్వవిద్యాలయాలు బోధిస్తున్న నైపుణ్యాలకు చాలా వ్యత్యాసాలు ఉన్నాయని, వీటి మధ్య గ్యాప్‌ను తగ్గిస్తేనే అధిక శాతం భారతీయ నైపుణ్య యువతకు అర్హతకు తగిన ఉద్యోగాలు దొరుకుతాయని విశ్లేషణలు వివరిస్తున్నాయి. ఈ విషయంలో మన ఉన్నత విద్యాసంస్థలు శ్రద్ధ వహించి అత్యాధునిక అవసర నైపుణ్యాలను బోధిస్తూ యువ భారతాన్ని ప్రపంచ వేదికపై నిలపాలని కోరుతున్నారు. టెక్నికల్/నాన్ టెక్నికల్ నైపుణ్యాలను నేర్పకుండా ప్రదానం చేసే డిగ్రీ, పీజీ, పిహెచ్‌డి పట్టాలు నిష్ప్రయోజనం అని మన అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. టైయర్-2, టైయర్-3 కళాశాలల యువతలో కూడా నైపుణ్యాలను పెంచుతూ అన్నింటినీ టైయర్-1 కళాశాలలుగా మార్చడానికి పటిష్టమైన ప్రణాళికలు వేస్తూ అంకితభావంతో అమలులోకి తేవాలని నేటి భారత యువ సమాజం కోరుకుంటున్నది. ●

# ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన ఆర్టీసీ కార్మికులు

లకావత్ చిరంజీవి నాయక్

తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ఆర్టీసీ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ శుభవార్త చెప్పగానే కార్మికులు ఆనందోత్సవాలు, సంబరాలు చేసుకున్నారు. నిత్యం ప్రజలతో మమేకమయ్యే ఆర్టీసీ కార్మికులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యోగ భద్రత కల్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మొట్టమొదటి తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ సర్కారు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయం. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఆర్టీసీ నష్టాలను పూడ్చుకుంటూ క్రమంగా లాభాల్లోకి తెచ్చే క్రమంలో కరోనా వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా కెసిఆర్ వెనుకడుగు వేయలేదు. వేలాది మంది ఉద్యోగుల జీవితాలతో ముడిపడి ఉన్నందున ఆర్టీసీని ఆదుకోవాలని కెసిఆర్ నిర్ణయించారు. లక్షలాది మంది ప్రజలను వారి గమ్యస్థానాలకు చేరుస్తూ జనాల హృదయాల్లో ఆత్మీయ చిరునామాగా నిలిచిన ఆర్టీసీకి అండదండలు అందించారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో ఆర్టీసీ కుటుంబాలు ఎన్ని ఇబ్బందులు పడినా ఉద్యమానికి ఊపిరులుదారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వని విధంగా ఆర్టీసీ ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి వేతనాలు పెంచారు. ఇతరత్రా సదుపాయాలు కల్పించారు. ఆర్టీసీ మనుగడకు వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించి భరోసా కల్పించారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకురావడం చిన్న విషయం కాకున్నా కార్మికుల సంక్షేమం కోసం ఏ చిన్న అవకాశం వచ్చినా వదులుకోకుండా ఆర్టీసీకి పునర్వైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నది. ఆర్టీసీ సంస్థ, ఉద్యోగుల బాగోగుల పట్ల కెసిఆర్ ఒక నిబద్ధతతో వ్యవహరించారు. ప్రయాణికులను పలు ఆఫర్లతో ఆకట్టుకోవడంతోపాటు మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ సేవలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆర్టీసీ ప్రయాణమే సురక్షితమని ప్రచారం చేయడం ద్వారా ప్రయాణికులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కొత్త బస్సులను ప్రవేశపెట్టి ప్రయాణికులకు మరింత సుఖవం



తమైన ప్రయాణాన్ని అందిస్తున్నారు. దీంతో ప్రయాణికులకు ఆర్టీసీ పట్ల మరింత నమ్మకం పెరిగింది. ఆర్టీసీలో ప్రస్తుతం 9200 బస్సులున్నాయి. అందులో 2800 అద్దె బస్సులు. కొత్తగా ఏర్పడిన జిల్లా కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలతో బస్టాండ్లు, నూతన బస్‌డిపోలు నిర్మించడం ద్వారా ప్రయాణికులకు ఆర్టీసీ మరింత చేరువైంది. అలాంటి ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఉద్యోగులకు పూర్తిస్థాయిలోభరోసా ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కెసిఆర్ రవాణాశాఖ మంత్రిగా పని చేసిన సమయంలో ఉద్యోగుల సమస్యలను ప్రత్యక్షంగా చూశారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ స్థితిగతులను పూర్తిగా అధ్యయనం చేసి సంస్థను ఒక తోవలోపెట్టి ఉద్యోగులకు పూర్తి భరోసా ఇచ్చారు. చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న సంస్థను నిలబెట్టి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించారు.కార్మికులు అనే పదాన్ని తీసివేసి ఉద్యోగులుగా వారిగౌరవాన్ని మరింత పెంచారు.కరోనా సమయంలో కూడా ఆర్టీసీని ఆదుకున్నారు. ఇప్పుడు ఏకంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. రాష్ట్ర ఉద్యమ సమ్మె సమయంలో కెసిఆర్ పిలుపు ఇస్తే బస్సులు రోడ్డు మీదకు రాలేదు. ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు ముందు వరసలో ఉండేవారు. ఏ ఒక్కబస్సు కూడా కదలలేదు. సమైక్య రాష్ట్రంలో అరకొర జీతాలతో నెట్టుకొచ్చిన ఆర్టీసీ కార్మి కులకు ఇది తీపి కబురని చెప్పొచ్చు. ఆర్టీసీ సంస్థలో 43,373 మంది కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులుగామారుస్తూ విధివిధానాలను రూపొందించాలని ఒక కమిటీ ఏర్పాటుచేశారు. కానీ నాలుగేళ్ల క్రితం కార్మికులు ఈ డిమాండ్ లేవనెత్తినప్పుడే తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొని ఉంటే 47 రోజుల పాటు సమ్మె చేయాల్సిన అవసరం ఉండేది కాదు. సుమారు 50 మందికిపైగా కార్మికులు ప్రాణాలు పోకుండా దక్కేవి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఆశ్చర్యంగా ఉంది. ప్రతిపక్షాలు కొన్ని యూనియన్లు ఆర్టీసీని ప్రైవేట్‌పరం చేస్తారని, ఆస్తులు అమ్మేస్తారని ప్రచారం చేశారు.వారి ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ సంస్థను ప్రభుత్వపరం చేస్తూ కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. కార్పొరేషన్ వల్ల ఎన్నో కష్టాలు పడ్డాం, ఈ నిర్ణయం వల్ల మా కష్టాలు తీరాయని కార్మికుల కుటుంబ సభ్యులు, కార్మికులు ఆనందపడ్డారు. గతంలో ఉన్న ఏ నాయకుడు తీసుకోలేని నిర్ణయం కెసిఆర్ తీసుకోవడం అభినందనీయం. ఈ నిర్ణయంతో వేలాది మంది ఉద్యోగులకు దారి చూపి చరిత్రలో నిలిచిపోయారు. ●

# మణిపూర్ కల్లోలానికి అంతం లేదా?

డాక్టర్ సంగని మల్లేశ్వర్

దేశంలో ఏదో ఒకచోట ఏదో ఒక ఆరనిచిచ్చు రగులుకుంటూనే ఉండాలని భావించే వారు పాకిస్థాన్, కాశ్మీర్ సమస్యలతో ఇక లాభం లేదని ఆదివాసీల చిచ్చు రగిలిస్తున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తామే అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా హింసను రెచ్చగొడుతున్నారు. మే నెలలో మణిపూర్ మైదాన ప్రాంతంలో మెజారిటీగా ఉండే మైతి జాతికి ఆదివాసీ హోదా కల్పిస్తామన్న హామీ ఇచ్చివారికి, అడవి ప్రాంతాలలో ఉండే కుకీ, నాగా జాతి ఆదివాసీల మధ్య వైష్యమాలను రెచ్చగొట్టారు. అప్పటి నుంచి మణిపూర్‌ని ఆరని జ్వాలలా మండిస్తూనే ఉన్నారు. అక్కడున్న తెగల మధ్య విద్వేషపూరిత ఘర్షణలను పెంచి పోషిస్తున్నారు. భారత రాజ్యాంగంలోని 371 సి, మణిపూర్ భూసంస్కరణల చట్టం 1960లోని సెక్షన్ 158 ప్రకారం గిరిజనులకే చెందుతాయని, మైతీలతోపాటు గిరిజనేతరులకు బదలీ చేయకూడదనే సింగల్ పాయింట్ అజెండాతో కుకీ తెగ వ్యతిరేకిస్తూ వస్తోంది. మరోవైపు బ్రిటిష్ ప్రభుత్వం 1901 గిరిజనులుగా గుర్తించింది. తిరిగి 1931లో హిందూ గిరిజనులుగా గుర్తించారు. కానీ 1950 నుంచి వాళ్లను గిరిజనులుగా పరిగణించడం లేదు. ఇదే అంశంపై మణిపూర్ హైకోర్టును ఆశ్రయించగా మైతీలను గిరిజనుల్లో చేర్చే అంశాన్ని నాలుగు వారాల్లోగా పరిశీలించాలని, కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని హైకోర్టు ఆదేశించింది. గొడవలకు కారణం అయింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇలాగే వుంటే ఈ ఘటనను సుమోటోగా తీసుకుంటామని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. గిరిజన బిడ్డలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ఆదివాసీ మహిళగా రాష్ట్రపతిగారు మాత్రంఇంకా స్పందించకపోవడం గమనార్హం. మణిపూర్‌లో మహిళలపై సాగుతున్న అఘాయిత్యాలు ఈ ఘటనతో వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనలో ఆ మహిళలపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ మహిళల కుటుంబ సభ్యులను హత్యలు చేసినట్లుగా కూడా వార్తలొస్తున్నాయి. భయభ్రాంతులకు గురి చేయడానికి తీసిన వీడియో వెలుగులోకి రాకుండా బాహ్యప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్, సౌకర్యం తొలగించి జాగ్రత్తలు పడ్డారు. సరిగ్గా రెండు నెలల తర్వాత జుగుప్సాకరమైన అమానవీయమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. అందులో కార్గిల్ యుద్ధ సమయంలో ముందు వరుసలో ఉండి పోరాటం చేసినా నా భార్యను రక్షించుకోలేకపోయాయని సైనికుడు ఆర్తనాదాలు అందరిని కలిచివేసింది. రోజుకో మారణహోమం చూస్తుంటే హత్యలు, మానభంగాలు, ఇళ్లకు నిప్పుతో అల్లరిమూకల దుశ్చర్యలు మితిమీరడానికి డబుల్ ఇంజన్ సర్కార్ చేతగాని తనానికి పరాకాష్ఠ. డబుల్ ఇంజన్



సర్కార్‌తో రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వం పాలిస్తున్నా అన్ని రాష్ట్రాల్లో మతమౌఢ్యంపై ఊరేగుతున్నది. మణిపూర్ మారణకాండ మతమౌఢ్యం ప్రేరేపణ ప్రధాన కారణం అయింది. ఈ మారణహోమంపై ఇన్నాళ్ల స్పందించని ప్రధాని 79వ రోజు ఏం తెలియదన్నట్లుగా నిందితులు దొరికితే ఉరితీయాలంటున్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లు ఉంది. స్వాతంత్ర్యం అంటే మహిళలకు అర్ధరాత్రి తిరిగే పరిస్థితి ఏమోకానీ, ఈ రోజుల్లో మహిళలు పట్టపగలు దౌర్జన్యంగా, నగ్నంగా ఊరేగించబడరో అప్పుడే మనకు స్వాతంత్ర్యం వచ్చినట్లు అని భావించే పరిస్థితి కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. మానవత్వం మంటగలిపే విధంగా మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న క్రమంలో ఒక మహిళ ఈ అమానుషానికి పోలీసులు కారణంగా భావించి పక్కన ఉన్న జవాన్ కర్రలాక్కొని ఆ క్రోశంతో వెంబడిస్తే దిగజారి వక్రీకరించి కుకీ జాతి గిరిజన జాతి మహిళలు నగ్నంగా పోలీసులను రెచ్చగొట్టినట్లు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించడం ఎంతటి హేయమైన చర్యను ఖండించకుండా భరతమాత తలదించుకునే విధంగా మహిళను పదేపదే చూపెడుతున్నారు. వాస్తవాలను వక్రీకరిస్తూ వాట్సాప్, ఫేస్‌బుక్‌లో అబద్ధపు వార్తలను వైరల్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ కనుసన్నుల్లో దర్యాప్తు సంస్థలు, మిల్ట్రీ బలగాలు, పాలనా యంత్రాంగాలు అన్నీ ప్రజల కోసం పనిచేయకుండా విద్వేషాలను రెచ్చగొట్టడానికి లొంగ దీసుకోవడానికి వాడుకుంటున్నారనే విమర్శ ఉంది. మణిపూర్‌లో మతాల మధ్య గొడవలకు ఆజ్యం పోసింది అక్కడి ప్రభుత్వమే. మైతీలకు ప్రభుత్వం దొంగచాటుగా ఆయుధాలు అందచేసింది. మిలిటరీ, పోలీసు బెటాలియన్స్‌ల ఆయుధగారాలను బార్ల తెరించింది. అక్కడున్న సిబ్బందికి మైతీలు దోచుకునేలా వెసులుబాటు కల్పించాల్సిందిగా ఆదేశాలు వెళ్లాయనే విమర్శ ఉంది. అధికారిక లెక్కల ప్రకారం యాభైవేల తుపాకులు, బస్తాల కొద్దీ బుల్లెట్లు, గ్రానేడ్లు, అత్యాధునిక ఆయుధాలు మైతీల చేతుల్లోకి చేరాయి. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించుకొని ఉంటే ఈ మారణహోమం మొదటి రెండు రోజుల్లోనే ఆగిపోయేవి. అమాయకుల మానప్రాణాలు క్షేమంగా ఉండేవి. డబుల్ ఇంజన్ చేతగాని తనం కారణంగా ఇప్పటివరకు 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది. పార్లమెంట్ ప్రారంభమైన నుంచి విపక్షాలు వరుసగా మణిపూర్ అంశంలో లోక్‌సభలో నిలదీసిన అధికార పార్టీ చర్చ చేయకుండా భీష్మించుకుని ప్రతిపక్షాలకు చర్చ జరపడం ఇష్టంలేదని ఎదురుదాడి చేస్తుంది. మణిపూర్‌శాంతి స్థాపనకు డబుల్ ఇంజన్ సర్కార్‌చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో తేటతెల్లమవుతుంది. విపక్ష(ఇండియా)అధికార(ఎన్డీయే) పక్షాల పుణ్యమాని కలతచెంది స్పీకర్ సభకు రాలేదంటే అతిశయోక్తికాదు. మణిపూర్‌లో జరిగిన అమానుష సంఘటనను అత్యంత క్రూరమైన, భయంకరమైన ఘటనగా అగ్రరాజ్యం అమెరికా అభివర్ణించింది. మణిపూర్ ప్రజల మధ్య జాతుల చిచ్చురగిలితే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తించడమే కాకుండా ఇలాంటి సంఘటనలు కోకొల్లలు అంటూ చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా చేస్తున్నాయి. అక్కడి ప్రభుత్వం తన కర్తవ్యాన్ని సరిగ్గా నిర్వర్తించి ఉంటే ఈ రోజు మనం ఈ ఘోరాలను చూసి ఉండే వారం కాదని ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడ్డారు. ●

# హవాయి ద్వీపంలో కార్చిచ్చు 36 మంది మృతి



**వాషింగ్టన్, ఆగస్టు 10:** హవాయి ద్వీపంలో భీకర కార్చిచ్చు వ్యాపించింది. లహైనా రిసార్టు నగరంలో భీభత్సం సృష్టించింది. ఈ విపత్తులో కనీసం 36 మంది ప్రాణాలు కోల్పోయినట్లు మౌయి కౌంటీ వెల్లడించింది. హరికేన్ ప్రభావంతో బలమైన గాలులు వీస్తున్నాయి. దీంతో కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోందని అధికారులు తెలిపారు. మంటల ధాటికి అనేక భవనాలు దెబ్బతిన్నాయి. కార్లు బూడిదయ్యాయి. వీధుల్లో దట్టమైన పొగ అలుముకుంది. నలువైపుల నుంచిమంటలు చుట్టుముట్టడంతో ఈ ద్వీపంలోని పశ్చిమ భాగానికి ఉత్తర ప్రాంతాలతో దాదాపు సంబంధాలు తెగిపోయాయి. 16 రోడ్లను మూసివేశారు. కేవలం ఒకే ఒక్క హైవే మాత్రమే అందుబాటులో ఉంది. దీంతో ఆ మార్గంలోనే వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. పొగ, మంటల బారి నుంచి తప్పించుకునేందుకు కొందరు పసిఫిక్ సముద్రంలోకి దూకి పారిపోతున్నారు. ఇప్పటివరకు 217 భవనాలు ధ్వంసమవగా కనీసం 36 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అనేక మంది గాయపడ్డారు. ఇంకా పలువురు కార్లు, భవనాల్లో చిక్కుకుని ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మృతులసంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మంటలను అదుపుచేసేందుకు సహాయక సిబ్బంది శ్రమిస్తున్నారు.

# ఈశాన్య భారత్‌ను ప్రపంచానికి అనుసంధానం చేసిన మోడీ

## అవిశ్వాసంపై చర్చలో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ప్రధానిమోడీ, ఎన్డీయే ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రవేశపెట్టిన ఇండియా కూటమిపై కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పార్లమెంటులో ధ్వజమెత్తారు. గురువారం అవిశ్వాసంపై జరిగిన చర్చలో అధికార పార్టీ తరపున మాట్లాడుతూ ఎవరైతే అవిశ్వాసం ప్రవేశపెట్టారో వారికే ఈ ప్రతిపాదనపై విశ్వాసం లేదని ఎద్దేవాచేసారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ప్రధానిమోడీపై చేసిన వ్యాఖ్యలపట్ల ఆయన మండిపడ్డారు. మణిపూర్ భారత్‌లో భాగం కాదని ప్రధాని భావిస్తారని రాహుల్ అన్నారని, ఈశాన్య భారత్‌ను ప్రపంచానికి అనుసంధానం చేసింది ప్రధాని మోడీ అని ఈశాన్యంతో ఆయనకు మంచి సంబంధాలున్నాయని భారత్‌ను చీల్చాలన్న సిద్ధాంతం మీదేనని మాదికాదని సింధియా ఘాటుగా జవాబిచ్చారు. ఒకప్పుడు రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడిగా మెలిగిన సింధియా బిజెపిలో చేరి కేంద్ర మంత్రి అయిన సంగతి తెలిసిందే. తాను 20 ఏళ్లపాటు పార్లమెంటులో ఉన్నానని, ఇలాంటిపరిస్థితి ఎప్పుడూ చూడలేదన్నారు. 140 కోట్లమంది భారతీయుల మనస్సుల్లో నిలిచిన వ్యక్తిప్రధాని మోడీ అని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలకు ప్రతిపక్షనేతలు 140 కోట్లమంది భారతీయులకు క్షమాపణలు చెప్పాలని, పార్లమెంటుకు కాదని సింధియా అన్నారు. ఈ అవిశ్వాసం మణిపూర్‌కోసం ప్రవేశపెట్టిందికాదని, ముందస్తు కుట్రతో వారి రాజకీయ లబ్ధికోసం ప్రవేశపెట్టిందని అన్నారు. పార్లమెంటు బయట ప్రధానిమోడీ ఇప్పటికే ప్రకటనచేసారని, విపక్షాలు మాత్రం ఆయన పార్లమెంటులో మాట్లాడాలని అనుచిత వైఖరితో ఉన్నారన్నారు. హోంమంత్రిఅమిత్‌షా ఇప్పటికే పార్లమెంటులో సుదీర్ఘ వివరణ ఇచ్చారని, కానీ ప్రతిపక్షం మాత్రం 17 రోజులుగా పార్లమెంటు సమావేశాలకు అంతరాయం కలిగిస్తూనే ఉందని అన్నారు. ప్రధాన మంత్రులుగా పివినరసింహారావు, డా.మన్మోహన్‌సింగ్‌ల హయాంలో ఎందుకు మౌనంగా ఉన్నారని, 1993, 2011 సంవత్సరాల్లోకూడా భారీ ఎత్తున మణిపూర్‌లో విధ్వంసం జరిగిందని ఆనాడు ఈ ప్రతిపక్షం ఏమయిందని సింధియా ప్రశ్నించారు. ఆర్జేడీ ఎంపి మనోజ్‌కుమార్ ఝాపైనా ఆయన విమర్శలుచేసారు. ఇండియా కూటమిలో ఒక ప్రొఫెసర్ నైతిక విలువలగురించి మాట్లాడారని, కానీ ఆయన పార్టీ మాత్రం అవినీతిలో రికార్డులు సృష్టిస్తోందన్నారు. అది విపక్షనేతల వైఖరి అని ఎద్దేవాచేసారు. ఈదశలో ప్రతిపక్షసభ్యులు వాకౌట్ చేసేందుకు ప్రారంభం అవుతుండగా మళ్లీ సింధియా జోక్యంచేసుకుని దేశ ప్రజలు ఇప్పటికే వారికి బయటికి దారిచూపించారని, ఇపుడు వారు పార్లమెంటునుసైతం విడిచి వెళుతున్నారన్నారు. ఆప్ పార్టీపై మాట్లాడుతూ యుపిఎహయాంలో అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచి పుట్టిన పార్టీ అని ఇపుడు అవినీతి కేసుల్లో చిక్కు కుందన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్‌నేత అధిర్ రంజన్ చౌదరిపై మాట్లాడుతూ లోక్‌సభలో టిఎంసిని విమర్శిస్తారని రాజకీయ హింస, అవినీతి అంటూ మాట్లాడతారని, కానీ ఇపుడు కాంగ్రెస్, టిఎంసి, వామపక్షాలు చేతులు కలిపాయని ఇదే వారి వాస్తవరూపమని ఆయన అన్నారు. నితీష్‌కుమార్ జెడియు, ఆర్జేడిలు ఒక్కటికావడంపై మాట్లాడుతూ వారు రాజ్యాంగపరిరక్షణకోసం కలిసామని చెపుతున్నారని, కనీసం వారి సిద్ధాంతాలనైనా పరిరక్షించుకోగలరా లేదా అనేది చెప్పాలని, వారి పార్టీలు కలిసి పనిచేస్తున్నా వారి మనసులు వేరువేరుగానే ఉంటాయని జ్యోతిరాదిత్య సింధియా దెప్పిపొడిచారు.



# తుపాకీ గురిపెట్టి కంపెనీ సిఇఓ కిడ్నాప్

**ముంబై, ఆగస్టు 10:** మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఓ కంపెనీ సిఇఓను పట్టపగలే కిడ్నాప్ చేయడం తీవ్ర కలకలం రేపింది. ఆఫీసులోకి చొరబడిన కొందరు వ్యక్తులు సిఇఓ తుపాకీతో బెదిరించి. బలవంతంగా తీసుకెళ్లారు. సినీ ఫక్కీలో జరిగిన ఈ ఘటనలో పోలీసులు ఛేజ్ చేసి బాధితుడిని రక్షించారు. బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం, ముంబైలో శివారులోని గోరేగావ్ ప్రాంతంలో గల చింతామణి క్లాసిక్ కాంప్లెక్స్‌లో ఓ మ్యూజిక్ కంపెనీ ఉంది. ఈ కంపెనీ సిఇఓ రాజ్ కుమార్ సింగ్‌కు మరో మ్యూజిక్ కంపెనీ యజమాని మనోజ్ మిశ్రాతో కొంతకాలంగా ఆర్థిక వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే స్థానిక శివసేన ఎమ్మెల్యే ప్రకాశ్ సుర్వే అండగా రాజ్ కుమార్ సింగ్‌పై మనోజ్ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే బుధవారం మధ్యాహ్నం రాజ్‌కుమార్‌కు తన ప్రత్యర్థులకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే సుర్వే ఆఫీసుకు రావాలని బెదిరించారు. అయితే ఇప్పుడు తనకు కుదరదని, శనివారం వస్తానని రాజ్ చెప్పారు. ఆ తర్వాత కొద్దిసేపటికే 10-12మంది వ్యక్తులు రాజ్ ఆఫీసులోకి చొరబడి అతడిపై దాడిచేశారు. తుపాకీతో బెదిరించి బలవంతంగా కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. రాజ్ ఆఫీసులో పనిచేసే సిబ్బంది ఒకరు వెంటనే పోలీసులకు ఫోన్ చేసి సమాచారమిచ్చారు. అప్రమత్తమైన పోలీసులు కారు నంబరు ఆధారంగా ట్రాకింగ్ చేపట్టారు. నిందితుల కార్లను గుర్తించి వాటిని వెంబడించి రాజ్‌కుమార్‌ను రక్షించారు. అయితే అప్పటికే నిందితులు అక్కడి నుంచి పారిపోయినట్లు తెలిపారు. దీంతో బాధితుడి నుంచి పోలీసులు వివరాలను సేకరించారు. తనను కిడ్నాప్ చేసి ఎమ్మెల్యే ఆఫీసుకు తీసుకెళ్లినట్లు రాజ్‌కుమార్ సింగ్ తెలిపారు. అక్కడ ఎమ్మెల్యే కుమారుడు రాజ్ సుర్వే తనను బెదిరించి కొన్ని స్టాంప్ పేపర్లపై సంతకాలు చేయించుకున్నారని ఆరోపించారు. మనోజ్ మిశ్రాకు చెందిన ఆదిశక్తి ఫిల్మ్స్‌కు రాజ్‌కుమార్ రూ.8 కోట్లు అప్పుగా ఇచ్చారు. ఆడబ్బు తిరిగి ఇవ్వకుండా ఇలా ఎమ్మెల్యే కుమారుడితో కలిసి తనను అపహరించినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఎమ్మెల్యే కుమారుడు రాజ్ సుర్వే, మనోజ్ మిశ్రాతో పాటు మరో 10 మందికిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# యూపిఎ ఒక దశాబ్దాన్ని వృధా చేసింది

## లోక్‌సభలో సీతారామన్ వ్యాఖ్య

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** విపక్షాల కూటమి సభ్యులు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. మూడోరోజు జరుగుతోన్న చర్చలో భాగంగా ఆమె మాట్లాడారు. ఈ క్రమంలో ఆమె తొలుత భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి గురించి ప్రస్తావించారు. అలాగే యూపిఎ ఒక దశాబ్దకాలాన్ని వృధా చేసిందని, అప్పటి సంక్షోభాలన్నీ ఇప్పుడు సంస్కరణలుగా మారాయని ఆమె వ్యాఖ్యానించారు. 2013లో మోర్గాన్ స్టాన్లీ భారత్‌ను అయిదు బలహీన ఆర్థిక వ్యవస్థల జాబితాలో చేర్చింది. భారత్‌ను బలహీన ఆర్థిక వ్యవస్థగా ప్రకటించింది. అదే సంస్థ ఇప్పుడు భారత్ రేటింగ్‌ను పెంచింది. మెరుగైన రేటింగ్‌ను ఇచ్చింది. కొవిడ్‌వంటి అవాంతరాలు వచ్చినప్పటికీ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాల వల్ల ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతోంది. ఈ రోజు మనం ఆశాజనకంగా ఉండే ఒక అరుదైన స్థితిలో ఉంది అని అన్నారు. అలాగే తమ ప్రభుత్వం సాధించిన విజయాలను ఆమె వివరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం కారణంగా యూపిఎ ఒక దశాబ్దకాలాన్ని వృధా చేసింది. కానీ ఇప్పుడు ప్రతి సంక్షోభం ఒక అవకాశంగా, సంస్కరణగా మారింది. 2014, 2019లో ప్రజలు యూపిఎను గుర్తుంచుకున్నారు. 2024లో కూడా ప్రజలు యూపిఎపై విశ్వాసం చూపరు అని విమర్శలు గుప్పించారు. అలాగే ఢిల్లీలోని మొహల్లా క్లినిక్‌ల గురించి మాట్లాడారు. కర్ణాటక ఆరోగ్యమంత్రి ఢిల్లీలోని మొహల్లా క్లినిక్‌లు చూడటానికి వచ్చారు. వాటిని చూసిన మంత్రి అక్కడ ప్రత్యేకత ఏమీ లేదని చెప్పారు అని విమర్శించారు. అలాగే విపక్ష కూటమిలోని పార్టీల భాగస్వామ్యాన్ని ఎద్దేవా చేశారు. పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్‌పోరాడటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ రెండు పార్టీలు విపక్ష ఇండియా కూటమిలో ఉన్నాయి. సీతారామన్ మాట్లాడుతున్న సమయంలో విపక్ష ఎంపిలు సభ నుంచి వాకౌట్ చేశారు. ఆమె సభను పక్కదోవపట్టిస్తున్నారంటూ ఆరోపించారు.



# మూసేవాలా హత్య కేసు అమెరికాలో చిక్కిన నిందితుడు



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ప్రముఖ పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా హత్య కేసులో మరో కీలక నిందితుడిని అమెరికాలో అదుపులోకి తీసుకున్నారు. సిద్ధూ హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు ధర్మ్‌జోత్ సింగ్ అనే వ్యక్తి ఆయుధాలు సరఫరాచేసినట్లు గుర్తించిన పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ ద్వారా నిందితుడిని పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, ధర్మ్‌జోత్ సింగ్ కహ్లోన్ అనే వ్యక్తి ఆయుధాలను సరఫరా చేస్తుంటాడు. సిద్ధూను హత్య చేసేందుకు లారెన్స్ గ్యాంగ్‌కి ఆయుధాలను అందించాడు. ఈ హత్య కేసులో మరో కీలక నిందితుడు సచిన్ బిష్ణోయ్‌ను విచారించగా, ధర్మ్‌జోత్ వివరాలు బయటకొచ్చాయి. అతడు అమెరికాలో తలదాచుకున్నాడని తెలుసుకున్న పోలీసులు ఆపరేషన్‌కు ప్లాన్ చేశారు. పంజాబ్, ఢిల్లీ పోలీసు శాఖలు, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎఎన్ఐ) సమష్టిగా నిందితుడిని పట్టుకునేందుకు పనిచేశాయి. కాలిఫోర్నియాలో కహ్లోన్‌ను అదుపులోకి తీసుకున్నారు. త్వరలో నిందితుడిని భారత్ తీసుకురానున్నట్లు తెలుస్తోంది. గతేడాది మే 29న సిద్ధూ మూసేవాలా దారుణ హత్యకు గురైన విషయం విదితమే. సిద్ధూ మాన్సా జిల్లాలోని ఇంటి నుంచి బయటకు వచ్చాక, కొందరు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సిద్ధూ అక్కడికక్కడే మృతి చెందారు. విఐపి సంస్కృతికి తెరదించుతూ రాష్ట్రంలోని ప్రముఖులకు కేటాయించిన పోలీసు భద్రతను రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించిన మరుసటి రోజే ఈ హత్య చోటు చేసుకున్న విషయం విదితమే. అతడి హత్య వెనుక గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ హస్తం ఉన్నట్లు పోలీసపులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు పలువురిని అరెస్టు చేశారు.

# మణిపూర్‌లో మరో దారుణం పోలీసులకు ఫిర్యాదుచేసిన మహిళ



**ఇంఫాల్, ఆగస్టు 10:** ఇద్దరు మహిళలను వివస్త్రలుచేసి ఊరేగించినసంఘటనను ప్రపంచం మరిచిపోకముందే మరో గగుర్పొడిచే సంఘటన మణిపూర్‌లో చోటుచేసుకుంది. జాతుల వైరం కాస్తా ఇపుడు మహిళలపై నిరంతర దాడులుగా మారుతోంది. రెండు జాతుల మధ్య రగలిన ఊహింసాకాండ రానురాను మహిళలను సమిధలుగా మార్చేస్తోంది. మేనెలలో జరిగిన సంఘటనపై విడియోలు వైరల్ అయి దేశవ్యాప్త నిరసనలకు దారితీసింది. అదేరోజు జరిగిన మరొక సంఘటనలో బాధితురాలు సహాయశిబిరంలో తలదాచుకుని పోలీసులకు ఫిర్యాదుచేసింది. మరింతగా మహిళలు మణిపూర్‌లో పోలీస్ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదులుచేయడం గమనార్హం. అధికారులుసైతం వారు ఎదుర్కొన్న అరాచకాలను చెప్పాలని వారికి అండగా ఉంటామంటూ ప్రోత్సహిస్తున్నారు. తాజా కేసులో 37 ఏళ్ల మణిపూర్‌లోనిచురచంద్‌పూర్ జిల్లాకు చెందిన ఈమె ఒక గ్రూప్ పురుషులమధ్య చిక్కుకుపోయింది. తగలబడిపోతున్న తన ఇంటినుంచి ఆమె ఇద్దరు కుమారులతోను, మేనకోడలు, వదిలతో కలిసి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా గడచిన మే 3వ తేదీ తనపై సామూహిక అత్యాచారంచేసారని వెల్లడించారు. ఈసంఘటనపై తాను ధైర్యం కూడగట్టుకుని పోలీసులకు ఫిర్యాదుచేసానని, తనతోటి మహిళలు కూడా తమకు ఎదురైన అనుభవాలుపోలీసులకు చెపుతున్నారని తెలిసి తానుసైతం వెళ్లానన్నారు. తన కుటుంబ గౌరవం కోసం ఈసంఘటనను ఇప్పటివరకూ చెప్పలేదని, సామాజిక మచ్చ పడకూడదనే ఇప్పటివరకూ మౌనంగా ఉన్నానని చెప్పారు. సంఘంలో అవమానం జరుగుతుందన్న భయంతోనే ఇప్పటివరకూ ఫిర్యాదుచేయాలని, తనను తాను అంతంచేసుకోవాలనికూడా భావించానని ఆ మహిళ వాపోయింది. ఆమె ఫిర్యాదును జీరో ఎఫ్ఐఆర్‌గా తీసుకుని బిష్ణుపూర్‌పోలీస్ స్టేషన్‌లో నమోదుచేసారు. నిరాశ్రయులయిన వారికోసం నిర్వహిస్తున్న సహాయ శిబిరాల్లో ఆమె ప్రస్తుతం తలదాచుకుంది. ఐపిసి సెక్షన్ 376డి, 354, 120బి, 34లకింద కేసునమోదుచేసారు. మే 3వ తేదీ దుండగులు ఈ వమిళ ఇంటితోపాటు తన పొరుగువాసి ఇంటిని కూడా తగులబెట్టారని, దీనితో తన ఇద్దరుకొడుకులు, మేనకోడలు, వదినతోకలిసి పరుగులు తీసినట్లు ఆమె వివరించింది. తనమేనకోడలిని తాను వీపు వెనుక పట్టుకుని పరుగులుతీసానని, తన ఇద్దరు కొడుకులను పట్టుకుని పరుగులు పెట్టానన్నారు. తన వదినకూడా తన వీపున ఒక చిన్న పిల్లను కట్టుకుని పరుగులుతీసిందని, హఠాత్తుగా తాను రోడ్డుపై పడిపోయానని, లేచేందుకు నిస్సత్తువ ఆవహించిందని, తన వదిన కూడా వెనుకనే పరుగులుతీస్తూ తనవద్దకు వచ్చి తన మేనకోడలిని తీసుకుని పరుగులుతీసిందన్నారు. శక్తిని కూడదీసుకుని పైకిలేచానని, ఐదారుగురు దుండగడులు తనన పట్టుకుని దూషిస్తూ, తనను హింసించారన్నారు. తాను ప్రతిఘటిస్తుండటంతో తనన బలవంతంగా కిందికి తోసేసారని, తనపై ఒకరిపైఒకరు అత్యాచారంచేసారని మహిళ వివరించింది. తనపై దాడిచేసి లైంగిక హింసకు పాల్పడిన అల్లరమూకను కఠినంగా శిక్షించాల్సిందేనని ఆ మహిళ వేడుకుంది. సంఘటనలపై పోలీసులు స్పందిస్తూ కేసులు వేలాదిగా నమోదుచేసామని, జీరో ఎఫ్ఐఆర్‌లే అధికంగా ఉన్నాయన్నారు. అరాచకం, దోపిడీ, స్థిరాస్తుల ధ్వంసం, ప్రభుత్వ ఆస్తులకు నష్టంకలుగచేసిన కేసులు అధికంగా ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తులకేసులు 584, దోపిడీ 4148,అరాచకానికి సంబంధించి 4454, ఇళ్లు ధ్వంసంకేసులు 4694 ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

# అమెరికా లాటరీలో రూ.13 వేల కోట్ల జాక్‌పాట్!




**ఫ్లోరిడా, ఆగస్టు 10:** అమెరికాలో ఫ్లోరిడా మెగా మిలియన్స్ లాటరీలో ఓ వ్యక్తి 1.58 బిలియన్ డాలర్ల జాక్‌పాట్ కొట్టాడు. విజేత వివరాలు తెలియలేదు. నెప్ట్యూన్ బీచ్‌లోని పబ్లిక్స్ స్టోర్ విక్రేత ఈ టికెట్‌ను విక్రయించారు. లాటరీ నిర్వాహకులు డ్రా తీశారు. అందులో 13,19,20, 32,33,14 నంబరు టికెట్‌కు జాక్‌పాట్ దక్కినట్లు ప్రకటించారు. అమెరికా చరిత్రలో మూడో అతి పెద్ద లాటరీ ప్రైజ్‌మనీ ఇదేనని అక్కడి మీడియా వర్గాలు వెల్లడించాయి. డ్రాలో గెలుపొందిన వ్యక్తికి ఈ 1.58 బిలియన్ డాలర్ల నగదును ఏడాదికి కొంత మొత్తం చొప్పున 30 ఏళ్ల పాటు చెల్లిస్తారు. అలా కాకుండా ఒకేసారి ఈ మొత్తాన్ని పొందాలంటే అతనికి సుమారు 783.3 మిలియన్ డాలర్లుమాత్రమే వస్తాయి.

# రాజ్యాంగపరిధిని అతిక్రమిస్తున్న బెంగాల్ గవర్నర్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధ్వజం

**బెంగాల్, ఆగస్టు 10:** రాష్ట్ర గవర్నర్ ఆనంద్‌బోస్ రాజ్యాంగపరిమితులను సైతం ఉల్లంఘిస్తున్నారనిముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. వర్సిటీల్లో వైస్‌ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించిన ప్రక్రియకు సంబంధించిన ఫైలుపై గవర్నర్ సంతకం చేయకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేసారు. గవర్నర్ కూడా ముఖ్యమంత్రి తరహాలోనే విధులు నిర్వర్తించాలని భావిస్తున్నారని, అలా అయితే ఆనంద్‌బోస్ ఒక రాజకీయ పార్టీని ఏర్పాటుచేసుకుని ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని ఆమె సవాల్‌చేసారు. రాష్ట్రాన్ని పాలించాలన్న భావనే కనుక ఉంటే బిజెపిలో చేరడం మంచిదని ఆమె సలహా ఇచ్చారు. విద్యార్థులకు పిలుపునిచ్చి వారిని అవినీతి, దాడులపట్ల రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. గవర్నర్ పదవి అనేది రాజ్యాంగబద్ధమైనదని, ఆయన పరిధి, విధులు రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారని ఆమె గుర్తుచేసారు. అయితే ప్రస్తుత గవర్నర్ ఆనంద్‌బోస్ తన పరిధిని దాటి వ్యవహరిస్తున్నారని ఆమె విమర్శించారు. కండబలంతో రాష్ట్రాన్ని కొనుగోలు చేయలేరని ఆమె గుర్తుచేసారు. మీరుకనుక ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని భావిస్తే రాజకీయ పార్టీ పెట్టుకోండి లేదా బిజెపి టికెట్‌పై పోటీచేయాలని సూచించారు. వందేళ్లు గడిచినా ఆయన విజయవంతం కాలేరని ఆమె పేర్కొన్నారు. మూడుపేర్లు వైస్‌ఛాన్సలర్‌పదవికిసూచించాల్సి ఉందని, మీకు ధైర్యం ఉంటే మీరు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లుపై సంతకంచేసి ముఖ్యమంత్రి ఛాన్సలర్‌గా వ్యవహరించేందుకు సానుకూలం కావాని ఆమె సూచించారు. బ్రిటిష్‌కాలంలో కేవలం మూడే మూడు యూనివర్సిటీలున్నాయని, ఇపుడు మనకు 44నుంచి 45 యూనివర్సిటీలు వచ్చాయన్నారు. గవర్నర్ స్వయంగా ఈవర్సిటీలన్నింటికీ వైస్‌ఛాన్సలర్లను నియమిస్తారా అని బెనర్జీ ప్రశ్నించారు. ఇటీవలికాలంలో గవర్నర్‌ఆనందబోస్ వివిధయూనివర్సిటీలకు వైస్‌ఛాన్సలర్లుగా పలువురిని ఎంపిక చేయడంపై ఆమె ధ్వజమెత్తారు. ఝూర్‌గ్రామ్ వర్సిటీ ఏర్పాటయిందని, కానీ ఇప్పటివరకూ రిజిస్ట్రారు, వైస్ ఛాన్సలర్లు లేరని ఆమె పేర్కొన్నారు. మేం ఎవరిపేరును పంపించినా వారిని కాదని ఆయన బిజెపి సానుభూతిపరులను నియమిస్తున్నారని, తమ ప్రధాన కార్యదర్శికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలిస్తామని, ఈ కార్యక్రమం అంతా ఉన్నత విద్యాశాఖ పరిధిలోనిదని, రిజిస్ట్రార్‌ను సత్వరమే నియమించాల్సి ఉందని ఆమె సూచించారు. ప్రస్తుత గవర్నర్ బిజెపి కనుసన్నల్లోనే నడుస్తున్నారని ఆవైఖరిని ఎంతమాత్రం సహించబోమని ఆమె వెల్లడించారు. కేరళనుంచి రప్పించి వారిని విసిలుగా నియమిస్తున్నారని, మాస్నేహితులు కూడా కేరళనుంచి వచ్చి ఇక్కడ ఉంటున్నారని, పదేళ్ల బోధనానుభవం ఖచ్చితంగా ఉండాలని, అయితే ఆలియా వర్సిటీకి కేరళకు చెందిన విద్యాశాఖలో ఎలాంటి సంబంధంలేని ఒక ఐపిఎస్‌ను నియమించారని మమతా బెనర్జీ ఆరోపించారు.



# సిఇసి,ఇసి నియామక ప్యానెల్ నుంచి చీఫ్‌జస్టిస్ మినహాయింపు

## కొత్త బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టిన కేంద్రం

**న్యూఢిల్లీ,ఆగస్టు 10:** దేశ అత్యున్నతస్థాయి ఎన్నికల సంఘంలో కమిషనర్ల నియామక ప్రక్రియలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మినహాయించే చట్టాన్ని కేంద్రం తీసుకువచ్చింది. ఈ కొత్త బిల్లుతో ఇపుడు ప్రభుత్వం, న్యాయవ్యవస్థలమధ్య మరింతగా అగాథం పెరిగిపోతుంది.ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సేవల నిబంధనలు, కాలపరిమితికి సంబంధించిన 2023 బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఉన్నతస్థాయి ఎన్నికల సంఘం అధికారులను రాష్ట్రపతి నియమిస్తారని, ఇందుకు సంబంధించి ఒక ప్యానెల్ ఉంటుందని, అందులోప్రధానమంత్రి, ప్రతిపక్షనేత, కేంద్ర కేబినెట్ మంత్రులు మాత్రమే సభ్యులుగా ఉంటారన్నారు. సుప్రీంకోర్టు 2023 మార్చినెలలో ఇచ్చి, తీర్పును నిస్తేజపరిచేవిధంగా ఈ బిల్లు ఉందని న్యాయనిపుణులు చెపుతున్నారు. ఇప్పటివరకూ ప్యానెల్‌లో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు సభ్యులుగా ఉండేవారు. ఒక స్పష్టమైన చట్టం వచ్చేంతవరకూ ఈ తీర్పు అమలులో ఉంటుందని కూడా ఆనాడు సుప్రీంతీర్పులో ప్రస్తావించింది. ఇపుడు ప్రవేశపెట్టిన బిల్లులో సెర్చికమిటీ ఐదుగురి పేర్లను పరిశీలిస్తుందని, ప్రధాని ఆధ్వర్యంలోని ప్యానెల్‌లో కేబినెట్ కార్యదర్శి, మరో ఇద్దరు కేంద్ర కార్యదర్శులు ఉంటారన్నారు. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లకు సంబంధించి అర్హతలు వారు కేంద్ర సర్వీసుల్లో సెక్రటరీ స్థాయిలోపనిచేసి ఉండాలి. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే ఢిల్లీ స్పెషల్‌పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం కూడా ఇదేవిధంగా సుప్రీంకోర్టు రూలింగ్ ఇచ్చింది. 2014లో ఇచ్చిన ఈరూలింగ్‌లో సిబిఐ డైరెక్టర్ నియామకానికి సంబంధించి సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ ప్యానెల్‌లో కొనసాగాలని సూచించింది. ఇపుడు కేంద్రం సుప్రీం చీఫ్‌జస్టిస్‌ను మినహాయిస్తూ తెచ్చిన బిల్లువల్ల మరో వివాదం చెలరేగనున్నది. జడ్జిల నియామకాలనుంచి వివాదాస్పద చట్టాలు ఢిల్లీ సేవల చట్టంవరకూ కేంద్రం, సుప్రీంకోర్టులమధ్య వివాదం నడుస్తూనే ఉంది. రాజ్యాంగానికి ఒక మౌలిక ప్రాథమిక పరిధి ఉందని, ఆ పరిధిని పార్లమెంటు కూడా మార్చడానికి వీలులేదని సుప్రీం న్యాయవ్యవస్థ భావిస్తోంది.

# యుద్ధానికి సిద్ధంకండి.. సైన్యానికి కిమ్ ఆదేశాలు!



**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 10:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ సైన్యాన్ని యుద్ధానికి సిద్ధం చేస్తున్నట్లు ఆ దేశం వెల్లడించింది. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న ఓ కీలక సైనిక జనరల్‌ను తొలగించి ఆయన స్థానంలో కొత్త వ్యక్తిని నియమించినట్లు వెల్లడించింది. అలాగే ఆయుధాల ఉత్పత్తిని పెంచాలని, సైనిక సన్నాహాలను వేగవంతం చేయాలని సూచించినట్లు తెలిపింది. గురువారం జరిగిన సెంట్రల్ మిలిటరీ కమిషన్ సమావేశంలో పాల్గొన్న కిమ్, శత్రువులపై దాడి చేసేందుకు సిద్ధంగా ఉండాలని సైనికాధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రస్తుతం సైనిక జనరల్‌గా ఉన్న పాక్-సు-ఇల్ స్థానంలో కొత్త జనరల్‌గా రి యాంగ్ గిల్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 21 వరకు అమెరికా, దక్షిణ కొరియా చేపట్టబోయే సంయుక్త సైనిక విన్యాసాలపై కిమ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ఆ దేశ మీడియా పేర్కొంది. అమెరికా, దక్షిణ కొరియా సైనిక విన్యాసాలకు ప్రతిగా ఉత్తరకొరియాలో తయారైన కొత్త ఆయుధాలతో యుద్ధ విన్యాసాలు చేపట్టాలని, దళాలను సిద్ధం చేయాలని సైన్యాన్ని ఆదేశించినట్లు తెలిపింది. గత వారం ఆయుధ కర్మాగారాలను సందర్శించిన కిమ్ క్రూజ్ క్షిపణి ఇంజిన్లు, మానవరహిత గగనతల వాహనాల నిర్మాణాలను త్వరితం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే భారీ దాడులకు ఉపయోగించే రాకెట్లను, కొత్తగా అందుబాటులోకి తెచ్చిన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణినీ ఆయన పరిశీలించారు. వాటితోపాటు ఆయుధ కర్మాగారాల్లో రైఫిళ్ల పనితీరును కిమ్ స్వయంగా పరిశీలించిన ఫోటోలను ఆ దేశ మీడియా విడుదల చేసింది. మరోవైపు ఉక్రెయిన్‌పై దాడికి రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాలు, సరఫరాలు చేస్తోందని అమెరికా ఆరోపించింది. ఈ ఆరోపణలను రష్యా, ఉత్తర కొరియాలు కొట్టిపారేశాయి. రష్యాతో ఆయుధ సహకార ఒప్పందాల కోసమే కిమ్ ఆయుధ కర్మాగారాలను సందర్శించారని నిపుణులు చెబుతున్నారు.

# పాకిస్థాన్ పార్లమెంటు రద్దుకు షరీఫ్‌ప్రభుత్వం సిఫారసు

## ఆపద్ధర్మ ప్రభుత్వం ఏర్పాటుకు రాష్ట్రపతి ఆదేశం



**ఇస్లామాబాద్, ఆగస్టు 10:** పాకిస్థాన్‌లో ముదిరిన రాజకీయ సంక్షోభంలో ప్రస్తుత షెహబాజ్‌షరీఫ్‌ప్రభుత్వం పార్లమెంటును రద్దుచేసింది. నేషనల్ అసెంబ్లీగా పిలిచే పార్లమెంట్‌ను రద్దుచేసి ఆపద్ధర్మ ప్రభుత్వ ఏర్పాటుకు కసరత్తులుచేస్తోంది. సార్వత్రిక ఎన్నికలకోసమే ప్రధాని షరీఫ్ పార్లమెటు రద్దుకు సిఫారసుచేసినట్లుప్రకటించారు. అప్పటివరకూ కేర్‌టేకర్ ప్రభుత్వం ఏర్పాటవుతుంది. అయితే వచ్చే ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పోటీచేసేందుకు అర్హత కోల్పోయారు. అయనపై ఐదేళ్లపాటు నిషేధం విదిస్తూ ఎన్నికల సంఘంప్రకటించింది. ఖాన్‌ను అవినీతికి సంబంధించిన కేసులో జైలుకు పంపించిన సంగతి తెలిసిందే. 2022నుంచి ఆయన పదవీచ్యుతి జరిగిన తర్వాత ఆయనపై 141 కేసులు నమోదయ్యాయి. ఇక సార్వత్రిక ఎన్నికలకోసం సిద్ధం అవుతున్న పాక్‌లో రానున్న 90 రోజులలకుగాను తాత్కాలికప్రధానిని నియమించేందుకు పాకిస్థాన్ అధ్యక్షుడు ప్రస్తుత ప్రభుత్వానికి గడువు ఇచ్చారు. అయితే ప్రభుత్వం మాత్రం చ్చే ఏడాదివరకూ ఎన్నికలు జాప్యం జరుగుతాయని చెపుతోంది. పాకిస్థాన్‌ప్రభుత్వం ఎన్నికలు వాయిదాకే ప్రాధాన్యతనిస్తోంది. భద్రత, రాజకీయ సవాళ్లు, ఆర్థిక సంక్షోభం వంటివి ప్రభుత్వాన్ని మరింత నిర్వీర్యంచేసాయని వాదిస్తోంది. పాకిస్థాన్‌లో నెలకొన్న ఈ అనిశ్చితి అగ్రరాజ్యం అమెరికాను అప్రమత్తంచేసింది. పాకిస్థాన్‌లో సత్సంబంధాలున్నాయని, ప్రస్తుత అనిశ్చితి ఎంతమాత్రం ఉపేక్షించకూడదని, రెండుదేశాలమధ్య ఉగ్రవాదంపై పోరాటంలో భావసారూప్యత ఉన్నదని శ్వేతసౌధం అధికారి జాన్‌కిర్బీ పేర్కొన్నారు. కాగా 2018లో ఎక్కువ సీట్లను గెలిచిన పాకిస్థాన్‌తెహ్రీక్ ఇనాస్ఫ్ పార్టీ ఈసారి ఎన్నికల్లో అదృశ్యం అవుతుందని అధికార పార్టీ చెపుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోవైపు మిలిటరీ కూడా తన కార్యాచరణను అమలుసిద్ధం అవుతున్నట్లు సమాచారం. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాతనుంచి పాకిస్థాన్‌లో మూడుసార్లు ఆర్మీతిరుగుబాటుజరిగింది. మరోసారి దేశంపై ఈ తిరుగుబాటుజరిగే ప్రమాదం ఉందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంకోసం జనసేనకు పట్టం కట్టండి



- విశాఖ ప్రజలకు పవన్ కళ్యాణ్ పిలుపు
- వారాహి విజయయాత్ర బహిరంగ సభ
- అధిక సంఖ్యలో పాల్గొన్న జనసమూహం

**విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేనకు పట్టం కట్టాలని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ పిలుపునిచ్చారు. గురువారం విశాఖలోని జగదాంబ జంక్షన్‌లో జరిగిన వారాహి విజయ యాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 3వ విడత కార్యక్రమంలో పాల్గొనడానికి గురువారం విశాఖ వచ్చిన నేపథ్యంలో ఆయనకు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం మధ్యాహ్నం నగరంలోని ఒక ప్రముఖ హోటల్ నందు జనసేన పార్టీలు చేరికల కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సమక్షంలో పార్టీలోకి మాజీ మంత్రి పడాల అరుణ చేరారు. పవన్‌కళ్యాణ్ స్వయంగా ఆయన చేతుల మీదుగా కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తన పార్టీలోకి ఎవరు వచ్చిన ఆహ్వానిస్తూ గౌరవిస్తామని ఆయన తెలిపారు. పవన్‌కళ్యాణ్ వారాహి విజయయాత్ర షెడ్యూల్ ప్రకారం గురువారం సాయం త్రం జగదాంబ జంక్షన్ వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ ముందుగా విశాఖ ప్రజలకు అభివాదం చేశారు అనంతరం ఆయన ప్రసంగించారు. విశాఖపట్నం తనకు ఓనమాలు నేర్పించిందని విశాఖను కొనియాడారు. ముందుగా వైసీపీ నాయకులపై ధ్వజం ఎత్తారు. వైసీపీని విమర్శిస్తున్న నేపథ్యంలో వైసీపీ నాయకులు తన గొంతు నులిపేద్దాం అని ఎదురు చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖ చాలా ప్రశాంత నగరం విశాఖ అని అన్నారు. భూమిని అడ్డగోలుగా దోచుకుంటున్నారు. దౌర్జన్యం చేసే వైసీపీని ఆంధ్ర నుంచి తన్ని తగిలే వరకు ఉత్తరాంధ్ర నుంచి జనసేన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. గత ఎన్నికలలో నేను చెప్పాను వైసీపీకి ఓటు వేయకండి అని చెప్పాను. ఐదు సంవత్సరాలు భరించాల్సి వుంటుందన్నారు. వీళ్ల వర్గం తెలంగాణలో భూములను దోచుకున్నారు. రుషికొండ ఎందుకు వుంది సునామీ, తుఫాన్ వచ్చిన అది అడ్డుగోడగా పనిచేస్తుందని కానీ ఈరోజు దోచేస్తున్నారు. మీరు ఒకసారి జనసేన వైపు చూడండి నావంక చూడండి అని కోరారు. ఇసుక విషయంలో కూడా దౌర్జన్యం చేస్తున్నారు. జనసేన పార్టీకి ప్రజలే అండాదండా అని మీరు పెట్టిన పరీక్షకు ఓడిపోతే మీరు నన్ను గుండెల్లో పెట్టుకున్నారన్నారు. ఏ విషయం అవగాహన లేకుండా మాట్లాడనూ అధ్యయనం చేసి మాట్లాడుతాను. కేంద్రం నుంచి రిపోర్టు తీసుకుంటూను 30 వేల మంది అమ్మాయిలు మిస్ అయ్యారు కానీ 150 మంది ఎక్కువగా విశాఖ నుంచి మాయమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లల భద్రత నాకు చాలా ముఖ్యమైన అని, మహిళలు రాజకీయాలలోకి రావాలని ఆ మూలాలు విశాఖ నుంచి రావాలి అని కోరారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఎక్కువగా తిట్టండి బాగా బలపడతాను అని అన్నారు. నేను ఏమి చెప్పిన అధ్యయనం చేసి మాట్లాడుతాను. పెందుర్తి వాలంటీర్లు గురించి మాట్లాడాను వారంతా నా సోదరులు సోదరీమణులను అని తెలిపారు. వాలంటీరీ వ్యవస్థ అంటే గౌరవ అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీ చేత తప్పులు చేయిస్తున్నారు. వాలంటీర్లు సేకరించిన డాటా ఎక్కడికి వెళుతుందో తెలుసా మీకు హైదరాబాద్‌లో వున్న ఒక సంస్థకు వెళ్తుంది. నేను వ్యవస్థలను బలోపేతం చేయడానికి వున్నాను అని తెలిపారు. ఇక్కడ ఎవరో కూర్చుని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పరిపాలించుకుంటాం అంటే కుదరదు వారి ఆటలు సాగనివ్వను అని తెలిపారు. మీరు ఎలాంటి వ్యక్తిని గద్దినెక్కించారు దోచుకునే వ్యక్తికి మీరు ఓటు వేశారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని దోచుకునే వ్యక్తికి గద్దినెక్కించారు. అనేక హామీలను తుంగలో తొక్కారు, తెలంగాణా నుంచి వారిని తన్నితగిలేశారని వివరించారు. ఏయూను ప్రక్షాలన చేస్తాము అని తెలిపారు. సహజ వనరులు మన ఉమ్మడి సొత్తు ఒక్క జగన్ కోసం ఇవ్వలేదు ఎమ్మెల్యేలు కోసం ఇవ్వలేదు అని అన్నారు. ఇసుక వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నట్టు తనను భవననిర్మాణ వ్యక్తులు కలిశారని తెలిపారు. విశాఖ రుణం తీర్చుకోలేదని తెలిపారు. ఓడిపోయినా విశాఖ ప్రజలు తనను గుండెల్లో పెట్టుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఇంతమంది వుండి ఏమి చేయగలుగుతున్నాము అని ప్రశ్నించారు. జనసేనకు ఓటు వేయండి పవన్ కళ్యాణ్ వంక చూడండి అని తెలిపారు. విశాఖ ఏయూలోని వున్న సమస్యలను ఏకరవు పెట్టారు వీసీని సూటిగా ప్రశ్నించారు. మీ మీద కేంద్రానికి రిపోర్టు చేస్తాను అని హెచ్చరించారు. దీనిని వైఎస్ జగన్ ఏయూను భ్రష్టుపట్టించారు. జగన్ మీద జగన్ ఎమ్మెల్యేల మీద కాంట్రాక్టర్స్‌పై సంబంధిత ఫైల్ కేంద్రం దగ్గర వుందని తెలిపారు విశాఖలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. అమ్మఒడికి విచిత్రమైన అర్థం చెప్పారు. టీచర్స్‌కి జీతాలు ఇవ్వరు, వివిధ ప్రాంతాలలో 125 ఎకరాలు తాకట్టు పెట్టింది ఈ ప్రభుత్వం. రాష్ట్ర ముఖ్యమంత్రిని వ్యాపారవేత్తగా అభివర్ణించారు. డబ్బు పిచ్చి ఎక్కువ అని ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరి వద్ద డబ్బు వుంటే చూడలేని మనస్తత్వం అని తెలిపారు. అనంతరం ప్రజా గాయకుడు గద్దర్‌కి ఘన నివాళులు అర్పించారు.

# జగ్గయ్యపేటలో దేవాదాయశాఖ నియంత్రణలోని 10 మఠం దుకాణాలు సీజ్

**జగ్గయ్యపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట జగ్గయ్యపేట పట్టణంలో దేవాదాయశాఖ నియంత్రణలోని పది మఠం దుకాణాలను ఉభయకృష్ణా జిల్లాల దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కె శాంతి ఆధ్వర్యంలో అధికారులు సీజ్‌చేశారు. గురువారం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్, కార్యనిర్వహణాధికారులతో మెరుపువేగంలో తనిఖీలు చేసేందుకు జగ్గయ్యపేట విచ్చేసిన ఏసి శాంతి శ్రీబ్రహ్మానందస్వామి మఠానికి సంబంధించిన దుకాణాలు నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తూ అప్పటికప్పుడే లీజుదారులను వారి సామాగ్రి సర్దుకునే అవకాశం కూడా ఇవ్వకుండా తాళాలువేసి సీజ్‌చేశారు. దీంతో ఆయా దుకాణాల్లో చేతివృత్తులు, చిరు పరిశ్రమలు నడుపుకునే వారు ఘొల్లుమన్నారు. అనంతరం బలుసుపాడు రోడ్‌లోగల స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఆలయ పరిధిలోని దుకాణాలు, ఆలయ ప్రాంగణంలో శాఖాపరమైన నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. దుకాణాల ద్వారా సమకూరే లీజును దాదాపు దశాబ్దం కాలంగా ప్రభుత్వానికి చెల్లించకుండా ఉన్న పరిస్థితుల గురించి అర్చకులు, ఇఓలను ప్రశ్నించి తెలుసుకున్నారు. ఆలయ ట్రస్టీలుగా కొనసాగిన చౌడవరపు వంశస్తులు ఆలయ నిర్వహణకు సంబంధించిన వివరాలు, లోపాల గురించి ఏసి శాంతికి వెల్లడించారు. అయితే అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలిస్తామని, తమకు అందవచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపేందుకే తాను వచ్చానని తెలిపారు. పట్టణంలోని ధనశైల శ్రీరామాలయం, శ్రీరంగనాయకస్వామి దేవాలయాలను కూడా సందర్శించి జరుగుతున్న పనుల గూర్చి విచారణ చేస్తామన్నారు. కాగా ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఫణికుమార్, పలువురు కార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.



దేవాదాయశాఖ నియంత్రణలోని మఠం దుకాణాలను సీజ్‌చేస్తున్న ఉభయకృష్ణా జిల్లాల దేవాదాయశాఖ సహాయ కమిషనర్ శాంతి, అధికారులు.

# ప్రపంచ బ్యాంకులో ఉద్యోగం సాధించిన తెలుగు అమ్మాయి కిలారు ఇందు





**విజయవాడ, ఆగస్టు10,ప్రభాతవార్తప్రతి నిధి:** మన రాష్ట్రానికి చెందిన కిలారు ఇందు పర్యావరణపై ప్రపంచస్థాయి గుర్తింపును తీసుకుని వచ్చింది.వాతావరణ కాలుష్యం పెరిగిపోతున్న భూతాపాన్ని నియంత్రించడం,మానవ జాతికి మేలు చేయాలన్న ఆకాంక్షతో ఆమె చేపట్టిన పరిశోధనలు,కార్యక్రమాలు వరల్డ్‌బ్యాంక్ దృష్టిని ఆకర్షించాయి.ఆమె ప్రతిభకు మెచ్చి ఏకంగా తమ ప్రధాన కార్యాలయంలోనే ఉద్యోగం చేసే అవకాశం ఇచ్చింది.దక్షిణాసియా విభాగ పర్యవేక్షకురాలిగా ఉద్యోగం కల్పించింది.కిలారు నీలిమ కృష్ణాజిల్లా పెనమలూరు ప్రాంతానికి చెందిన అచ్చమైన తెలుగు యువతి. ఆమె తల్లిదండ్రులు మాధవి, సత్యనారాయణ సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారు,.సత్యనారాయణ గెస్ట్ లెక్కరర్‌గా పనిచేస్తున్నారు.ఆధ్యాత్మిక ప్రసంగాలు,యువతకు స్ఫూర్తి నిచ్చే అంశాలపై మార్గదర్శనం చేస్తారు.చిన్నప్పటి నుంచే సమాజ అభివృద్ధిపై కుమార్తెకు ఉన్న అబిరుచిని గమనించిన సత్యనారాయణ ఆ దిశగా కుమార్తెను ప్రోత్సహించారు.చిన్నతనం నుంచే చదువులో రాణించి ఇందు కంప్యూటరస సైన్స్ ఇంజినీరింగ్ పూర్తి చేసారు.పర్యావరనప పరిరక్షణపై తనకున్న ఆసక్తితో ఎంఎస్‌లో పబ్లిక్ పాలసీ కోర్సును ఎంచుకున్నారు.అమెరికాలోని యూనివర్శిటీ ఆఫ్ విస్కాన్సిన్ మాడిసన్‌లో చేరారు. ఎంఎస్ చదువుతున్నప్పుడే బ్యాటరీ వాహనాల వినియోగం,పర్యావరణానికి అవి చేస్తున్న మేలుపై పరిశోధనలు చేపట్టారు.బ్యాటరీ తయారు చేయడానికి వినియోగించే ముడిసరుకు సేకరణపై అధ్యయనం చేసారు.ఆమె ప్రతిభను చూసి మొదటి సెమిస్టరష్‌లోనే విశ్వవిద్యాలయం రూ.65లక్షల స్కాలర్‌షిప్‌ను ఇచ్చింది.ఈ నేపథ్యంలో ఇందు పర్యావరణ పరిరక్షణలో ప్రపంచ ఖ్యాతిని గాంచిన టీమ్‌స్మీడింగ్ అనే ప్రొఫెసర వద్ద పనిచేస్తూ తన ప్రతిభకు మరింత మెరుగుపెట్టారు.రెండేళ్ళలో పర్యావరణ పరిరక్షణపై 25 పరిశోధనలు సమర్పించారు. యూనివర్శిటీ స్నాతకోత్సవ సభలో తొలి ఫ్లాగ్‌బేరల్ అవకాశాన్ని దక్కించుకున్నారు.ఈ ఘనత సాధించిన తొలి విదేశీ విద్య ఇందు కావడం విశేషం.ఇందు ప్రతిభగాను అవుట్ స్టాండిగ్ స్టూడెంట్,బెస్ట్ స్టూడెంట్ పాంప్లాయ్‌గా గొల్డెన్ బ్రిక్, బెస్ట్ పియోర్ ప్రైజ్ విన్నర్,బెస్టు పేపరు ఇన్ సైన్స్ అండ్ పాలసీ ఇలా .పలు విభాగాలకు ఎంపికయ్యారు.ఆమె పరిశోధనలను మెచ్చిన ప్రపంచ బ్యాంక్ దక్షిణాసియా విభాగ ఎన్విరాన్‌మెంట్ కన్సల్టెంట్‌గా ఉద్యోగమిచ్చింది.జీ4 వీసాతో కొలువు దక్కించుకున్నారు.

# వీగిన 'అవిశ్వాసం'

≫ సభ్యులు సభనుంచి వాకౌట్‌చేసారు. ప్రధాని మోడీ తన ప్రసంగంలోమణిపూర్‌లో అల్లర్లపై చర్చించేందుకు కాదనిప్రతిపక్షాల రాజకీయ లబ్ధికోసమే అవిశ్వాసమని ఎండగట్టారు. అవిశ్వాసం ప్రకటించిన ప్రతిసారి తాము మరింత శక్తివంతం అవుతున్నామని, అవిశ్వాసం మాకు కలిసొస్తుందని చెప్పారు.

**మణిపూర్‌లో శాంతిస్థాపనకు నాది హామీ: ప్రధాని**

మణిపూర్ సోదరసోదరీమణులకు పార్లమెంటు మొత్తం అండగా నిలుస్తుందని, మణిపూర్ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రధాని నరేంద్రమోడీ లోక్‌సభలోప్రకటించారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండ ఇపుడు తగ్గిందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. అవసరమైన ప్రాంతాల్లో మరింత కఠినంగా వ్యవహరించక తప్పదన్నారు. మణిపూర్‌లో సాధారణపరిస్థితిని తీసుకువచ్చేందుకు ఇటు కేంద్రం అటు రాష్ట్రం రెండూ కూడా అవిరళ కృషిచేస్తున్నాయని, త్వరలోనే మణిపూర్‌ప్రజలు శాంతియుత వాతావరణంలో నివసిస్తారని ఆయన భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ రాజకీయాల కారణంగానే మణిపూర్‌లో ఈపరిస్థితి దాపురించిందని, ఆనాడు రామ్‌మనోహార్‌లోహియా సైతం స్వయంగా నాటిప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ ఈశాన్య విధానాలను విమర్శించారని, దీనివల్ల ఈశాన్య రాష్ట్రాల్లో వేర్పాటువాదం ఉద్యమాలుప్రారంభం అవుతాయని ఆనాడే హెచ్చరించారని పేర్కొన్నారు. అవిశ్వాసంపై జరిగిన చర్చలో సుమారు గంటన్నరకుపైగాప్రసంగించిన ప్రధానిమోడీ మణిపూర్‌పై హోంమంత్రి అమిత్‌షా ఇప్పటికే సోదాహరణంగా వివరించారని, ప్రతిపక్షం మాత్రం రాజకీయాలుచేస్తోందనిమండిపడ్డారు. కర్ణాటకలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాతనే ఆపార్టీనాయకులు యుపిఎకు సమాధికట్టేసారని, ఆనాడే తాను సంతాపం ప్రకటించానని, వారు సజీవంగా ఉండేందుకు ఇపుడు ఎన్‌డిఎ మద్దతు కూడా తీసుకున్నారని, అలవాటుప్రకారం ఎన్‌డిఎ పదం తస్కరించి రెండు ఐలనుచేర్చారని, ఒక ఐ వారి అహంకారానికి నిదర్శనం అయితే మరో ఐవారి అస్థిరతకు నిదర్శనమని పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మానంప్రవేశపెట్టిన ఇండియా కూటమికి సభలో సంఖ్యాబలం గురించి కూడా తెలుసని, విపక్ష బలం లేదని గుర్తించినా వారు ప్రవేశపెట్టడం వారికి అలవాటుగా మారిందని అన్నారు.

# లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన కోటపాలెం విఆర్వో శ్రీనివాసరావు

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 10 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం మండలంలో కోటపాలేం గ్రామ రెవెన్యూ అధికారి పి శ్రీనివాసరావు కొత్తపేట (విజయనగరం)లో తన నివాసంలో రూ.20వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా అవినీతి నిరోధకశాఖ అధికారులకు పట్టుబడ్డాడు. గురువారం జరిగిన ఈ సంఘటన రణస్థలం తహసీల్దార్ కార్యాలయంలో కలకలం రేపింది. శ్రీకాకుళం ఏసీబీ డిఎస్పీ బివివిఎస్ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం గొర్లె వరలక్ష్మీ కుటుంబానికి కోటపాలేం గ్రామంలో భూములున్నాయి. ఆభూముల విషయంలో బంధువులతో కోర్టు వివాదాలున్నాయి. ఆభూములకు ఇరుపార్టీలు పట్టాదారు పాసుపుస్తకముల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. విజయనగరంలో నివాసం ఉంటున్న వరలక్ష్మీ తనకు అన్యాయం జరుగుతోందని పట్టాదారు పాసుపుస్తకములు ఇవ్వకుండా బంధువులు అడ్డుపడుతున్నారని ఆమె ఇటీవల స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ ధరఖాస్తు విఆర్వో శ్రీనివాసరావు వద్దకు చేరింది. దింతో ఆయన గొర్లె వరలక్ష్మీని రూ.30వేలు లంచం ఇస్తే స్పందన పిర్యాదుకు సంబంధించి అనుకూలంగా నివేధికను ఇస్తానని, అలాగే పట్టాదారు పాసుపుస్తకములు కూడా ఆమె పేరున ఇస్తానని, లంచం ఇవ్వని పక్షంలో రిపోర్ట్ వ్యతిరేకంగా ఇవ్వడంతో పాటు ఆమె తరుపు బంధువులకు పాసుపుస్తకాలు ఇచేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. చివరికి రూ.20వేలు ఇవ్వాలని విఆర్వో డిమాండ్ ఆమెకు డిమాండ్ చేయడంతో ఆమె ఏసీబీ అధికారులకు పిర్యాదు చేశారు. ఆమె పిర్యాదు మేరకు ఏసీబీ అదికారులు విఆర్వోను తన నివాసంలో రూ.20 వేలు లంచం తీసు కుంటుండగా పట్టుకున్నారు. ఆయ నను అదుపు లోకి తీసుకున్నారు. అనంతరం ఏసీబీ అధికారులు రణస్థలం తహసీల్దార్ కార్యాయంలో కూడా విచారణ చేపట్టారు. ఏసీబీకి చిక్కిన విఆర్వో శ్రీనివాసరావును విశాఖ ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. ఈదాడిలో సిఐలు కె భాస్కరరావు, బి హరి, సిబ్బంది పాల్గొన్నారు.



# 29న నాగార్జునవర్సిటీ స్నాతకోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 10, ప్రభాతవార్త :** వర్సిటీ స్నాతకోత్సవం ఈనెల 29న నిర్వహించనున్నట్లు విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వెల్లడించారు.39,40వ స్నాతకోత్సవాన్ని నిర్వహించేందుకు సంబంధిత ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించార.ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ వర్సిటీ చాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వర్సిటీ స్నాతకోత్సవం నిర్వహించుకునేందుకు తేదిని ఖరారు చేశారని వివరించారు.ఈ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిధిగా నాక్ డైరెక్టర్ ఆచార్య గణేషన్ కన్నాభిరామ్ హాజరుకానున్నారు.వర్సిటీ అందించే గౌరవ డాక్టరేట్ ను పాలగుమ్మి సాయినాథ్ కు అందించనున్నట్లు విసీ తెలిపారు.వర్సిటీ ఇప్పటికే స్నాతకోత్సవానికి సంబంధించి పిహెచ్‌డిలు ఎంఫిల్ డిగ్రీలు,పోస్టు గ్రాడ్యుయేషన్ బంగారు పతకాలు,సర్టిఫికెట్‌లు అందుకునే వారి జాబితాను దాదాపు సిద్ధం చేశారు.స్నాతకోత్సవానికి సంబంధించి వర్సిటీ పలు కమిటీలను నియమించింది.ఈ కమిటీలు ఎప్పటికప్పుడు సమావేశమవుతూ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలని విసి సూచించారు.యూనివర్సిటీకి స్నాతకోత్సవం ఒక పండుగ లాంటిదని ఈ సందర్భంగా ఆయన వివరించారు.అలాగే వర్సిటీలో శుక్రవారం గాన గంధర్వ పద్మ విభూషణ్ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ ఫెర్ఫార్మింగ్ అండ్ ఫైన్ ఆర్ట్స్ కోర్స్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.బాలసుబ్రహ్మణ్యం కాంస్యవిగ్రహాన్ని కూడా ఏర్పాటుచేయనున్నారు.



## చేనేత కళా వైభవ పరిరక్షణ యువత బాధ్యత

- యువజనాభ్యుదయం, క్రీడలశాఖ ముఖ్యకార్యదర్శి వాణిమోహన్

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత హస్త కళా వైభవాన్ని పరిరక్షించు కోవలసి ఉందని,దేశంలో వ్యవసాయం తరువాత అత్యధికంగా ఈ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారని యువజనాభ్యుదయం. క్రీడలు, పురావస్తు శాఖ ముఖ్యకార్యదర్శి, కమీషనర్ డాక్టర్ వాణిమోహన్ అన్నారు. ఇప్పటికే దేశంలో పురాతన కళలు కొన్ని అంతరించి పోయాయని, వారసత్వం సంపదగా చేనేత కళాకారుల, కళా నైపుణ్యానికి అదద్దం పడుతున్న చేనేత ఉత్పత్తులన ప్రోత్సహించాలన్నారు. నగరంలోని పటమట మెరిస్టెలా కాలేజీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న చేనేత వస్త్ర ప్రదన్శన, విక్రయ కేంద్రాన్ని గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ యువతను ఆకర్పించే దిశలో చేనేత ఉత్పత్తులు ఉన్నాయన్నారు.

# కేంద్ర నిధులను దారి మళ్లిస్తున్న జగన్ సర్కార్

- సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- బిజెపి రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి

**తిరుపతిరూరల్, ఆగస్టు10 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పంచాయతీలకు కేటాయించిన రూ.8కోట్ల రుపాయాలను జగన్మోహన్‌రెడ్డి సర్కార్ దారి మళ్ళించిందని బిజెపి రాష్ట్ర కార్యధర్శి విష్ణువర్ధన్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో జగన్ సర్కార్ రాష్ట్రంలో పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆరోపిస్తూ గురువారం తిరుపతి ఆర్డీఓ కార్యాలయ ముందు బిజెపి, జనసేన పార్టీ శ్రేణులు పెద్దఎత్తున అందోళన చేపట్టారు. ఈ అందోళన కార్యక్రమంలో బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్రంలోని పంచాయతీల అభివృద్ధికి కేటాయించిన నిధులను పక్కదారి పట్టించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. స్వయం ప్రతిపత్తి కలిగిన గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా జగన్మోహన్‌రెడ్డి సర్కార్ ఎండగడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. సి.ఎం. జగన్మోహన్‌రెడ్డి పంచాయతీ వ్యవస్థను గాలికొదిలేసి, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలపై పడ్డారన్నారు. ప్రజలకు, రైతులకు సేవలు అందించడంతో పాటు గ్రామ పంచాయతీలను కూడా అభివృద్ధి చేయాలన్నారు. గ్రామ పంచాయతీలకు అన్యాయం చేస్తున్న వైకాపా తీరుకు నిరసనగా బిజెపి, జనసేనలతో కలిసి అందోళన చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 14,15వ ఆర్థిక సంఘం పంచాయతీలకు కేటాయించిన నిధులను ఆయా గ్రామ పంచాయతీ ఖాతాలలో జమ చేసే వరకు విశ్రమించం అన్నారు. ఆర్డీఓ కార్యాలయంపై ముందు రోడ్డుపై భైఠాయించి అందోళన చేపట్టిన బిజెపి, జనసేన పార్టీ శ్రేణులు పోలిసులు అరెస్ట్ చేసారు. కార్యకర్తలను అడ్డు తొలగించి, ట్రాఫిక్‌ను క్లియర్ చేసారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్, అజయ్‌కుమార్, సుబ్రమణ్యం, విశ్వనాథ్, డాక్టర్ శ్రీహరి, కట్టమంచి చంద్రబాబు, జనసేన నాయకులు రాజారెడ్డి, సుభాషిణి, కీర్తన, బాబ్జి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తూరులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు పోటెత్తిన జనసంద్రం

## -కొత్తూరు సభలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై సవాల్ విసిరిన చంద్రబాబు

**శ్రీకాకుళం, ఆగస్టు 10 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండల కేంద్రంలోని నాలుగు రోడ్డు కూడలిలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభకు గురువారం పాతపట్నం నియోజకవర్గం నలుమూలల నుంచి జనం పోటెత్తారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సభను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకుంటూ గతంలో ఎన్నిసార్లు కొత్తూరు వంటి మారుమూల మండలాలన్ని సందరిర్శంచానో అడిగి తెలుసుకున్నారు. వంశధార ప్రాజెక్టు అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందపోయిందంటూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సాగునీటి ప్రాజక్టుల పరిస్థితి దయనీయ స్థితిలో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా ఆగిపోవడానికి పూర్తి బాధ్యత మన సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డే అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాలంలో సాగునీటి ప్రాజెక్టులు కోసం ఐదేళ్లలో ఎంత ఖర్చు పెట్టాం ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా ఎంత ఖర్చు పెట్టిందో సభా ముఖంగా వైకాపా ముఖ్యమంత్రితో జగన్‌రెడ్డితో పాటు మంత్రులకు సవాల్ విసిరారు. అలాగే అన్ని రంగాల్లో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు లేక పక్కదారిపడుతున్నారని గుర్తు చేశారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు పలికిన పనికిమాలిన సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎక్కడ నీ జాబ్ క్యాలెండర్, ఎంత మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చావు, ప్రజలకు ప్రజాక్షేత్రంలో సమాధానం చెప్పాలంటూ సవాళ్లు విసిరారు. ఏం సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు తెచ్చావు, ఎంత మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించావో చెప్పాలంటూ చంద్రబాబు డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు అందించడంలో విఫలం ద్వారా మహిళలకు నైపుణ్య శిక్షణలు అందించడంలో వైఫల్యం అంటూ తీవ్ర స్థాయిలో ఆయన మండిపడ్డారు. నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ, పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరలు పెంచడం అంటూ రాష్ట్ర ప్రజలపై బాదుడే బాదుడు అంటూ ప్రజలను ఉత్తేజపరుస్తూ ఆయన ప్రసంగం సాగడం విశేషం. అయ్యా సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇక చాలు ఈ అవినీతి పాలన ఇక రాష్ట్రంలో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన అంటే ఏమిటో నీకు చూపిస్తామంటూ ముఖ్యమంత్రిపై వ్యంగ్యంగా ఆయన చమత్కరించారు. చంద్రబాబు ప్రసంగం ముఖ్యంగా యువత మహిళల అభివృద్ధే ధ్యేయంగా సాగింది. వైకాపా ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విమర్శలు గుప్పిస్తున్న ప్రతిసారి సభకు హాజరైన జనం చప్పట్లతో హోరెత్తించారు. వీటితో పాటు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమంటూ రాష్ట్రాభివృద్ధి కోసం అన్ని రంగాల అభివృద్ధి తెదేపా పార్టీ చేపట్టనున్న భవిష్యత్తు ప్రణాళిక గురించి ప్రజలకు ఆయన వివరించారు. చంద్రబాబు ఆద్యంతం యువత కేరింతలతో సాగడం శుభపరిణామంగా రాజకీయ విశ్లేషకులు చెబుతుండడం విశేషమనే చెప్పాలి.



# బోళా శంకర్ టిక్కెట్లు పెంపునకుఅనుమతినివ్వని ఎపి ప్రభుత్వం

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** చిరంజీవీ హీరోగా నటించిన బోళాశంకర్ చిత్రం టిక్కెటు ధరలు పెంపుపై ఏపీ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతను ఇచ్చింది.తగిన డాక్యుమెంట్లు సమర్పించినందున టిక్కెట్లు పెంపుకు అనుమతినిచ్చేది లేదని తెల్చిచెప్పింది.ఇందుకు సంబంధించి ఫ్యాక్ట్ చెక్‌ను వెల్లడించింది. ప్రభుత్వ నిబంధనలను అనుసరించే బోళాశంకర్ పెంపుకు అనుమతినివ్వలేదని తెల్చిచెప్పింది,ఇందుకు రాజకీయ కారణాలు లేవని తెలిపింది.బోళాశంకర్ సినిమా టిక్కెట్లు ధరల పెంపుకు సంబంధించి చిత్ర యూనిట్ చేసుకున్న దరఖాస్తు అసంపూర్తిగా ఉందని,మరిన్ని అంశాలపై వివరాలు అందజయాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు ఇప్పటికే ప్రకటించాయి.ఏపీలో 20శాతం చిత్రీకరనప, హీరో,హీరోయిన్ రెమ్యునరేషన్ కాకుండా సినిమా బడ్జెట్ రూ.100 కోట్ల వ్యయం తదితర వివరాలు దరఖాస్తులో జత చేయలేదని,వాటిని ఇవ్వాలని ప్రభుత్వం కోరింది.గురువారం మధ్యాహ్నం దాటిన తరువాత కుడా ఈ విషయంలో చిత్ర యూనిట్ ఇందుకు సంబంధించి తగిన వివరాలు ఇవ్వలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ పరిస్థితుల నేపథ్యంలో చిత్ర నిర్మాణ యూనిట్ ప్రభుత్వం అడిగిన వివరాలను ఇచ్చేందుకు సమాయత్తమైందంటున్నారు.ఇప్పటికే చిత్ర నిర్మాణానికి కథానాయక,నాయిక రెమ్యూనరేషన్ కాకుండా రూ.101కోట్లు వ్యయం అయినట్లు సమాచాం తెలిపామని,ఇతర వివరాలు అందిస్తామని చిత్రయూనిట్ ప్రభుత్వానికి తెలిపింది.లభించిన సమాచారాన్ని అనుసరించి బోళా శంకర్ సినిమా టిక్కెట్లు విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఈ సినిమా ఈ నెల11న విడుదల కానున్నది.

# 2400 కి.మీ మైలురాయి చేరుకున్న 'యువగళం'

## ఎత్తిపోతల పథకానికి శిలాఫలకం - మహాప్రభంజనం ఆనందంగా ఉంది: పాదయాత్రలో నారా లోకేష్

**అమరావతి, ఆగస్టు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** సైకో పాలనపై సమరశంఖం పూరిస్తూ జనగళమే 'యువగళం'గా తాను ప్రారంభించిన చారిత్రాత్మక పాదయాత్ర మహాప్రభంజనమై సాగుతూ పెదకూరపాడు నియోజకవర్గం దొడ్లేరులో 2400 కిలోమీటర్లు మైలురాయిని చేరుకోవటం ఆనందంగా ఉందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఈసందర్భంగా ఎత్తిపోతల పథకానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.. దీంతో పెదకూరపాడు నియోజకవర్గంలో సాగు, మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. అవ్వా,తాతల ఉసురుపోసుకుంటున్న జగన్మోసపురెడ్డి: రాష్ట్రంలో జగన్మోసపురెడ్డి అవ్వా, తాతల ఉసురు పోసుకుంటు న్నారని లోకేష్ విమర్శించారు. దొడ్లేరులో అనసూయమ్మ అనే అవ్వకు పెన్షన్ నిలిపివేశారన్నారు. అధికారంలోకి వచ్చాక పెన్షన్‌ను రూ.3వేలకు పెంచుతానని చెప్పిన జగన్మోసపురెడ్డి ఆ పని చేయక పోగా, రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల మంది వృద్ధుల పెన్షన్లను కోసేశారని అన్నారు. అబద్ధాలు, మోసం, వంచనకు ప్రతిరూపమైన జగన్‌ను సాగనంపేందుకు ఇలాంటి లక్షలాది అవ్వతాతలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని లోకేష్ అన్నారు.



పల్నాడుజిల్లా తెదేపా ముఖ్యనేతలతో నారా లోకేష్

# బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి పాటుపడేది బిజెపియే



గురువారం మహాధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్

- పేదలందరికీ డబుల్ బెడ్‌ఇళ్లు అందజేయాలి
- భూములమ్మి ప్రభుత్వాన్ని నడుపుతున్న కెసిఆర్
- గృహలక్ష్మి పథకం కింద రూ. 5 లక్షలు ఇవ్వాలి
- పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్

**మెదక్ రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడేది బీజేపీ పార్టీయే అని, అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందజేయాలని, గృహలక్ష్మి పథకం కింద 5 లక్షల రూపాయలు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. అర్హులైన నిరు పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని గురువారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో నిర్వహించిన మహాధర్నాలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లికొట్టాల్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్దకు వేలాది మంది కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహా ధర్నాలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల పేదలకు డబుల్‌బెడ్ ఇండ్లు అందించకుండా కేసీఆర్ ప్రభుత్వం కాల యాపన చేస్తుందని, తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం, అర్హులైన పేద లందరికీ ఇళ్లు, నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదాలతో ఎంతో మంది ప్రాణ త్యాగాలతో వచ్చిన తెలంగాణలో గద్దెనెక్కిన కేసీఆర్ హామీలు అన్నింటినీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పుడు భారతదేశానికి ప్రధాన మంత్రి అవుతానని ప్రజలను మభ్య పెడుతూ పలు రాష్ట్రాల్లో రైతులకు ఎక్స్‌గ్రేషియా పేరిట తెలంగాణ ప్రజల డబ్బును పంచిపెడుతున్నారని, అంత ప్రేమే ఉంటే తెలంగాణ రైతాంగానికి ఎరువులు ఉచితంగా ఇవ్వాలన్నారు.

తెలంగాణలో రైతు ఆత్మహత్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, ఈ పదేండ్లలో ఏ సామాజిక వర్గానికి 10 శాతం న్యాయం కూడా జరగలేదని, రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో సంపదకు కొదవ లేదని చెబుతూనే ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకు ఏదో ఒక స్కీం పేరుతో ప్రభుత్వ భూములు అమ్ముతూ అరకొరగా జీతాలు చెల్లిస్తూ కాలం నెట్టుకొస్తున్నారన్నారు. సిద్ధిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోజకవర్గాల్లోనే అభివృద్ధి చూపిస్తూ రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందిందని గప్పాలు కొడుతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కూడా రైతులు ఇంత దీన స్థితిలో లేరన్నారు. 2018లో మొదలుపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం ఇప్పటి వరకు పూర్తి కాలేదన్నారు. పూర్తయిన వాటిలో ప్రజలకు అందజేసింది 10 శాతమే అన్నారు. ఆ నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు శిథిలావస్థకు చేరుతున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ వ్యాప్తంగా 3 లక్షల 50 వేల ఇండ్ల నిర్మాణాలకు సహాయం అందిస్తే, కేసీఆర్ రాష్ట్రంలో 30 వేల ఇండ్లు కూడా పూర్తి చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్ దందా ఏరులై పారుతుందన్నారు. ప్రజలందరూ ఈ విషయాలన్నింటినీ గమనిస్తున్నారని, గత పది నెలల నుండి రేషన్ దుకాణాల్లో కేంద్రం పంపిణీ చేసిన బియ్యమే ప్రజలకు అందుతున్నాయన్నారు. కేసీఆర్ కిట్‌లో 6 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం వాటా ఉన్న కేసీఆర్ కిట్‌పై రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఆసరా పింఛన్లలో 1800 రూపాయలు అందిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కోకాపేట, మోకిల తదితర ప్రాంతాల్లోని భూములను అమ్ముతూ రైతుబంధు, రైతుబీమా ఇస్తున్నారు.

ఈ తొమ్మిదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోని లెక్కలన్నీ శ్వేతపత్రంపై విడుదలచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ మహాధర్నాలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, అధికార ప్రతినిధి నందు జనార్ధన్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్‌తో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిసారు. గురువారం రాజ్యసభలో కేంద్ర మంత్రి కార్యాలయంలో జి.మనోహర్‌రెడ్డితో కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు ఆర్థిక విధానాలపై, ఆదాయ వనరులు పెంచుకోవడం కోసం పూర్తిగా మద్యం అమ్మకాలు, భూముల అమ్మకాలపైనే దృష్టిసారించినట్లు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. స్థానిక సంస్థల అభివృద్ధి కోసం కేంద్ర ఆర్థిక సంఘం అందిస్తున్నటువంటి నిధులను పూర్తిగా పక్కదారి పట్టాయని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకుని వెళ్లారు. స్థానిక సంస్థల అభివృద్ధికై కేంద్ర ఆర్థిక సంగం ద్వారా అందిస్తున్నటువంటి నిధులన్ని పూర్తిగా పక్కదారి పట్టాయని, పంచాయతీల జీతభత్యం కోసం విద్యుత్ బిల్లుల కోసం ట్రాక్టర్ల వాయిదాలు చెల్లించేందుకు దారి మళ్లిస్తున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటున్న విషయాన్ని వివరించారు. ఆవాస్ యోజన, సడక్ యోజన, స్మార్ట్ సిటీ వనరుల నిధులు కదూరా అదేవిధంగా జరుగుతున్న విషయాన్ని తెలియజేశారు. కేంద్ర ప్రయోజిత కార్యక్రమాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా విడుదల చేయక విద్యా, వైద్య, ఉపాధి రంగంలో మునిగిపోతున్నాయని ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ వివరించారు. ఎఫ్‌ఆర్‌బిఎం పెంచుకుంటూ పోతే మరింత దివాలా కోరు పరిస్థితి దాపరించే అవకాశం ఉందని, వారి దృష్టికి తీసుకెళ్లారు. ఖజానా ఖాళీ అవ్వడంతో మద్యం అమ్మకాలని కూడా ముందుస్తుగా అప్లికేషన్, టెండర్లు తీసుకొచ్చి నిధులు సమకూర్చుకోవడం కోసం ప్రభుత్వం జరుగుతున్నాయి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో సిరాస్తులు తగ్గిపోతున్నాయని, తెలంగాణ ప్రజలు, ఉద్యోగులు విద్యార్థులకు ఇది అర్థమైందని ఆర్థిక పరిస్థితి గాడిలో పెట్టడం కోసం ఆర్థికపరమైన సమీక్ష నిర్వహించాలని కేంద్ర మంత్రిని కోరారు. ప్రభుత్వ శాఖల పరమైన సమీక్షలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ఇవి కొనసాగుతాయని కేంద్రమంత్రి తెలిపారన్నారు.

## దమ్ముంటే కెసిఆర్ నిజామాబాద్ నుంచి పోటీ చేయాలి: ఎంపి అరవింద్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మంత్రి కెటిఆర్‌కు దమ్ముంటే వచ్చే లోకసభ ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ని నిజామాబాద్ నుంచి పోటీ చేయించాలని ఎంపి ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు. ఎవరికి ఎన్నిక ఓట్లు వస్తాయో తెలుస్తుందన్నారు. గురువారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రి కెటిఆర్ అర్హత కెసిఆర్ కొడుకు మాత్రమే అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతే కనీసం కుటుంబంలో గౌరవం కూడా ఆయనకు దక్కదన్నారు. ఆయన దగ్గర తాను సంస్కారం నేర్చుకోవాలా అంటూ ప్రశ్నించారు. అడ్డిమారిగుడ్డి దెబ్బల గెలిచింది కెటిఆర్ అని తాను కాదన్నారు. కెటిఆర్ నిజమాబాద్‌లో మోసపూరిత వాగ్దానాలు చేశాడన్నారు. నిన్న నీ సభకు రాలేదని నన్ను అడుగుతున్నారని, కానీ ఎమ్మెల్సీ కవిత ఎందుకు రాలేదో కెటిఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ ముఖం చూడటం ఇష్టం లేకనే కవిత రాలేదన్నారు. కవిత ముఖం చూడలేకనే ఆమెను ఇందరూ ప్రజలు తిప్పికొట్టారన్నారు. పార్లమెంటులో విప్ జారీ చేయడం వల్లనే నిన్నటి కెటిఆర్ సభకు వెళ్లలేదన్నారు. గృహలక్ష్మి పథకం కింద రూ.12వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి ఒక్క రూపాయి ఖర్చు లేదన్నారు. కెటిఆర్ ఇంటికి వెళ్లేందుకు సిద్దంగా ఉన్నానని, 2022-23 బడ్జెట్‌పై చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. మద్యం టెండర్లకు 15 రోజుల సమయం ఇచ్చారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి మాత్రమే మూడు రోజుల సమయం ఇస్తారా అంటూ ప్రశ్నించారు. కెటిఆర్ నాస్తికుడు ఆయన హిందువులను అంటే మేము పడా అంటూ ప్రశ్నించారు. బిజెపి అంటే బ్రిటీష్ పార్టీ అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడటం దారుణం అన్నారు. అసలు బ్రిటీష్ వాళ్లు పెట్టిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. రేవంత్ ఏం మాట్లాడినా నిర్ణయించేదే వాళ్లు అన్నారు.

## ఎల్ఐసి త్రైమాసిక లాభం రూ.9543.71 కోట్లు

**హైదరాబాద్, ఆగస్టు 10,ప్రభాతవార్త :** జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) జూన్ 30తో ముగిసిన త్రైమాసిక సంవత్సరంలో పన్ను చెల్లింపుల తరువాత రూ.9543.71 కోట్ల లాభం ఆర్జించింది ఎల్ఐసి చైర్మన్ సిద్దార్థ మొహంతి తెలిపారు . బోర్డు మీటింగ్‌ల ఇది రూ.7491.53 కోట్ల నికర పన్నుకు సంబందించిది. అందుబాటులో వున్న వాటాఖాతాదారుల సాల్వేన్సీ మార్జినపై అక్రెషన్ నాన్‌పార్‌ఫండ్ నుంచ బదిలీ చేయబడినది.2022 జూన్30తో ముగిసిన త్రైమాసికంలో పన్ను చెల్లింపు తరువాత లాభం 682.88 రూపాయల కోట్లు. ఇందులో నికర పన్ను రూ.4148.77 కోట్లువుంది.ఈ మొత్తంలో సాల్వెన్సీ మార్జిన్‌లో చేర్చబడలేదు. 202 సెప్టెంబర్ 30లో నాన్ పార్ ఫండ్ నుంచి షేర్‌హోల్డర్ల ఖాతాకు రూ.4831.65 కోట్లు లాభం కలిగింది. లైఫ్ ఇన్సూరెన్సూ కార్పొరేషన్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఆమోదింతచి దాని ప్రకారం 2022తో పోల్చితే 65.42శాతం లాభం లభించింది. ప్రీమియం ఆదాయం రూ.98363కోట్లు వచ్చినాయి. ఇందులో కొత్తగా చేరినవారితో ప్రిమియం ఆదాయం రూ.10462 కోట్లు ఎల్ ఐసికి ఆదాయం లభించింది.

వ్యక్తిగత రిన్యూవల్ ఆదాయ ప్రిమియం 52311 కోట్లు సంపాదించింది. గ్రూప్ బిజినెన్ రూ. 35590ఆదాయం లభించింది. 2023 నాటికి రూ 62773 కోటకు ఆదాయం పెరిగింది,గత ఏడాది రూ. 60007 కోట్లు మాత్రమే వుంది.వార్షిక ప్రిమియం మొత్తం రూ.9532కోట్ల రూపాయలు ఉంది. ఎల్ఐసి చైర్మన్ సిద్దార్థ మొహంతి మాట్లాడుతూ 2047 నాటికి అందంరికి బీమా ప్రయోజకం కలిగించి జీవనోపాధులు కలిపిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీకి మహిళలంటే చిన్నచూపు ఎందుకు?

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** పార్లమెంటులో కాంగ్రెస్ఎంపి రాహుల్‌గాంధీ వ్యవహరించిన తీరు బాగా లేదని బిజెపి జాతీయ ఉపాధ్య క్షురాలు డికె అరుణ మండి పడ్డారు. మహిళల పట్ల చిన్నచూపుకు ఇది నిదర్శనం అన్నారు. రాహుల్‌గాంధీ వ్యవహా రించిన తీరుపై ఒక ప్రకటనలో మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటి పార్లమెంటులో రాహుల్ గాంధీ అసభ్య సంజ్ఞలతో మహిళా పార్లమెంటు సభ్యుల పట్ల చిల్లరగా ప్రవర్తించడం అతని సంస్కారానికి నిదర్శనం అన్నారు. రాహుల్‌గాంధీ వ్యవహారం చూసి సభ్య సమాజం తలదించుకుంటుందన్నారు. రాహుల్‌గాంధీ వ్యవహారం గురించి కాంగ్రెస్ నాయకులు సిగ్గు లేకుండా సమర్థించుకోవడం, మహిళల పట్ల ఆ పార్టీ విదానాలకు నిదర్శనం అన్నారు. పార్లమెంటులో ఇష్టం వచ్చినట్లుగా ఆరోపణలు చేయడం, సంస్కారం లేకుండా ప్రవర్తించడం రాహుల్‌గాంధీకి అలవాటుగా మారిందన్నారు. వెంటనే రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ, దేశ ప్రజలకు, మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మంత్రి హరీశ్‌రావు హామీతో రవాణా వాహనాల బంద్ తాత్కాలిక వాయిదా

**హైదరాబాద్(సైఫాబాద్), ఆగస్టు 10, ప్రభాతవార్త:** రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కారిస్తామని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు హామీ ఇవ్వడంతో 10వ తేదీ అర్ధరాత్రి నుంచి నిర్వహించ తలపెట్టిన రవాణా రంగ వాహనాల బంద్‌ను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని తెలంగాణ రవాణా రంగ కార్మికుల ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) ప్రకటించింది. ఈ మేరకు గురువారం నాడిక్కడ జెఎసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఎసి కన్వీనర్ ఎస్.దయానంద్, కో-కన్వీనర్ రుద్రాక్ష మల్లేష్ తదితరులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని ఈ నెల 5వ తేదీన అసెంబ్లీ ముట్టడి, 8వ తేదీన రవాణా శాఖ కార్యాలయం ముట్టడి చేపట్టామని అయినప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రవాణా రంగ వాహనాల బంద్‌ను ప్రకటించడం జరిగిందన్నారు. బంద్‌కు పిలుపు నిచ్చిన నేపద్యంలో రాష్ట్ర మంత్రి హరీష్‌రావు శుక్రవారం జెఎసి నాయకులతో చర్చలు జరిపారని తమ సమస్యలపై సిఎం కెసిఆర్‌తో 15 రోజుల్లోగా చర్చించి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారని, దీంతో ప్రస్తుతానికి బంద్‌ను వాయిదా వేయడం జరిగిందన్నారు. 15 రోజుల్లోగా తమ సమస్యలను పరిష్కారించకపోతే తిరిగి బంద్ చేపడతామని వారు హెచ్చరించారు. మంత్రిని కలిసిన వారిలో రామకృష్ణారెడ్డి, సంపత్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, శివకుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి హరీశ్‌రావుతో చర్చలు జరుపుతున్న జెఎసి నాయకులు

## తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వేద పాఠశాలల, పండితుల దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వేద పాఠశాలలకు ఇచ్చే గ్రాంటు, వేద పండితులకు నెలవారీ గౌరవ భృతికి సంబంధించి ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఈ నెల 17 గురువారం నుండి వీటికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వార్షిక గ్రాంటు గానీ, గౌరవ భృతికి గాని అర్హులైన బ్రాహ్మణులు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్:// బ్రాహ్మిణ్‌పరిషత్.తెలంగాణ.జీఓవి.ఇన్ ను సందర్శించి అందులో పేర్కొన్న మార్గదర్శకాలను క్షుణ్ణంగా చదివి సంబంధిత పోర్టల్ తెరిచి సరైన యోగ్యతా, ధృవపత్రాలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వేద పాఠశాలల నిర్వాహకులు, 60ఏళ్ల వయస్సు పైబడిన వేద, శాస్త్ర పండితులు సరైన ధృవ, యోగ్యతాపత్రాలను జతచేసి ఈ అవ కాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జనగణన కులాల లెక్కలు తేల్చండి

### పదోన్నతుల్లో ఒబిసిలకు ప్రత్యేక రిజర్వేషన్

### పిసిసి మాజీ అధ్యక్షుడు వి. హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** దేశంలోని వెనుకబడిన కులాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కులాల వారిగా జనగణన చేపట్టాలని అపుడే వారి జనభా నిష్పత్తికి అనుగుణంగా ప్రణాళికలు తయారించవచ్చని మాజి పిసిసి అధ్యక్షుడు, మాజీఎంపి విహనుమంతరావు అన్నారు. గురువారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ఒబిసి ఆల్ ఇండియా ఎంప్లాయిస్ ఫెడరేషన్ చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఎంత గొప్పగా వున్న చిన్న కులాల వారికి సాంఘికంగా సమానత్వం ఇంకా రాలేదని క్రిమిలేయర్ మొత్తానికే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. పబ్లిక్ రంగ సంస్థలు ప్రైవేటు చేయడం మానివేయలని ఆయన డిమండ్ చేశారు.

ఒబిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వశాఖ పెట్టాలని ఒబిసిలకు ప్రమోషన్‌లలో కూడా రిజంర్వేషన్ కలిపించాలని, 50శాతం రిజర్వేషన్ గరిష్టపరిమితి ఎత్తివేయలని మండల్ కమీషన్ రికమండేషన్ ప్రకారం వెనుకబడిన తరగతులకు న్యాయం కలిపించాలని ఆయన కోరారు. ఒబిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ధర్నాలో మాజీ ఎంపిఆనంద్‌భాస్కర్, ఆల్‌ఇండియా ఫెడరేషన్ బ్యాకవర్డ్ క్లాస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ కరుణానిధి టిపిసిసి వైస్ ప్రసిడెంట్ జగదీశ్వర్‌రావు, లాల్‌కృష్ణ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




గద్దర్, జహిర్‌అలీఖాన్ సంతాప సభలో పాల్గొన్న నేతలు

## బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

### ఆల్ ఇండియా ఒబిసి ఉద్యోగుల ధర్నాలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** కేంద్రం-రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలల్లో బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రం ఖాళీగా ఉన్న 16లక్ష ఉద్యోగాలు భర్తీ చేయాలని పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఆల్‌ఇండియా ఒబిసి ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. దీనికి ఎంపి.ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపిలు విహెచ్, రాపోలు ఆనందభాస్కర్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజ్వేషన్లు పెట్టడానికి, చట్టబద్ధమైన, రాజ్యాంగ పరమైన అవరోధాలు అడ్డంకులు ఏమీ లేవన్నారు. గతంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేపోవడం, చిత్తశుద్ధి వ్యతిరే ఖ వైఖరి అవలంభించడం మూలంగానే ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఆగాయన్నారు. రాజ్యాంగబద్ధమైన మండల్ కమిషన్ సైతం బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసిందని .. ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ,ఎస్టీ రిజర్వే షన్లు పెట్టాలని తీర్పు చెప్పిందన్నారు. ఇలా అన్ని వైపుల నుంచి రిజర్వేషన్లు పెట్టాలని సిపార్సులు ఉన్నా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని విమర్శించారు. దీనిపై అన్ని పార్టీలతో తాము చర్చిస్తున్నామని పార్లమెంట్‌లో బిల్లుపెట్టి ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు తాము ఉద్యమిస్తామని ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కరుణానిధి, దానకర్ణాచారి, లాల్‌కృష్ణ, ప్రసాద్, మల్లేశం, క్రి వేణుమాధవ్, అనంతయ్య, భూమన్నయాదవ్, పాండు, శ్రీనివాస్‌గౌడ్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్, కెటిఆర్ 'కరోనా'గా మారితే రేవంత్ వ్యాక్సిన్ అయ్యారు

### జిహెచ్‌ఎంసి ఫ్లోర్ లీడర్



**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రాష్ట్రానికి కెసిఆర్, కెటిఆర్ కరోనా లా మారితే రేవంత్‌రెడ్డి వాక్సిన్ అయ్యారని జిహెచ్‌ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ దుయ్యబట్టారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ట్విట్టర్ మంత్రి కెటిఆర్ స్పందన ఖండిస్తున్నామని అన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే దర్గాదగ్గర మీరు అడుక్కొనేవారని ఆయన అన్నారు. కెటిఆర్ నువ్వు రాజకీయాల్లో మాకంటే జూనియర్ వి, కాళేశ్వరం కట్టి కోట్లు దోచుకున్నారు. మమ్మల్ని కరెంటు గెలిపిస్తుందని చెబుతున్న కెసిఆర్ ఆనాడు చంద్రబాబుతో ఎలా కరెంటు ఇవ్వొచ్చో ఎందుకు చెప్పలేదని ఆయన నిందించారు.

## ప్రపంచానికి జానపదాన్ని అందించిన గొప్ప నేత గద్దర్

**హైదరాబాద్(సైఫాబాద్), ఆగస్టు 10, ప్రభాతవార్త:** ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రపంచానికి జానపదాన్ని అందించిన మహాగొప్ప నేత అని పలువురు వక్తలు కొనియాడారు. గద్దర్ జీవించి లేకపోయినప్పటికి ఆయన రచనలు, సాహిత్యం, ఆట పాటలు ప్రజల హృదయాలలో చెరని ముద్రగా నిలిచిపోతాయని కొనియాడారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సూర్యలోక్ కాంప్లెక్స్‌లోని పిఇటి హాల్‌లో జరిగిన గద్దర్, సీనియర్ జర్నలిస్టు జహిర్ ఆలీ ఖాన్‌ల సంతాపసభలో దళిత సేన జాతీయ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు జె.బి.రాజు, ఆర్‌పిఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బి.మహేష్‌బాబు, ఎస్‌టిఆర్‌ఎస్ అధ్యక్షుడు పోకల కిరణ్‌కుమార్, ఎస్‌జెఎస్ ప్రచారకులు మహ్మద్ ఇక్బాల్, బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్, మైనార్టీ, ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్ గోల్లపల్లి దయానందరావు పీపుల్స్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ సి.హెచ్.బాలకృష్ణ తదితరులు ప్రసంగించారు. గద్దర్ అంతిమ యాత్రలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జహిర్‌ఆలీఖాన్ పాల్గొని ప్రాణాలను కోల్పోవడం దురదృష్టకరమన్నారు. హైదరాబాద్ నగరంలో గద్దర్ స్మారక చిహ్నం ప్రాజెక్టును పది ఎకరాల్లో చేపట్టాలని, ఆయన విగ్రహాన్ని నెలకోల్పాలని, జానపద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి ఆయన పేరు పెట్టాలని, గద్దర్ పేరుమీద జానపద కళాకారులకు ప్రతి ఏడాది అవార్డులను ప్రదానం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.బి.శ్రీధర్, సుజీ ఓగిరాల తదితరుల పాల్గొన్నారు.

## ప్రభుత్వంలో ఆర్టీసి విలీనం.. ఉద్యోగులకు ఎన్నో ప్రయోజనాలు

### సమగ్ర అధ్యయనం కోసం ఎపికి టిఎస్ఆర్టీసి టిఎంయు బృందం



ఎపిఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావును కలిసిన ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎఆర్.రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్ కమలాకర్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలుగు తాయని ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏఆర్.రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్‌గౌడ్ వెల్లడించారు. ఇందులో భాగంగా విలీనం లాభ నష్టాలపై ఎపిలో అధ్యయనం చేసేందుకు టిఎస్ఆర్‌టిసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు అక్కడి ఆర్టీసి హౌజ్‌లో ఆ సంస్థ ఎండి ద్వారకా తిరుమలరావు, ఈడీలలను కలిసి విలీనం విధివిధానాలపై సమాచారం సేకరించిన అనంతరం విలలీనం వల్ల ఆర్టీసి ఉద్యోగులకు సంబంధించి ఉత్పన్న మైన సమస్యలు ఏమైనా ఉన్నాయా అన్న విషయాలపై ఏపిజేఏసీ లమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్, ఎపిపిటిడి(ఆర్టీసి) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వలిశెట్టి దామోదర్‌రావులతో చర్చించారు. ఈ సందర్భంగా టిఎంయు రాష్ట్ర నాయ కులు బొప్పరాజు దామోదర్ రావు లను సత్కరించారు. అనంతరం ఆర్టీసి ఎండిని కలిశారు. ఉద్యోగులకు ఎపిలో హెల్త్‌స్కీం వల్ల ఉన్న ఇబ్బం దులపైన, ఆర్టీసి హాస్పిటల్ ద్వారా పాతపద్ధతిలో జరిగిన ట్రీట్‌మెంట్ పైన వివరాలు సేకరిం చారు. అనం తరం ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో దామోదర్‌రావుతో పాటు కోశాధికారి ఎండి సిద్దిక్, ఎం.శంకరావు తదితర ఈయు బృందంతో కలిసి విలీన సమయంలో తీసుకున్న చర్యలపై, అనంతరం వచ్చిన సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపైన, యూనియన్ నిర్మాణంలో తీసుకున్న మార్పులపైన యూనియన్ రిజిస్ట్రేషన్ మార్చుకున్న విధానంపై చర్చించారు. పూర్తి వివరాలు అధ్యయనం చేసి సమగ్రమైన నివేదికను తయారు చేసి ఆర్టీసి యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఇస్తామని థామస్‌రెడ్డి వివరించారు.

## నిరుద్యోగులకు 'అగ్నిపరీక్ష'

### ట్విట్టర్‌లో టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలంగాణ పాలకులు గత తొమ్మిదేళ్ళుగా ఉద్యోగాల నియమాకం చేపట్టకుండా ఎన్నికల ముందు ఓట్లు సీట్లే లక్ష్యంగా నిరుద్యోగులకు అగ్ని పరీక్ష పెడుతున్నారని ట్వీట్టర్‌లో ఎక్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గ్రూప్-2 పరీక్షల వాయిదాకు లక్షలాది మంది చేస్తొన్నడిమాండ్‌పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.తొమ్మిదేళ్ళు నీరోలా నిరుద్యోగుల డిమాండ్‌ను పెడచెవినపెట్టి ఇపుడు హడావిడి చేయడం నీ స్వార్థరాజకీయాలకు యువతను బలిచేయకని సలహా ఇచ్చారు. గ్రూప్ -2పరీక్షకు ఆగస్టు29,30 తేదిలను ఖరారు చేశారు. కానీ ఆగస్టు1 నుంచి 23 వరకు గురుకుల బోర్డుకు సంబంధించిన పరీక్ష తేదిలు ఉన్నాయని అభ్యర్థులు గ్రూప్ -2 వాయిదా కోరుతున్నారు. వీటి సెలబస్ కూడా వేరువేరుగా వుండటంతో ప్రిపరేషన్ ఇబ్బందిగా మారింది. గ్రూప్-2లో ఆర్థికశాస్త్రం సిలబస్ గతం కంటే 70శాతం ఎక్కువ చేశారు. గ్రూప్ -2 పరీక్షను మూడు నెలలు వాయిదా వేయాలని మానవత దృక్పథంతో నిరు ద్యోగుల సమస్య అర్థం చేసుకొని వెసులుబాటు కలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# 'జైలర్' యునానిమస్ బ్లాక్‌బస్టర్

## -సక్సెస్ మీట్‌లో నిర్మాత దిల్‌రాజు, సునీల్ నారంగ్

సూపర్‌స్టార్ రజనీకాంత్ తాజా చిత్రం జైలర్.. నెల్సన్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈచిత్రాన్ని తెలుగులో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి., శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ గ్రాండ్‌గా విడుదల చేశాయి.. ఆగస్టు 10న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అలరించి బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.



ఈసందర్భంగా మేకర్స్ సక్సెస్‌మీట్ నిర్వహించారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, జైలర్ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాలోల మేం ఏషియన్ మల్టీప్లెక్స్ కలిసి విడుదల చేయటం జరిగిందన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు. థియేటర్ల నుంచి వస్తున్న స్పందన చూసి ఆంధ్రాలో చాలా సెంటర్లలో మాట్నీ నుంచి అదనంగా థియేటర్లు యాడ్ అవుతున్నాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యునానిమస్‌గా బ్లాక్‌బస్టర్ టాక్ వచ్చిందన్నారు. నిర్మాత సునీల్ నారంగ్ మాట్లాడుతూ, ఈచిత్రం రైట్స్‌ను ఇచ్చిన సన్‌పిక్చర్స్, కళానిధి మారన్ గారికి ధన్యవాదాలు అన్నారు. జైలర్ చాలా పెద్ద హిట్ అయ్యిందన్నారు. సన్‌పిక్చర్స్‌కు మరోసారి కృతజ్ఞతలు అని తెలిపారు. భవిష్యత్తులో కూడ వారితో కలిసి పనిచేయాలని కోరుకుంటున్నామని అన్నారు. ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని తెలిపారు.

# సిద్ధు జొన్నలగడ్డ కొత్తచిత్రం ప్రారంభం

డీజే టిల్లు వంటి బ్లాక్‌బస్టర్‌తో తనదైన గుర్తింపు సంపాదించుకున్న వెర్సటైల్ హీరో సిద్దు జొన్నలగడ్డ హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ, ఎస్‌వీసీసీ బ్యానర్‌పై రూపొందుతున్న 37వ చిత్రం గురువారం లాంఛనంగా ప్రారంభమైంది.. బాపినీడు.బి. సమర్పణలో బొమ్మరిల్లు భాస్కర్ దర్శకుడిగా ఈసినిమాను సీనియర్ నిర్మాత బివిఎస్‌ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు కెమెరా



స్విచ్చాన్ చేశారు. ఈ కార్యక్రమానికి మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, యూవీ క్రియేషన్స్ వంశీ దామోదరప్రసాద్, నందినీరెడ్డి, రాధామోహన్, కార్తీకర్ వర్మ, సుబ్బు, నిర్మాత రవీందర్‌రెడ్డి, కోన వెంకట్, నీరజ కోన తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా నిర్మాత బివిఎస్‌ఎన్‌ప్రసాద్ మాట్లాడారు.. భాస్కర్ డైరెక్షన్‌లో సిద్ధ జొన్నలగడ్డతో మా బ్యానర్‌తో సినిమా చేయటం ఎంతో హ్యాపీగా ఉందన్నారు. అన్నివర్గాలప్రేక్షకులను మెప్పించేలా సినిమా ఉంటుందన్నారు. హీరోయిన్ సహా ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.




# 'గాండీవధారి అర్జున'లో మంచి యాక్షన్, ఎమోషన్స్

మెగాప్రిన్స్ వరుణతేజ్ హీరోగా నటిస్తున్న యాక్షన్ ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'.. స్టైలిష్ మేకర్ ప్రవీణ్‌సత్తారు దర్శ కత్వం వహిస్తున్నారు. సాక్షి వైద్య హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 25న భారీరేంజ్‌లో విడుదల చేస్తున్నారు.. గురువారం ఈసినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు..వరుణ్‌తేజ్ మాట్లాడుతూ, గాండీవ దారి అర్జున ట్రైలర్ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. ప్రవీణ్ సత్తారు ఫోన్‌చేసి కథ చెప్పినపుడు బాగా నచ్చేసిందనానరు.

### ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో 'మెగాప్రిన్స్' వరుణ్‌తేజ్



2023లో జరిగిన ఓ ప్రాబ్లమ్ గురించి సినిమా తీస్తున్నపుడు ఓ నటుడిగా అలాంటి సినిమా చేయటం నా బాధ్యతగా అన్పించిందన్నారు. అందుకే ఈ కథను ఓకే చేశానని అన్నారు. సినిమా ట్రైలర్ చూసి యాక్షన్ మాత్రమే ఉంటుందని అనుకోవద్దని, దానికి మించి సినిమాలో చాలానే ఉన్నాయన్నారు.. మంచి ఎమోషన్స్ ఉంటాయన్నారు. దేశానికి వచ్చే సవస్య ఏంటనేది చూపించామని అన్నారు. ఆగస్టు 25న ఈచిత్రం థియేటర్లలో రిలీజ్ అవుతుందని అన్నారు. సినిమా అందరికీ నచ్చేలా ఉంటుం దన్నారు. ఎక్కువ భాగం విదేశాల్లో షూటింగ్ చేశామని, కథ డిమాండ్ మేరకు అలా చేయాల్సి వచ్చిందన్నారు. పూర్తిభిన్నమైన కథతో చేస్తున్న సినిమా అన్నారు. నిర్మాత ప్రసాద్ మాట్లా డుతూ, ఈసినిమాలో మంచి సోషల్ మెసేజ్ ఉంటుందన్నారు. యూరప్, అమెరికాలో షూటింగ్ చేశామన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. ప్రేక్షకులందరికీ నచ్చుతుందని అన్నారు. వరుణ్‌తేజ్‌తో మేం చేసిన తొలి సినిమా తొలిప్రేమ మంచి హిట్ అయ్యిందని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు ప్రవీణ్ సత్తారు, నటుడు నరైన్, హీరోయిన్ సాక్షి వైద్య, ఆర్ట్ డైరెక్టర్ కామేష్ తదితరులు మాట్లాడారు.





న్యూ ఫొటోషూట్ ప్రియాప్రకాష్ వారియర్

# గోపీచంద్‌తో 'భీమా' భామలు వీరే!

టాలీవుడ్ హీరో గోపీచంద్, కన్నడ దర్శకుడు ఎ.హర్షతో యాక్షన్‌డ్రామా 'భీమా' కోసం చేతు లు కలిపారు. ముఖ్యమైన చిత్రీకరణ దశను పూర్తిచేసిన తర్వాత ఈచిత్రం మళ్లీప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ప్రముఖ బ్యానర్ శ్రీసత్య సాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ఈ చిత్రాన్నినప్రతి ష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా ఇదివరకే ఈచిత్రం టైటిల్ లుక్‌ను విడుదల చేశారు. గోపీచంద్ పోలీస్‌గా రగ్గడ్ లుక్‌లో కన్పించారు. తాజాగా మేకర్స్ గురువారం హీరోయిన్స్‌ను అనౌన్స్ చేశారు. గోపీచంద్‌కు జోడీగా ప్రియ భవానీశంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సినిమాలో హీరోయిన్స్ ఇద్దరికీ సమానమైన ప్రాధాన్యత ఉంటుంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈసినిమా





షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. కుటుంబ భావోద్వేగ్గఆలు, ఇతర అంశాలతో కూడిన భారీయాక్షన్ ఎంటర్‌టైనర్‌గా భీమా రూపొందు తున్న ఈచిత్రంలో అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. కాగా బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

# 'మిస్టర్ ప్రెగ్నెంట్' నైజాం హక్కులు మైత్రీ మూవీస్‌కు

సోహైల్ రియన్, రూపా కొడనాయర్ జంటగా నటిస్తున్న మిస్టర్ ప్రెగ్నెంట్ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనె 18న రిలీజ్‌కు రెడీ అవు తోంది. ప్రముఖ పంపిణీ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈసినిమా నైజాంలో విడుదల కాబోతోంది. ఈసినిమా నైజాం హక్కులను మంచి రేట్‌కు మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సొంతం చేసుకుంది. ఇలాంటి ఫేమస్ సంస్థ ద్వారా తమ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుండటం మిస్టర్ ప్రెగ్నెంట్ టీమ్‌లో సంతోషాన్ని కల్గిస్తోంది.. మైక్ మూవీస్ బ్యానర్‌లో అప్పిరెడ్డి, రవీందర్‌రెడ్డి సజ్జల, వెంకట్ అన్నపరెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రాన్నినూతన దర్శకుడు శ్రీనివాస్ వింజనం పాటి రూపొందిస్తున్నారు. ఇటీవల కింగ్ నాగార్జున చేతులమీదుగా రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వస్తోంది.. పర్ఫెక్ట్ రిలీజ్‌తో అన్ని సెంటర్స్ ఆడియెన్స్‌కు రీచ్ కాబోతోందీ చిత్రం.



# 'సీతా కళ్యాణ వైభోగమే'

సుమన్, గరీమ చౌహాన్ హీరో హీరోయన్లుగా పరిచయం అవుతున్న సినిమా సీతా కళ్యాణ వైభోగమే.. డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు క్లాప్ ఇచ్చిన ఈసినిమాను భారీ యాక్షన్ ఎపిసోడ్స్‌తోపాటు మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ తో తెరకెక్కిస్తున్నారు. టైటిల్‌లో పాజిటివ్ వైబ్రేషన్స్ ఉన్నాయి.. ఇటీవలే గోవాలో ప్రముఖ కొరియోగ్రాఫర్ భాను మాస్టర్ నేతృత్వంలో దాదాపు 250 మంది డ్యాన్సరలతో ఒక పాటనుచిత్రీకరించారు. చక్కటి ఫ్యామిలీ ఫిల్మ్‌గా తెలంగాణ వైభవానికి అద్దంపట్టేలా ప్రొడ్యూసర్ రాచాల యుగంధర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈసినిమా చివరి షెడ్యూల్ పోచంపల్లి పరిసర ప్రాంతాల్లో మొదలైంది.. నల్లమల అటవీ ప్రాంతంలో ప్రముఖ ఫైట్‌మాస్టర్ డ్రాగన్ నేతృత్వంలో 100 మంది ఫైటర్లతో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఈసినిమా దసరాకు రిలీజ్ చేస్తున్నట్టు యూనిట్ పేర్కొంది.




# 10 మిలియన్ వ్యూస్



టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రల్లో నటించి చిత్రం ఖుషి. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఈచిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. తెలుగుతోపాటు భారతీయప్రధాన భాషల్లో రిలీజ్ చేశారు. ఈట్రైలర్‌కు ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. తెలుగులో ట్రైలర్ 10 మిలియన్స్‌కు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం యూ ట్యూబ్‌లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది.. జాయరామ్, సచిన్ ఖేదేఖర్, మురళీశర్మ, లక్ష్మీ, ఆలీ, రోహిణి, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్ నటిస్తున్నారు. హేషం అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఈఏడాది సెప్టెంబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# పవర్‌ఫుల్ యాక్షన్ .. 'కింగ్ ఆఫ్ కోతా'

దుల్కర్ సల్మాన్, ఐశ్వర్య లక్ష్మి ప్రధానపాత్రల్లో నటించిన కోలీవుడ్ చిత్రం 'కింగ్ ఆఫ్ కోతా'.. ఈ ఓనం సందర్భంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.. అభిలాష్ జోషి దర్శకత్వం వహించారు. థియేట్రికల్ ట్రైలర్‌ను గురువారం ఆవిష్కరించారు. ట్రైలర్ పవర్‌ఫుల్‌గా సాగింది.. అనేక యాక్షన్ సన్నివేశాలతో రూపొందించారు. సినిమాపై ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేకెత్తించేలా ట్రైలర్‌ను



కట్ చేశారు. బ్యాగ్రౌండ్ స్కోర్, కచ్చితమైన యాక్షన్ కట్‌ల కలియిక ట్రైలర్‌పై అంచనాలను పెంచేసింది.. దుల్కర్ సల్మాన్ ఫ్యాన్స్‌కు ఇది పెద్ద ట్రీట్ గా నిలవనుంది.. దుల్కర్, ఐశ్వర్యలక్ష్మితో పాటు కింగ్ ఆఫ్ కోతాలో చెంటన్ వినోద్, షబీర్ , నైలా ఉష, షమ్మీ తిలకన్, శాంతికృష్ణ, ప్రసన్న, గోకుల్ సురేష్, అనిఖా సురేంద్రన్, శరణ్ శక్తి తదితరులు నటిస్తున్నారు. జీస్టూడియోస్ సహకారంతో వేఫేరర్‌ఫిల్మ్స్ ఈసినిమాను నిర్మిస్తోంది.. దీనికి రెహమాన్,జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.

# సత్యదేవుని హుండీ ఆదాయం 2.28 కోట్లు




**అన్నవరం, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి వారికి హుండీల ద్వారా 2 కోట్ల 28 లక్షల 40 వేల 146 రూపాయల ఆదాయం లభించింది. రత్నగిరిపై గల స్వామివారి నిత్య కళ్యాణ మండపంలో ఇఓ చంద్రశేఖర్ అజాద్, సహాయ కమీషనర్ రమేష్ బాబు సమక్షంలో గురువారం హుండీలను తెరచి లెక్కించారు. ఈ హుండీల నుండి నగదు రూపంలో 2,19,96,456 రూపాయలు, నాణేల రూపంలో 8,43,690 రూపాయులు, 181 గ్రాముల బంగారం, 1.290 గ్రాముల వెండి లభించాయి. వీటితోపాటు యుఎస్ఎకు చెందిన 1525 డాలర్లు, బెహ్రెయిన్ 2 దినార్లు, ఒమన్ 2 రియాల్స్, శ్రీలంక 5,620 రూపాయులు, ఖత్తర్ 14 రియాల్స్, యుఏఇ 20 దిరమ్స్, సింగపూర్ 7 డాలర్లు, కువైట్ 21.5 దినార్లు, యూరో 150 యూరోన్, ఇంగ్లాండ్ 20 ఫౌండ్లు, బ్రెజిల్ 100 రియాన్, కెనడా 10 డాలర్లు విదేశీ నగదు లభించినట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు.

# నేడు సీఎం జగన్ అమలాపురం రాక.. ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు... వైయస్సార్ సున్నా వడ్డీకి బటన్ నొక్కనున్న జగన్





**అమలాపురం రూరల్, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తొలిసారిగా నేడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వస్తున్నారు. ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం ఉదయం 9.45 నిమిషాలకు పోలీస్ క్వార్టర్ లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌లో సీఎం దిగుతారు. 10.45 గంటలకు రోడ్డు మార్గాన జిఎంసి బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు చేరుకుంటారు. అనంతరం పది నిమిషాలు ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకిస్తారు. 11 గంటల నుండి 11. 20 వరకు ఉన్నతాధికారులు, మంత్రులు ప్రసంగిస్తారు. 11.25 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలను ఉద్దేశించి మాట్లాడతారు. అనంతరం వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకాన్ని బటన్ నొక్కి ప్రారంభిస్తారు. కార్యక్రమం అనంతరం సీఎం జగన్ తిరిగి హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. హెలిఫ్యాడ్ వద్ద మధ్యాహ్నం 12.30 నుండి ఒంటిగంట వరకు అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వైసీపీ నాయకులతో ముఖాముఖి మాట్లాడుతారు. అనంతరం హెలికాప్టర్ లో తాడేపల్లి ఆయన నివాసానికి బయలుదేరుతారు. ప్రతిపక్షంలో ఉండగా పాదయాత్రలో అమలాపురం వచ్చిన జగన్ మరల అధికారంలోకి వచ్చాక సీఎం హోదాలో మొట్టమొదటిసారిగా అమలాపురం వస్తున్నందున ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. సీఎం జగన్ సభకు లక్ష మంది జనాన్ని తీసుకువచ్చేలా కూడా అధికార యంత్రాంగం సిద్ధమయ్యింది. అందుకు ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు, ఆటోలను వినియోగిస్తున్నారు. సభా వేదిక వద్ద సుమారు 45 వేల మంది కూర్చునేలా 32 గ్యాలరీలు ఏర్పాటు చేశారు. క్రింది స్థాయి నుండి ఉన్నతాధికారుల వరకు సీఎం జగన్ సభ ఏర్పాట్లలో (మిగతా 7వ పేజీలో)

# ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేద్దాం.. నులి పురుగులు నులిమేద్దాం : కలెక్టర్ డా కే.మాధవీలత



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** చిన్నారుల్లో రక్తహీనతను అధిగమించేందుకు తప్పనిసరిగా వైద్యులు సూచించిన అల్బెండజోల్ డీ వార్మింగ్ మాత్రలు వేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పిలుపునిచ్చారు. గురువారం ఉదయం స్థానిక ఆనంద్ నగర్ మునిసిపల్ హై స్కూల్ (జమునా స్కూల్) నందు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ యుక్త వయస్సు నుండి రక్త హీనత బారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు అల్బెండజోల్‌ను వాడాలని పేర్కొన్నారు. నులిపురుగుల వలన శరీరంలో రక్త హీనత ఏర్పడుతుందన్నారు. పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణలో భాగంగా 1 నుంచి 19 ఏళ్లలోపు వయస్సు ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 1750 సంస్థల్లో నులి పురుగు నివారణ టాబ్లెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విటమిన్స్ సమృద్ధిగా ఉండే మెనూతో కూడిన విధంగా పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. దీంతోపాటు తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా అమ్మ ఒడి పథకాన్ని అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నాడు నేడు ద్వారా పాఠశాలలను ఆధునికరించి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు జగనన్న విద్యాకానుక కిట్స్ విద్యార్థులకు అందిస్తుందన్నారు. విద్యార్థి దశలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చదువుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉన్నప్పుడు చదువుకునేందుకు ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్యలు ఉండవని పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జిల్లాలో నేడు నిర్వహించుకున్నామని, రెండవ విడత ఈ నెల 17 తేదీన నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఆల్బెండజోల్ టాబ్లెట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభ్యమవుతాయని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోల్‌ను అందించేలా చూడాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటేశ్వరావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ, ప్రవేటు పాఠశాల, కళాశాల విద్యార్థులకు, ఇతర సంస్థలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. కె. వెంకటేశ్వరరావు, డిఎల్ఏటీవో డా.వసుంధర, జిల్లా కోఆర్టినేటర్ డీఎస్ఓ డా.టి.రాజీవ్, జిల్లా కోఆర్డినేటర్ డి.సుబ్బారావు, ఎపిడిమాలజిస్ట్ సుధీర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఎస్.సుధాకర్, డీఈవో ఎస్.అబ్రహ్మం, ఎంహెచ్ఓ డా. వినూత్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ దిలీప్ కుమార్, డీఈఎంఓ సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం...ఇంటింటా సంక్షేమం : హోంమంత్రి తానేటి వనిత



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** రాష్ట్రంలో ప్రతి కుటుంబం లబ్ధి పొందేలా సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ప్రతి ఇంటికి కనీసం లక్ష నుండి పది లక్షల వరకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని హోంమంత్రి, ప్రకృతి విపత్తు నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గురువారం సాయంత్రం కొవ్వూరు పట్టణం 1వ వార్డులో రాజీవ్ కాలనీలో 118వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని హోంమంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానన్ని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన సంక్షేమం ఎంత?, ఈ ప్రభుత్వంలో చేసిన సంక్షేమం ఎంత.? వారు చేసిన అభివృద్ధి ఏంటి..? మేం చేసిన అభివృద్ధి ఏంటి అని ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి చెప్పగలుగుతున్నామని తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి అందించలేనంత సంక్షేమం ఈ రోజున వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అందించారన్నారు. గత ప్రభుత్వంలోనూ ఈ ప్రభుత్వంలోనూ బడ్జెట్ దాదాపు సమానంగా ఉన్నప్పుడు ఇన్ని సంక్షేమ పథకాలు అప్పుడు ఎందుకు ఇవ్వలేకపోయారని హోంమంత్రి ప్రశ్నించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి అందుతున్న సంక్షేమాన్ని లెక్కలతో సహా కుటుంబ సభ్యులకు ఆమె వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బందిని, అన్ని శాఖల అధికారులను హోంమంత్రి తానేటి వనిత ఆదేశించారు.

# మందేశ్వర ఆలయంలో హుండీ లెక్కింపు

## - 4 నెలలకు రూ.6,55,954 ఆదాయం




**కొత్తపేట, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనీశ్వర) స్వామి వారి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. 4 నెలల 12 రోజులకు గానూ రూ.6,55,954 ఆదాయం వచ్చిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ సింగం రాధ తెలిపారు. అలాగే స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో హుండీలను తెరచి లెక్కించగా రూ.32,704, అన్న ప్రసాద హుండీల నుంచి రూ.33,355 ఆదాయం వచ్చిందని చెప్పారు. పర్యవేక్షణ అధికారిగా పలివెల శ్రీ ఉమా కొప్పేశ్వరస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్.వి.ఎన్.ఎస్.వి. ప్రసాదరాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాధు చెంచయ్య, అడపా వెంకటేశ్వరరావు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏ.పీ.ఆర్.ఎస్. ఎ అధ్యక్షులు త్రినాథరావుకు సన్మానం



పిఠాపురం, **ఆగస్టు 10, (ప్రభాతవార్త):**ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు పిఠాపురం తహసీల్దార్ పి. త్రినాథరావును రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికలో వరుసగా ఐదవసారి ఎ పి ఆర్జి ఎస్ ఎ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన తాసిల్దార్ త్రినాథరావును, నూతనంగా ఎ పి ఆర్జి ఎస్ ఎ జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా డిప్యూటీ తహసీల్దార్ ఎన్.సత్యనారాణలను గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పిఠాపురం మండలం పట్టణ, గ్రామ విఆర్వోలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత దృష్ట్యా వారి అవసరతను బట్టి సేవలందించడానికి ముందుంటానని అసోసియేషన్ తరపున ఏది చేయాలన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందిని, విఆర్ఓలను ఈ సందర్భంగా తహసీల్దార్ ధన్యవాదాలు తెలిపారు. వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి వ్యాఖ్యలపై మెగా అభిమానుల ఆగ్రహం



**కొత్తపేట, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** రాష్ట్ర మాజీ మంత్రి,గుడివాడ వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని..మెగాస్టార్ చిరంజీవి పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆయన అభిమానులు మండిపడ్డారు.కొత్తపేట స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో మెగా అభిమానులు గురువారం ఆందోళన చేపట్టి ధర్నా చేశారు. ఎమ్మెల్యే కొడాలి నానికి వ్యతిరేకంగా నినాదాలు తీసి ఆయన ఫోటోను దగ్ధం చేశారు.అనంతరం చిరంజీవి ఫొటోకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ చిరంజీవి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేతలు కొడాలి నానితో సహా వైసిపి నేతలు ఘాటు వ్యాఖ్యలు చేయడంపై అసహనం వ్యక్తంచేశారు.కొడాలి నాని,పేర్ని నాని చిరంజీవికి క్షమాపణ చెప్పాలని,చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని మెగా అభిమానులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విళ్ళ మారుతీ ప్రసాద్,నిమ్మకాయల చిన్నయ్య నాయుడు,చోడపనీడి భాస్కరరావు,చోడపనీడి సూరిబాబు,చోడపనీడి శ్రీను,మోకా శివ,సాదా శ్రీను,ఆనాల మనోజ్,మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుకై నీటిని వృధా చేయరాదు : సర్పంచ్ సకురు గుర్రాజు



**శంఖవరం, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** భావితరాల భవిష్యత్తు కోసం నీటిని వృధా చేయరాదని, నీటిని మరింత సమర్థవంతంగా ఉపయోగించడం వలన మానవ ఆరోగ్యం మరియు పర్యావరణాన్ని రక్షించడం, సురక్షిత స్థాయిలో సరఫరాలను నిర్వహించడంలో సహాయపడుతుందని సర్పంచ్ సకురు గుర్రాజు తెలిపారు. మండలంలోని వజ్రకూటం గ్రామంలో జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సర్పంచ్ గుర్రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని వృధా చేయలేదని తెలిపారు. నీరు వృధా చేయడం వల్ల భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని నీటి కోసం ఎన్నో కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. జల జీవన్ మిషన్ కోఆర్డినేటర్ చక్రవర్తి మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా నీటిపై శ్రద్ధ తీసుకోవాలని ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకే నీటిని వాడుకోవాలని, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని సూచించారు.

# బాస్కెట్‌బాల్ విజేతకు సన్మానం



**పిఠాపురం, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు పిఠాపురం మండలం చిత్రాడ గ్రామానికి చెందిన నాలం నందకిషోర్ ఎంపికై పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచారు. అనంతరం గ్రామానికి చేరుకున్న నందకిషోర్‌కు గ్రామ ప్రజలు పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిత్రాడ గ్రామానికి చేరుకున్న నందకిషోర్‌ను గ్రామ సర్పంచ్ కొత్తలూరి సునీత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సన్మాన సభలో గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నందకిషోర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ బాస్కెట్‌బాల్ శిక్షణలో తనకు ఎంతగానో సహకరించిన సీనియర్ బాస్కెట్‌బాల్ క్రీడాకారులు బొజ్జ మాణిక్యాలరావు, కొత్తం సుందరలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాలం శ్రీనివాసు, డాల రామకృష్ణ, సిగటపు దుర్గాప్రసాద్, బండారు సత్యనారాయణ, గొంప శ్రీను, సబ్బవరపు శీను, ఇంధన చిన్న, బుజ్జి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సహాయకురాలు పోస్ట్‌కు దరఖాస్తు ఆహ్వానం

**జగ్గంపేట, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** కిర్లంపూడి మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి సహాయకురాలు పోస్టుకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జగ్గంపేట సిడిపిఓ పూర్ణిమ తెలిపారు. గురువారం ఆమె విలేకరితో మాట్లాడుతూ కిర్లంపూడి మండలం జగపతి నగరం 9 అంగన్వాడి సెంటర్లో బీసీ ఏ రిజర్వేషన్ సంబంధించి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న మహిళలు వయస్సు 21 నుండి 35 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. అలాగే మహిళ స్థానికురాలు అయ్యుండాలన్నారు. ఈ దరఖాస్తులను ఈనెల 11 నుండి 19వ తేదీలోపు జగ్గంపేట ఐసిడిఎస్ కార్యాలయంలో అంద జేయాలని సిడిపిఓ పూర్ణిమ కోరారు.

# నులిపురుగుల నివారణతో పిల్లల్లో ఆరోగ్యం



**సఖినేటిపల్లి, ఆగష్టు 10,(ప్రభాత వార్త):** నులిపురుగుల నివారణ మాత్రలు వాడితే పిల్లల్లో ఆరోగ్యం పెంపొందుతుందని ఎంపిపి వీరా మల్లిఖార్జున రావు అన్నారు. మండలంలోని అంతర్వేది సెయింట్ మేరీస్, మోరి జానా సుబ్బమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్య, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రమే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి అన్నపూర్ణ, స్థానిక ఎంపిటిసిలు, సర్పంచ్లు, మండల విద్యాశాఖాదికారులు డి. కిషోర్ కుమార్, ఎమ్.వెంకటేశ్వర రావు, రామేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డా.యూనస్, సఖినేటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారిని డా.పావని, ఆయా పాఠశాలల సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు వార్డులకు నాలుగు నామినేషన్లు దాఖలు

**రౌతులపూడి, ఆగస్టు 10 (ప్రభాతవార్త) :** మండలంలోని మూడు గ్రామపంచాయతీల్లో మూడు వార్డులకు క్యాజువల్ వేకెన్సీ ఏర్పడింది. ఈ వేకెన్సీలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు స్టేజ్ 1 అధికారులు ఈనెల 8 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరించారని ఎండిఓ ఎం గోవింద్ తెలిపారు. మూడు వార్డులకు నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి అన్నారు. ఎం కొత్తూరు నాలుగో వార్డుకు వంతు లక్ష్మి, యామలపల్లి రామలక్ష్మి, జల్దాం ఏడవ వార్డుకు కోసూరి లక్ష్మి, ఏ మల్లవరం ఐదవ వార్డుకు రొంగల రాజేశ్వరి నామినేషన్ వేశారన్నారు. 11న నామినేషన్ పరిశీలన జరుగు తుందన్నారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీ.. మహిళా మహాశక్తి పాదయాత్ర



**మామిడికుదురు, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** మాజీ ముఖ్యమంత్రి, జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మహిళల మహాశక్తి పాదయాత్ర కార్యక్రమం గురువారం మామిడికుదురు మండలం లోని మొగలికుదురు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ నామన రాంబాబు, రాష్ట్ర నాయకుడు డొక్కా నాథ్బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తు కు గ్యారెంటీ పథకాలు మహిళలకు ఎంతో ఉపయోగకర మన్నారు. దీపం పేరుతో మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, జిల్లా పరిధిలో ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ళు నిండిన ప్రతీ స్త్రీకి నెలకు రూ.1500, తల్లి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15000 లు ఇస్తారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం మహిళలు, నాయకులు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సూదా బాబ్జీ, బోనం బాబు, చుట్టుగుల్ల కిషోర్, జాలెం సుబ్బారావు,కొండా జగదీష్, ఉం డ్రు శ్రీరామారావు, వర్ధినేని వెంకట రామయ్య, కడలి నూకరాజు, దొంగ రామ సత్యన్నారాయణ, మద్దాల నాగబాబు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రాజాపై తప్పుడు ఆరోపణలతో గోబెల్స్ ప్రచారం మానుకోండి



**కోరుకొండ, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** అధికార దాహంతో లేనిపోని అవాస్తవ ఆరోపణలు చేసేవారు ఎవరినైనా ఇకపై కోర్టు మెట్లు ఎక్కిస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి హెచ్చరించారు. కోరుకొండ నరసాపురం రోడ్డు అడపా కనకరాజు తోటలో గురువారం విజయలక్ష్మి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం, కోరుకొండ పర్యటన సందర్భంగా ఇటీవల మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతనకుమారుడు, శాసనసభ్యుడు రాజాపై చేసిన విమర్శలను ఆమె తిప్పికొట్టారు. వయసు పెరిగినా సంస్కారం మరచి, మీలా కుసంస్కారిలా మాట్లాడలేనంటూ సమావేశం ఆద్యంతం పలు సామెతలతో చంద్రబాబుకు ఆమె హితవు పలికారు. ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి అవసరమైన ఏ విధమైన అను మతులు తీసుకోకుండానే పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలు నిర్మించి, ఇప్పుడు అవి ఎందుకూ పనికిరాకుండా చేసింది మీరు కాదా అని చంద్రబాబును ప్రశ్నించారు. ఆనాటి నుంచీ రైతులకు అండగాతామునిలిచామని, రాజా అప్పట్లో ఆమరణ నిరాహారదీక్ష కూడా చేశారని గుర్తు చేశారు. నిషేధిత జాబితాలో చేరిన కోరుకొండ ఇనాం భూముల సమస్యను ఐదేళ్ల ముఖ్యమం త్రిగా ఉన్న సమయంలో ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. విపక్షంలో ఉన్నపుడు పోరాడి, ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో పరిష్కార దశకు తీసుకువచ్చామని, ఈ దశలో నేను పరిష్కరిస్తానని చంద్రబాబు హామీ ఇవ్వడం ఏమిటని ఆమె ఎద్దేవాచేశారు. యువగళం పేరుతో నీ కొడుకుతో చంపేస్తాను, జైల్లో పెట్టిస్తాము అని అధికారులను, ప్రజలను బెదిరించడం ఏమిటని నిలదీశారు. యువత, పిల్లలు నీ సైన్యం అంటున్న మీరు యువతలో నేర ప్రవృత్తిని ప్రోత్సహిస్తున్నారా అనిప్రశ్నించారు. ఇతరులతో నమస్కారం పెట్టించుకునేలా మన ప్రవర్తన ఉండాలని, కుసంస్కారిగా వ్యవహరించకూడదని హితవుపలికారు. ఒకరికి ఓటు వేస్తే ముగ్గురు సేవ చేస్తామని ఎన్నికల్లో చెప్పిన విధంగానే రాజా, గణేష్, తాను 24 గంటలు అందుబాటులోఉంటే కని పించడం లేదా అని అన్నారు. తెలుగుదేశం హయాంలో రాజా నగరం నియోజకవర్గంలో వేలు, లక్షల్లోనే అభివృద్ధి జరిగిందని, రాజా హయాంలో ప్రతి గ్రామంలో కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు. మీరు గాని, మీ ప్రతినిధి గాని వస్తే రుజువు చేస్తామని సవాల్ చేశారు. ప్రజల కోసం శ్రమించటమే పెట్టుబడిగా ప్రజలను నమ్ముకుని రాజకీయాల్లో కొనసాగడం తన భర్త రామ్మో హనరావు కాలం నుంచి చేస్తున్నామన్నారు. జే ట్యాక్స్ తామేమీ వసూలు చేయడం లేదని, బహుశా తమ పేరు చెప్పి టీడీపీ వారే వసూలు చేసుకుంటున్నారేమో అని వ్యాఖ్యానించారు. ఆవ భూముల వ్యవహారాన్ని బహిర్గతం చేసిందే జక్కంపూడి రాజా అని గుర్తుం చుకోవాలన్నారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు కష్టమొస్తే ముందు ఉంటాం, అది లారీ అయినా, తూటా అయినా ముందు మనమే ఎదుర్కోవాలని రామ్మోహనరావు చెప్పేవారని అదే తాము పాటి స్తున్నామన్నారు. తామెవరి జోలికి వెళ్లమని, అనవసర వ్యాఖ్యలతో తమ జోలికి వస్తే సహించబోమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి నాగేశ్వర రావు,కన్వీనర్ ఆడపా కనకరాజు, కో కన్వీనర్ గణేశు ల పోశయ్య, ఉల్లి బుజ్జి బాబు, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ దుర్గారావు, తాడి హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, బొరుసు బద్రి, కళ్యాణ రాంబాబు, జాజుల రాంబాబు, నేతుల చిన్ని, బొండాడ చందు, మారిశెట్టి తేజో నాయుడు, కటకం బాబ్జి, రెడ్నం రాంబాబు, చిక్కిరెడ్డి భాస్కర్, బత్తిన చిన్ని, సూరిశెట్టి అప్పలస్వామి, పసుపులేటి బుల్లియ్య నాయుడు, కోడూరి సత్తిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఎం జగన్ అమలాపురం రాక.. ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు... వైయస్సార్ సున్నా వడ్డీకి బటన్ నొక్కనున్న జగన్

(6వ పేజీ తరువాయి)

నిమగ్నమయ్యారు. ఆర్డీవో బి వసంత రాయుడు ఉపాధ్యాయునిలా అవతారమెత్తారు. విధులకు హాజరయ్యేందుకు వచ్చిన అధికారులకు అటెండెన్స్ వేసి వారికి కేటాయించిన బాధ్యతలను అప్పగించారు. తహశీల్దార్ పరమట శ్రీ పల్లవి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు కావలసిన ఏర్పాట్లు చేస్తున్నారు. తొలిసారిగా అమలా పురం వస్తున్న సీఎం జగన్‌కు ఘన స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ స్పష్టం చేశారు. ఎన్నో అపరిష్కృత సమస్యలను సీఎం జగన్ దృష్టిలో పెడతామని, ఆ సమస్యలను ఆయన పరిష్కరిస్తారన్న విశ్వాసం ఉందన్నారు. సీఎం సభ ఏర్పాట్లను మంత్రి విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్ కుమార్, రాపాక వరప్రసాద్ ఎమ్మెల్సీలు తలశీల రఘురాం, బొమ్మి ఇజ్రాయిల్, మంత్రి తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించారు. అదేవిధంగా పోలీస్ శాఖ పరంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 2000 మందికి డ్యూటీలు వేశారు. శాంతిభద్రతల దృష్ట్యా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. జగన్‌కు స్వాగతం పలుకుతూ రోడ్డు పొడవునా మంత్రి విశ్వరూప్ భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. డాక్టర్ శ్రీకాంత్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఏదేమైనా సీఎం జగన్ సభను విజయవంతం చేసేలా ఇటు ప్రజాప్రతినిధులు, అటు అధికారులు విశేష కృషి చేస్తున్నారు.

# మంత్రి దాడిశెట్టి రాజాని పరామర్శించిన 'వార్త' బృందం





**తుని, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా మాతృమూర్తి మరణించడంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఇన్చార్జ్ వట్టికూటి గోవిందరావు ఆధ్వ ర్యంలో 'వార్త' బృందం మంత్రి రాజాని గురువారం తుని మండలం ఎస్ అన్నవరంలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద పరామర్శించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంత్రి రాజా మాతృమూర్తి సత్యనారాయణమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్యూరో ఇంచార్జ్ గోవిందరావుతో పాటు స్టాఫ్ రిపోర్టర్స్ రాంబాబు, హరినాథ్, శ్రీనివాస్, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# విష్ణు శ్రీ రెస్టారెంట్ యాజమాన్యానికి చాంబర్ ఘన సన్మానం

## అవార్డు మరింత బాధ్యత పెంచింది : విష్ణు, పవన్‌లు

**అమలాపురం టౌన్, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** అమలాపురం పట్టణం కొల్లూరి వారి సత్రం నందు గురువారం ది అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్య వరప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని విష్ణుశ్రీ రెస్టారెంట్‌కు భారత్‌కి అన్మోల్.. 2023 నేషనల్ అవార్డు లభించిందని ఈ శుభ సందర్భం పురస్కరించుకుని నల్లా విష్ణు, పవన్ లను ఛాంబర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లా పవన్ మాట్లాడుతూ మాకు మరింత బాధ్యత పెరిగిందని, ఈ ఘనత గత 28 సంవత్సరాలుగా మా విష్ణు శ్రీ హోటల్ ని ఎంతగానో ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు మరియు మా సిబ్బందికి దక్కుతుందని అన్నారు. ది అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు అభినందనలు తెలియజేస్తూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు నల్లా విష్ణు ని,శ్రీ నల్లా పవన్ కుమార్‌ని ఘనంగా సన్మానిం చడం జరిగింది.. ఈ సన్మాన కార్యక్రమంలో ది అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షులు అల్లాడ స్వామి నాయుడు, గౌరవ కార్యదర్శి కొవ్వూరి వెంకట్ రెడ్డి, ఛాంబర్ వ్యవస్థాపక



అధ్యక్షులు గోకరకొండ హరిబాబు,అధ్యక్షులు బోనం సత్యవర ప్రసాద్, కార్యదర్శి కొమ్మూరి వెంకటాచల ప్రసాద్, కోశాధికారి దొమ్మేటి సాయిబాబు, మేడిచర్ల త్రిమూర్తులు, రాఖపల్లి సూరిబాబు, చింతలపూడి సత్తిబాబు, వలవల శివరావు, వాసిరెడ్డి సుబ్రహ్మణ్యం, వర్రే బాబి, ఆశెట్టి శ్రీను, రాయుడు నాని, కోకా రాంబాబు, గోకరకొండ గంగన్న స్వామి, నంబూరి నరేష్, మం మురళీకృష్ణ, కాళ్లకూరి గోపి, అనుకో శ్రీనుమరియు సభ్యులు పాల్గొనడం జరిగింది.

# యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చాగల్లు, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** తూర్పు గోదావరి జిల్లా,, మండల కేంద్రమైన చాగల్లు గ్రామం ఎంపీపీ అశోక్ నగర్, చాగల్లు పాఠశాల యందు యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం నాడు ఘనంగా నిర్వహించారు.. ముం దుగా యూటీఫ్ జెండాను ఆవిష్కరించి పలువురు ఉపాధ్యా యులు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు అయిందని అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సమస్యలపై పోరా టాలు చేసి సాధించిన విజయాలు ఎన్నో ఉన్నాయన్నారు ఉపా ధ్యాయుల పక్షాన నిలబడి ఉండే సంఘముగా యుటిఎఫ్ ముందు ఉంటుందన్నారు.. ఎంతోమంది సీనియర్ కార్యకర్తలు త్యాగాలు చేసి సంఘ అభ్యున్నతికి పాటు పడ్డారని కొనియాడారు ఈ కార్యక్రమంలో బి రవికుమార్, పిల్లి శ్రీనివాసమూర్తి, జె రాజశేఖర్, టి నారాయణరావు, ఎస్ కె కరీం, జి శ్రీ హరి, పి రవివర్మ, పి వి నాగేశ్వరావు, ఎమ్ జి ఎమ్ షరీఫ్, వై నాగరాజు, ఎస్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ముర్మును కలిసిన శాసనసభ్యులు



**యానం, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానాం పుదుచ్చేరిలో పర్యటిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మును స్పీకర్ సెల్వం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేల బృందం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భం గా శాసనసభ్యులను పేరుపేరునా రాష్ట్రపతికి ముర్ముకు స్పీకర్ సెల్వం పరిచయం చేశారు. కార్యక్రమంలో యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి శాసనసభ్యులు శివశంకర్, రిచర్డ్, జాన్ కుమార్, కళ్యాణ సుందరం నామినేటెడ్ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

## సీఎం జగన్మోహన్రెడ్డిని కోరిన నాగరాజు



**అంబాజీపేట, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** అంబాజీపేట పశువుల సంతమార్కెట్ ఆవరణలో శిధిల స్థితికి చేరుకున్న ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ భవన పునః నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డిని వైసీపీ మండలశాఖ ప్రధాన కార్యదర్శి, ఏఎంసీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు కోరారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలంలో వరద బాధితులను పరామర్శించేందుకు విచ్చేసిన సీఎం జగన్మోహన్రెడ్డిని గురజాపులంక హెలీప్యాడ్ వద్ద పి.గన్న వరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు సహకారంతో మర్యాద పూర్వకంగా నాగరాజు కలిసారు. దాదాపు 40 ఏళ్ల క్రితం నిర్మించిన షెడ్యూల్డ్ కులాల షాపింగ్ కాంప్లెక్స్ భవనం పాడైపోవడంతో మూసివేసారని, ఆ శిధిలమైన దుకాణ సముదా యంను తొలగించి, దాని స్థానంలో నూతన భవనం నిర్మించేం దుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే షాపింగ్ కాంప్లెక్స్ భవనంపై ఎస్సీ వర్గీయులు వేడుకలు నిర్వహించుకునేందుకు అంబేద్కర్ కన్వర్షన్ హాలు నిర్మించాలని కోరానని నాగరాజు తెలిపారు.

సీఎం సానుకూలంగా స్పందించారని, ముఖ్యమంత్రిని స్వయంగా కలిసేందుకు సహకరించిన ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐదు నామినేషన్లు దాఖలు

**అంబాజీపేట, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** మాచవరం పంచాయతీ 13వ వార్డుకు జరిగే ఉపఎన్నికకు గురువారం నాటికి ఐదు నామినేషన్లు దాఖలైయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి బి.మంగాదేవి తెలిపారు. గురువారంతో నామినేషన్ ప్రక్రియ ముగిసిందని శుక్రవారం స్క్రూటీనీ నిర్వహిస్తామని తెలిపారు.

## ఆరోగ్యం పట్ల విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎమ్మెల్యే కొండేటి



**అంబాజీపేట, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యం పట్ల విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో ఎంఈఓలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ ఆధ్వర్యంలో వైద్యాధికారి వి.గౌతమి పర్యవేక్షణలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను గురువారం పంపిణీ చేశారు. సందర్భంగా వైద్యురాలు గౌతమి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శుభ్రతను పాటించాలని, పిల్లల్లో ఏర్పడే రక్తహీనత, పోషకాహార లోపం, నీరసం, ఆందోళనతో పాటు, నులిపురుగులను ఆల్బెండజోల్ మాత్రలతో నివారించవచ్చన్నారు. అనంతరం హూమన్ వలంటరీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు వై.రత్నకుమారి ఆధ్వర్యంలోఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, మాచవరం గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, బొర్రా రమేష్, పాఠశాల హెచ్ఎం. కె.సాయిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వక్కలంకలో సర్పంచ్ వాసంశెట్టి రేవతి ఆధ్వర్యంలో నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు.

## మత్స్యకారులకు ఓఎన్జిసి వేట నష్టపరిహారం నిధులు త్వరగా మంజూరు చేయాలి



**యానం, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం ఓ ఎన్ జి సి సంస్థ ద్వారా రెండవ విడత వేట నిషేధం నష్ట పరిహారంను మత్స్యకారులకి తమ తమ బ్యాంక్ ఖాతాలో త్వరగా జమ చేయాలని ముఖ్యమంత్రి రంగస్వామికి, మత్స్య శాఖ మంత్రి లక్ష్మీనారాయణకు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ వినతి పత్రం సమర్పించారు. కొంతమంది వ్యక్తులు, కొన్ని సేవా సంస్థలు, ఇతర సంఘాలలో జమ చేయమని ఓఎన్జిసి సంస్థను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఓఎన్జిసి అధికారులు ఆ విషయాన్ని నా దృష్టి తీసుకు వచ్చారని అటువంటి కార్యక్రమాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించే ప్రసక్తి లేదని ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారి ఖాతాల్లో నిధులు జమ చేయాలని ఓఎన్జిసి అధికారులను కోరానన్నారు. వేట నిషేధం సమయంలో కొంత మంది ఇతర పనులు చేసుకునే వారు పేర్లు తొలగించడం జరిగిందని వారికి కూడా సాధ్యమైనంత వరకు అందేవిధంగా చూడాలని కోరడం జరిగిందని తెలిపారు. యానాంలో ఉన్న మత్స్యకార సోదరులందరికీ నేను సూచించేది ఒక్కటే తమ ఖాతా నుండి ఏ ఒక్కరికి కూడా ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వకూడదని ఈ నష్ట పరిహారం కేవలం మీ కష్టార్జితం ఇది మీకు మీ కుటుంబానికి మీ పిల్లలకు తప్పమరి ఏ ఒక్క మధ్యవర్తులు కానీ దళారులకు కానీ ఇవ్వవలసిన అవసరం లేదని ఎవరైనా మిమ్మల్ని డబ్బులు ఇవ్వమని బెదిరిస్తే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే గొల్లపల్లి సూచించారు.

## పి నాయకంపల్లి వార్డ్ మెంబర్ గంధం కమల ఏకగ్రీవం



**గండేపల్లి, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం పి నాయకంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వార్డ్ మెంబర్ గంధం మరియమ్మ ఇటీవల చనిపోవడం జరిగింది. ఆ వార్డ్‌కి నోటిఫికేషన్ రావడంతో, వైఎస్ఆర్ పార్టీ యువ నాయకులు మలిరెడ్డి పాపారావు ఆధ్వర్యంలో గంధం మరియమ్మ చిన్న కోడలు కమల నామినేషన్ వేయడం జరిగింది. ఈ నామినేషన్‌ను గ్రామంలో అన్ని పార్టీల వారు అంగీకరించినందుకుగాను, గంధం కమల ఏకగ్రీవంగా ఎన్నికయింది.. ఈ కార్యక్రమానికి రిటర్నింగ్ అధికారిగా రామానుజన్ చారి వ్యవహరించారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బెల్లంపూడిలో నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ



**పి.గన్నవరం, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** మండలం,బెల్లంపూడి గ్రామంలో సర్పంచ్ బండి మహాలక్ష్మి, ఏఎన్ఎం, కత్తుల ఉమాదేవి ఆధ్వర్యంలో అంగన్ వాడీ కేంద్రాలలోని పిల్లలకు,ప్రాథమిక పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులందరికీ "అల్బెండజోల్ "మాత్రలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండి మహాలక్ష్మి మాట్లాడుతూ చిన్న పిల్లలు చేతులు శుభ్రంగా ఉండేటట్లు తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని, చిన్న పిల్లలు మట్టిలో ఆడుకుంటే మట్టి, సూక్ష్మ క్రిములు గోళ్లలోనికి చేరి, ఆహారం తీసుకున్నప్పుడు నేరుగా కడుపులోనికి చేరి, నులిపురుగులు అభివృద్ధి చెంది, పిల్లలు బలహీనంగా తయారవుతారని తెలిపారు. దీని కారణంగా అనేక రకాల వ్యాధులు వస్తాయని తెలిపారు. పిల్లలు అందరికీ అల్బెండజోల్ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ.ఎన్.ఎం కత్తుల ఉమాదేవి, ఎం.ఎల్.పి.హెచ్.చిర్రా కాంతిర్మయి మాట్లాడుతూ పిల్లల కడుపులో నులిపురుగులు వృద్ధి చెందడం వలన పిల్లలు తెల్లగా పాలిపోయి, కడుపులో అలెర్జీ వస్తుందని, పిల్లలు నీరసంగా కనిపిస్తారని,కళ్ళు తిరుగుతూ ఉంటాయని, ఆకలి మందగిస్తుందని తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా అందిస్తున్నామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు పి.మాణిక్యాంబ, పి.విజయ, అంగన్వాడీ టీచర్స్ బండి వెంకటలక్ష్మి, ఆశా వర్కర్స్ యన్నపు నాగమణి,జంగా బేబీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పిల్లలకు మాత్రలు మింగించారు.

## దిగ్విజయంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన

**గండేపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా మండల కేంద్రమైన గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాలలో ఉన్న 1 సంవత్సరం నుండి 19 సంవత్సరముల వయసు ఉన్న పిల్లలందరికీ నులి పురుగుల నిర్మూలన మాత్రలు ఆల్బెండజోల్ మాత్ర-400 మిల్లి గ్రాములు వేయడం జరుగుతుందని గండేపల్లి వైద్యాధికారిణి సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమము మండల అభివృద్ధి అధికారి వెంకట్రామన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ప్రజా ప్రతి నిధులు పాల్గొని కార్యక్రమము ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డా సౌమ్య మాట్లాడుతూ పి హెచ్ సి పరిధిలో గల అంగన్వాడి, ప్రాథమిక, ఉన్నత, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గురువారం మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీలోగల పిల్లలు 1206 కు గాను 1126, పాఠశాల విద్యార్థులు 4571 కి గాను 4218 మందికి మాత్రలు వేయడం జరుగుతుందని తెలియ జేసారు. ఈ రోజు మాత్రలు



వేసు కోని పిల్లలకు ఈనెల 17వ తేదీన మ్రింగించడం జరుగుతుందని తెలియ జేసారు. పిల్లల్లో నులి పురుగులు ఇన్ఫెక్షన్ ఉంటే రక్త హీనత, పోషకాహార లోపం వంటి వ్యాధులు వస్తాయని, ప్రతి 6 నెలలకు ఒకసారి ఈ మాత్రలు వేసుకోవడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ నాయక్, డాక్టర్ కే నరేష్, చెల్లారావు, ప్రసాదు, పీహెచ్న్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఎంహెచ్పీలు, ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని హతమార్చిన వివాహిత సహకరించిన వ్యక్తుల అరెస్ట్



**శంఖవరం, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోగల కోంతంగి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో కొంతంగి గ్రామంలో తన పుట్టింటి వద్ద ఉంటున్న గ్రంధి దుర్గా భవాని తన ప్రియుడు అయిన ప్రగడ దుర్గాప్రసాద్ తన ఇంటికి రాగా, ఇంటి మేడ పైకి వెళ్లి ఇద్దరూ ఘర్షణ పడగా మద్యం మత్తులో ఉన్న ప్రియుడును భవాని చున్నీ వంటి చీర ముక్కతో మెడకు ఉరి వలె బిగించి చంపడం జరిగింది. తదుపరి తల్లిదండ్రులకి తమ్ముడికి చెప్పగా వారు నలుగురు కలిసి సదరు శవమును తీసుకెళ్లి ప్రస్తుతం భవాని అద్దెకు ఉంటున్న ఇంటిలోనే వారండాలో పడవేసినారని, మృతుని చెల్లెలు రిపోర్టుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా గురువారం ఉదయం 10 గంటల ముద్దాయిలు అందరూ కలిసి కొంతంగి పంచాయతీ సెక్రెటరీ వద్ద లొంగిపోయినారని. సదరు ముద్దాయిలను అరెస్టు చేసామని ప్రతిపాడు సీఐ తెలిపారు. అక్రమ సంబంధం పెట్టుకోవడం వలన చివరకు హత్యలకు దారి తీసి జైలుకు పోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నందున ఇలాంటి అక్రమ సంబంధాలకు దూరంగా ఉండాలని హెచ్చరించడమైనది. ఈ కేసు దర్యాప్తులో కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా ఎడిషన్ ఎస్పి శ్రీనివాస్, పెద్దాపురం డీఎస్పీ సూచనల మేరకు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో అన్నవరం, రౌతులపూడి, ఎస్సైలు మరియు సిబ్బంది త్వరితగతిన ముద్దయిలను అరెస్టులు చేసి దర్యాప్తు చేయడమైనదిని తెలిపారు.

## మురారిలో నా భూమి... నా దేశం

**గండేపల్లి, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం మురారిలో ఎంపీడీవో బి ఎస్ కే రామన్ ఆధ్వర్యంలో నా భూమి నా దేశం నేలతల్లికి నమస్కారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకులు జాస్తి వసంత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడిన ఈ కార్యక్రమం నా భూమి నా దేశం నేలతల్లికి నమస్కారం కార్యక్రమం చాలా మంచిదని,మన మట్టిని ఎంతో ప్రేమతో చూడాలని పుట్టిన వాళ్లు గిట్టక తప్పదు అన్నట్లుగా ఎప్పటికైనా మన మట్టిలో కలవాల్సిందే అన్నదానికి ఈ కార్యక్రమం నిదర్శనం అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మొక్కలు నాటడం జెండా ఆవిష్కరణ నిర్వహించడం



పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల ఆనందబాబు, కార్యదర్శి పోతుల శిరీష, ఏపీవో గంగాభవాని, ఈసీ రమేష్, మోహన్ కుమార్ (దన) సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గురు దత్తాత్రేయ ఆలయంలో పంచామృత అభిషేకం




**అన్నవరం, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** సుబ్బరాయపురంలో వేంచేసియున్న శ్రీ గురు దత్తాత్రేయ స్వామివారి ఆలయంలో గురువారం సందర్భంగా శ్రీ సత్యసాయి వైదిక సమాఖ్య ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి ప్రాతఃకాలార్చన అనంతరం గం. 8.00 లకు స్వామివారి రజిత (వెండి) పాదుకలకు, భక్తులు, దాతలు గోత్రనామములతో పంచామృతాభిషేకం, పుష్పార్చన, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, నిర్వహించడం జరిగింది. సాయంత్రం ప్రదోషకాలంలో స్వామివారికి ప్రదోషకాలార్చన, పల్లకీసేవ, పంచహారతులు, దత్త స్తోత్రములతో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దత్తుని ఆలయంలో ప్రతీ గురువారం అభిషేకం పుష్పార్చన, సాయంత్రం పంచహారతులు, పల్లకీ సేవ నిర్వహించడం జరుగుతోందని ఈ విషయాన్ని భక్తులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పూజల్లో పాల్గొని దేవాలయంలో ఉన్న ఔదుంబరం వృక్షానికి ప్రదక్షిణ చేసి స్వామిని దర్శించి దత్తాత్రేయుని అనుగ్రహాన్ని పొందవలసిందిగా కోరుచున్నామని ఆలయ పురోహితులు మహేంద్రవాడ జగదీష్ శర్మ తెలిపారు.

## ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళులు అర్పించారు



**కొత్తపేట, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** ప్రజా గాయకుడు గద్దర్‌కు దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు మోర్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి డేవిడ్ రాజు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు తన యొక్క పాటల ద్వారా ఊపిరినిచ్చిన మహనీయుడు గద్దర్ అని అన్నారు. గద్దర్ మృతి తెలుగు ప్రజానీకానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎంపీపీ మార్గాన గంగాధర్ సర్పంచ్ నెల్లి లక్ష్మీపతి వైసిపి మండల సేవాదళ్ అధ్యక్షులు జీ పి. వైస్ ప్రెసిడెంట్ పల్లి దిలీప్ కుమార్ సీనియర్ జర్నలిస్ట్ నామాడి రాజేంద్ర వైసీపీ నాయకులు మాగాపు చక్రవర్తి. ఎం ఆర్ కె. కాకర లక్ష్మణ్. జీవీకే వీర శ్రీను సాలాది బ్రహ్మాజీ తదితర నాయకులు పాల్గొని ఘనమైన నివాళులు అర్పించినారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ సూర్య అప్పారావు



**గండేపల్లి, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలో జగ్గంపేట సిఐ బి సూర్య అప్పారావు వారధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల లోన్ యాప్ మోసాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వారు చెప్పే మాయమాటలు నమ్మకూడదని, ఎవరైనా బ్యాంక్ నుండి ఫోన్ చేస్తూ ఉన్నామని అప్డేట్ కోసం ఓటిపి అడిగితే వారి మాటలు నమ్మి ఓటిపి చెప్పకూడదని, అది అదే విధంగా రాబోయే ఎలక్షన్ దృష్ట్యా ప్రజలు ఏ విధమైన గొడవలు పడకూడదని దొంగతనాలు జరగకుండా ఏ విధంగా జాగ్రత్త పడాలో మరియు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎలా జాగ్రత్త పడాలో ప్రజలకు అవగాహన కల్పించినారు. అదేవిధంగా గ్రామంలోని ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి సరైన సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యల్లమిల్లి గ్రామ సర్పంచ్ నూకతట్టు నాగజ్యోతి, ఉప సర్పంచ్ కోన గంగాధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాద్ కా అమృత్ మహోత్సవ వేడుకలు



**ప్రత్తిపాడు, ఆగస్టు 10, (ప్రభాతవార్త):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నా భూమి నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి, రాచపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శిలాఫలకాలు ఏర్పాటు, మాతృ దేశ మట్టికి కృతజ్ఞత తెలుపుట, వసుదకు వందనం, మొక్కలు నాటడం, జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. ప్రతిజ్ఞ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచులు గోనగాల అప్పలరాజు, సారిపల్లి లోవలక్ష్మ, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, ఎంపిటిసి మొల్లి వీరబాబు, హైస్కూల్ విద్య కమిటీ చైర్మన్ బర్ల లోవరాజు, శాలివాహన అభివృద్ధి కమిటీ మెంబర్ అనకాపల్లి నూకరాజు, వైసిపి గ్రామ కన్వీనర్ బర్ల నాగరాజు, బోడపాటి వీర నాగేశ్వరరావు, రాచపల్లి గ్రామ సచివాలయం కన్వీనర్లు వమ్మి రమణ, గోర్లు రాంబాబు, పంచాయతీ కార్యదర్శి బంక శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మొల్లి శివాజీ, డ్వాక్రా యానిమేటర్లు కే గంగ భవాని, జి పద్మ తదితరులు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

# రిటైర్ అయినా విదేశీ లీగ్‌లు వద్దంటే ఎలా?

## కూలింగ్ ఆఫ్ పీరియడ్‌పై రాబిన్ ఉతప్ప గుస్సా



**న్యూఢిల్లీ:** క్రికెటర్లు రిటైర్ అయ్యాక కూడా విదేశీ లీగ్‌ల్లో ఆడకూడదన్న బిసిసిఐ నిబంధన ఎంతమాత్రం సమంజసం కాదని మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప వ్యాఖ్యానించాడు. ఈ నిబంధన అమలుకు వస్తే ఇపుడిపుడే రిటైర్ అవుతున్న క్రికెటర్లు చాలా నష్టపోతారన్నాడు. కూలింగ్ ఆఫ్ పీరియడ్ అన్నది రిటైర్డ్‌క్రికెటర్లకు తీవ్ర అసౌకర్యమని ఇది చాలా అన్యాయమని తెలిపాడు. భారత రిటైర్డ్‌క్రికెటర్లకు బిసిసిఐతో ఎలాంటి కాంట్రాక్టు ఉండదని, ప్రపంచ వ్యాప్తంగాజరిగే ఏ లీగ్‌లో అయినా పాల్గొనే హక్కువ ఆరికి ఉంటుందని ఈ విషయంలో బిసిసిఐ కఠినంగా వ్యవహరించిందనే అనుకుంటున్నట్లు తెలిపాడు. ఈ అంశంలో బిసిసిఐ ఆటగాళ్లకు స్వేచ్ఛనిస్తుందనే భావిస్తున్నట్లు చెప్పాడు.

ఐపిఎల్‌మినహా ప్రపంచ వ్యాప్తంగాజరిగే వివిధ లీగ్‌ల్లో పాల్గొనేందుకు బిసిసిఐతో ఒప్పందం ఉన్న భారత క్రికెటర్లకు అనుమతి లేదు. విదేశీ లీగ్‌ల్లో పాల్గొనేందుకు ఉన్ముక్త్‌చంద్‌లాంటిక్రికెటర్లు బిసిసిఐతో తెగతెంపులు చేసుకున్నారు. ప్రస్తుతం బిసిసిఐతో సంబంధంలేని మాజీలు ఊతప్ప, పఠాన్‌సోదరులు,శ్రీశాంత్, పార్థీపటేల్, స్టువర్ట్‌బిన్నీ వంటివారు పలు విదేశీ లీగ్‌ల్లో ఆడుతున్నారు. ఇపుడు బిసిసిఐ ఈవిషయంలోనూ కఠినంగా ఉండాలని భావిస్తోంది.విదేశీ లీగ్‌ల్లో పాల్గొంటేఐపిఎల్‌కు ఉన్న క్రేజ్‌పడిపోతుందని భావిసెట్టంది.రిటైర్డ్ ఆటగాళ్లను విదేశీ లీగ్‌ల్లో పాల్గొనకుండా ఆంక్షలు ప్రవేశపెట్టాలనియోచిస్తోంది. కూలింగ్ ఆఫ్ పీరియడ్‌పై స్పందించిన ఊతప్ప అంతర్జాతీయ క్రికెట్‌తోపాటు ఐపిఎల్‌కు కూడా రిటైర్మెంట్‌ప్రకటించాడు. ఊతప్ప ఇటీవల ముగిసిన జింబాబ్వే టి10 లీగ్‌లోనూ, అంతకుముందు యుఎఇలో జరిగిన ఇంటర్నేషనల్ టి20 లీగ్‌లోనూ పాల్గొన్నాడు.

## టీమ్‌ప్రక్షాళనకు వెటోరీ కసరత్తులు



**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో దారుణంగా విఫలం అయిన సన్‌రైజర్స్ టీమ్ మొత్తంప్రక్షాళన చేస్తోంది. హెడ్‌కోచ్ డానియల్ వెటోరీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే బలహీనతలు, బలాలపై ఫోకస్‌పెంచాడు. తనకు అనుకూలమైన సిబ్బందిని రాబట్టేందుకు సిద్ధం అయ్యాడు. బౌలింగ్‌కోచ్ డేల్ స్టెయిన్, ఫీల్డింగ్‌కోచ్ హేమంగ్ బదాని స్పిన్‌కోచ్ ముత్తయ్య మురళీధరణ్‌లను తప్పించేందుకు సైతం ఆలోచనచేసాడు. తనకు అసిస్టెంట్‌కోచ్‌లుగా న్యూజిలాండ్‌కు చెందిన మాజీ ఆటగాళ్లతోపాటు ఇతరఫ్రాంచైజీలతో తనతోకలిసి పనిచేసినవారికి ప్రాధాన్యం ఇస్తున్నాడు. బౌలింగ్ విభాగం బలోపేతంచేసేందుకు కసరత్తులు చేస్తున్నాడు. ప్రస్తుత జట్టులోని ఆటగాళ్ల ఫామ్, రికార్డులు, అనుభవం పరిశీలిస్తున్నాడు. జట్టుకు భారం అయిన ఆటగాళ్ల జాబితా సిద్ధంచేసాడు. ఈ అంచనాల్లోనే హ్యారీబ్రూక్, ఫజలక్ ఫరూకీ, అకీల హోస్సెన్, గ్లెన్‌ఫిలిప్స్, మార్కో జాన్సెన్‌లకు గుడ్‌బై చెప్పేప్రయత్నంచేస్తున్నాడు. అలాగే మయాంక్ అగర్వాల్‌ను పక్కనపెట్టాలని భావించినా దేశవాళీ క్రికెట్‌లోరాణిస్తుండటంపై ప్రస్తుతం ఇంకా తుదినిర్ణయం తీసుకోలేదు. హ్యారీబ్రూక్‌కు అంతభారీ మొత్తం వెచ్చించాల్సిన అవసరం లేదని భావిస్తున్నాడు.

# ఎవ్వరైనాసరే ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సిందే

## -కెప్టెన్ రోహిత్‌శర్మ




**న్యూఢిల్లీ:** గాయాలతర్వాతభారత జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వాలంటే ఫిట్‌నెస్‌నిరూపించుకోవాల్సిందేనని టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. తనతోపాటు ఎంత పెద్ద ఆటగాడైయి ఫిట్‌నెస్ టెస్ట్ క్లియర్‌చేయడంతోపాటు ఫామ్‌కూడా చూపించాలన్నాడు. గాయాలతో గత నాలుగునెలలుగా జట్టుకు దూరం అయిన టీమిండియా స్టార్ బ్యాటర్లకు కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్ ఎ న్సీయేలో శిక్షణ పొందుతున్న సంగతి తెలిసిందే. జట్టులోకి వచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఆసియాకప్ 2023, వన్డేప్రపంచకప్ 2023 నేపథ్యంలో వీరిద్దరిరాక కీలకంగామారింది. రాహుల్‌శ్రేయస్ అయ్యర్ ఇంకా ఫిట్‌కాలేదనే వార్తలున్నాయి. ఈ ఇద్దరూ ఆసియాకప్‌కు దూరంఅయ్యే ఛాన్స్ ఉంది. ఈ ఇద్దరి ఫిట్‌నెస్‌పైనా రోహిత్‌శర్మ స్పందించాడు. ముంబయిలో ఒకఫుట్‌బాల్ ఈవెంట్‌లోమాట్లాడుతూ టీమిండియా ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఎవరికి కూడా నేరుగా జట్టులోకి వచ్చే ఆస్కారం లేదని, నాతో సహా జట్టులో చోటుకోసం అందరూ కష్టపడాల్సిందేనని, ఎరవైనా ఫిట్‌నెస్ నిరూపించుకుని ఫామ్ అందుకుంటేనే జట్టులోకి వస్తారన్నారు. వన్డే ప్రపంచకప్ ముందు వెస్టిండీస్‌తోమూడు వన్డేల సిరీస్ ఆసియాకప్ మాకు సన్నాహకం గా ఉపకరిస్తుందన్నారు. కుర్రాళ్ల సత్తాను పరీక్షించేందుకు విండిసఖ్ సిరీస్ ఉపయోగించుకున్నామని, ఆసియా కప్‌లోనూ అదే చేస్తామని గత నాలుగునెలలుగా శ్రేయస్ అయ్యర్ కెఎల్‌రాహుల్ ఆడలేదన్నాడు. సర్జరీ తర్వాత కఠినంగా ఉంటుందని, ఇద్దరు ఎలా రెస్పాండ్ అవుతారన్న అంశంపై తుదినిర్ణయం తీసుకుంటామని, కొద్దిరోజుల్లోనే సెలక్షన్ మీటింగ్ జరుగుతుందని, అయ్యర్‌రాహుల్ రీఎంట్రీపై చర్చిస్తామని రోహిత్ చెప్పాడు. నేరుగా ఎవ్వరూ జట్టులోకి రాలేదరని, పోరాటంచేయాల్సిందేనని, టాపార్డర్ అయినా లోయర్ ఆర్డర్ అయినా కష్టపడితేనే చోటు లభిస్తుందన్నాడు. ప్రపంచకప్‌కు ముందు ఆసియాకప్‌ను వాడుకుంటామన్నాడు.

## ధోనీ బ్యాట్‌కు రూ.83 లక్షల ధర!



**ముంబయి:** 2011 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ధోనీ ఆడిన ఇన్నింగ్స్ ఎవ్వరూ మరిచిపోరని, ఆతడు కొట్టిన విన్నింగ్ షాట్ ఇప్పటికే కళ్లముందు కదలాడుతూనే ఉంటుందని, 28 ఏళ్ల తర్వాత ఎంఎస్‌ధోనీ తనఅత్యద్భుత షాట్‌తో ప్రపంచకప్‌ను సాధించామని, ఛాంపియన్స్ ట్రోఫీని సాధించామనిరవిశాస్త్రి వ్యాఖ్యానంచేసాడు. దిపార్టీ బిగిన్స్ ఇన డ్రెస్సింగ్‌రూమ్ అంటూ రవిశాస్త్రిచెప్పిన వ్యాఖ్యానం ఇప్పటికిమారు మోగుతూనే ఉంటుంది. ఆమ్యాచ్‌లో ధోనీ ఉపయోగించిన బ్యాట్ ఇపుడు టాక్ ఆఫ్‌ది క్రికెట్‌టౌన్‌గా నిలిచింది. లండన్‌లోని ఓ ఛారిటీ ఈవెంట్‌లోధోనీ బ్యాట్‌ను వేలం వేస్తే అక్షరాల 83 లక్షలుపలికింది. ఆర్కేగ్లోబల్ షేర్స్ అండ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ ఇండియా కంపెనీ అత్యంతభారీ ధర చెల్లించి ధోనీ బ్యాట్‌ను సొంతంచేసుకుంది. అయితే ఈ వేలంద్వారా వచ్చిన సొమ్మును ధోనీ సతీమణి సాక్షి ఆధ్వర్యంలోనడిచే సాక్షిఫౌండేషన్ ఖర్చుచేస్తుంది. 83 లక్షలుపలికిన ఈ బ్యాట్‌ప్రపంచంలోనే అత్యమంత ఖరీదైన బ్యాట్‌గా నిలిచిపోయింది. 38 ఏళ్ల తర్వాత భారత నిరీక్షణను తెరదించిన ఆబ్యాట్‌కు ఆమాత్రం ధర రావాల్సిందే. సాక్షిఫౌండేషన్ భారత్‌లో అనేక సేవా కార్యక్రమాలుచేపడుతోంది. అనాథపిల్లలకు అండగా నిలుస్తోంది.

## ఈడెన్ గార్డెన్స్‌లో అగ్నిప్రమాదం

**కోల్‌కత్తా:** దేశంలోనిప్రముఖ అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడే క్రికెట్ స్టేడియం ఈడెన్‌గార్డెన్స్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. 2023 ప్రపంచకప్‌కోసం మరమ్మతుపనులుచేస్తుండగా రాత్రి అగ్నిప్రమాదంజరిగింది. డ్రెస్సింగ్‌రూమ్‌లో మంటలు చెలరేగాయి. గమనించిన సిబ్బంది వెంటనే ఫైర్ విభాగానికిసమాచారం ఇచ్చారు. దీనితో వారు రెండు ఫైర్ ఇంజన్లతో రంగంలోకి దిగి మంటలను ఆర్పివేసారు. విద్యుత్తుపరికరాల్లో సమస్య కారణంగా ఈఘటన చోటుచేసుకుందని అనుమానం. ప్రమాదంజరిగిన చోట ఎలాంటి సిసికెమేరాలు లేవు. డ్రెస్సింగ్ రూమ్‌లోని పాల్‌సీలింగ్‌లో ఈమంటలు వ్యాపించాయి. క్రికెటర్లు సాధారణంగా తమ సామగ్రిని భద్రపరుచుకోడానికి ఈ గదినివాడతారు. అగ్నిప్రమాదంజరిగిన వార్త తెలియగానే క్రికెట్ అసోసియేషన్ బెంగాల్ జాయింట్ సెక్రటరీ దేబ్రత్‌దాస్ మైదానానికి వచ్చారు.స్వల్పనష్టంతో బయటపడినట్లు సిబ్బందిచెపుతున్నారు. ఆటగాళ్ల సామగ్రి కొంత కాలిపోయిందని తెలిసింది. మరో రెండునెలల్లోప్రపంచకప్ ఉండగా ఈప్రమాదంపై విమర్శలు వస్తున్నాయి. మైదానంలో ఫైర్‌సేఫ్టీ అంతగా లేదని చెపుతున్నారు. మరోవైపు ఆటగాళ్లకోసం ఇక్కడమరో కొత్తడ్రెస్సింగ్‌రూమ్ నిర్మాణం కూడా శరవేగంగా జరుగుతోంది. అగ్నిప్రమాదంపై దర్యాప్తుప్రారంభించారు. సెప్టెంబరు 15నాటికి మరమ్మతులు పూర్తిచేసేలక్ష్యంతో ఉండగా ఈ ప్రమాదం జరగడంపై కమిటీ తీవ్ర అసంతృప్తితో ఉంది.




## ఫ్లోరిడాకు చేరుకున్న టీమిండియా

### రెండు టి20 మ్యాచ్‌లు అక్కడే

**ట్రినిడాడ్:** వెస్టిండీస్ టీమిండియాలమధ్య జరిగే రెండు టి20ల మ్యాచ్‌లు అమెరికాలోని ఫ్లోరిడాలో జరుగనున్నందున రెండుజట్లు అక్కడకు చేరుకున్నాయి. ఇప్పటికే టీమిండియా జట్టు మొత్తం ఫ్లోరిడాకు చేరింది. ఆటగాల్లు వెస్టిండీస్‌నుంచి బయలుదేరి ఫ్లోరిడాలోని మియామి ఎయిర్‌పోర్టుకు చేరుకున్న విడియో ఇపుడు సోషల్‌మీడియాలో బిసిసిఐ షేర్‌చేసింది. ఈనెల 12,13 తేదీల్లో నాలుగు, ఐదు టి20 మ్యాచ్‌లను నిర్వహిస్తారు. భారత్ గతంలో కూడా ఫ్లోరిడాలో మ్యాచ్‌లు ఆడింది. మొత్తం ఆరు మ్యాచ్‌లు ఆడగా అన్నీ విండీస్‌తోనే జరిగాయి. 2016లో జరిగిన తొలి మ్యాచ్‌లో మాత్రమే టీమిండియా ఓటమి పాలయింద.ఇ మిగిలిన ఐదు మ్యాచ్‌ల్లో ఒకటి రద్దుకాగా నాలుగింటిలో భారత్ విజయం సాధించింద.ఇ ఇటీవల అమెరికాలోనిర్వహించిన మేజర్‌లీగ్‌క్రికెట్‌టోర్నీకి ప్రజలనుంచి మంచి ఆదరణ లభించింది. దీనితో భారత్ విండీస్ మ్యాచ్‌లకు కూడా అభిమానులు పోటెత్తే ఛాన్స్ ఉంది. ఇక టి20పరంగాచూస్తే తొలి రెండు టి20ల్లో ఓటమి పాలయిన టీమిండియా మూడో టి20లో విజయం సాధించి సిరీస్‌పై ఆశలు సజీవంచేసుకుంది. మిగిలిన రెండు టి20ల్లో నెగ్గితే సిరీస్‌భారత్ పరమవుతుంది. ఇప్పటికే 2-1 ఆధిక్యంలో ఉన్న విండీస్ మిగిలిన రెండుమ్యాచ్‌ల్లో భారత్‌కు సవాలు విసురుతోంది.

# వాణిజ్యం

## చైనాకు వయస షాక్‌లు!

**చైనా, ఆగస్టు 10:** ప్రపంచ కర్మాగారంగా పేరొందిన చైనా పేరు ప్రఖ్యాతులు, ఆర్థిక స్థితిగతులు మసకబారుతున్నాయి. కొవిడ్ సంక్షోభం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోగా, దేశీయ సమస్యలు కూడా డ్రాగన్ కంట్రీని వేధిస్తున్నాయి. దేశవ్యాప్తంగా డిమాండ్ బలహీనపడడంతో ప్రతి ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటోంది. ఇటీవల బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ కూడా చైనా రేటింగ్‌ను తగ్గించడం విశేషం. 2021 తర్వాత చైనాలో మరోసారి కన్స్యూమర్, ప్రొడ్యూసర్ ప్రైసెస్ రెండూ క్షీణించాయి. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ఇలా డిమాండ్ బలహీనపడడం ద్రవ్యోల్బణానికి సంకేతమని భావిస్తున్నారు. ప్రొడ్యూసర్ ప్రైస్ ఇండెక్స్ 4.1 శాతం మేర పడిపోతుందని ఆర్థికవేత్తలు అంచనా వేశారు. అయితే వాటిని తలకిందులు చేస్తూ 4.4శాతం మేర పడిపోయాయి. నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్




(ఎన్‌బిఎస్) ప్రకారం గతేడాది ఇదే కాలంతో పోలిస్తే జులైలో కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ 0.3శాతం పడిపోయింది. బ్లూమ్‌బెర్గ్ 0.4శాతం మేర క్షీణతను అంచనా వేసినప్పటికీ, దేశీయంగా వ్యయం మందగించడంతో దాని ప్రభావం కొవిడ్ అనంతర ఆర్థిక పునరుద్ధరణపై పడినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత నెలలో బీజింగ్ ఎగుమతులు 3యేళ్లతో పోలిస్తే మెరుపు వేగంతో పడిపోయాయని ఎన్‌బిఎస్ డేటా హెచ్చరించింది. వినియోగదారులు స్పెండింగ్ ఎబిలిటీ తగ్గడంతో వరుసగా తొమ్మిదో నెల కూడా దిగుమతులు తగ్గాయి. డిమాండ్ పడిపోవడంతో కంపెనీలు ఉత్పత్తిని, ఆయా వస్తువుల రేట్లను తగ్గించాల్సి వస్తోంది. ఇది కాస్తా ఉద్యోగుల తొలగింపు, నియామకాలు స్తంభించడానికి కారణమవుతోంది.

## రెపోరేట్లు యధాతథం: ఆర్‌బిఐ

**ముంబై, ఆగస్టు 10:** విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక రేట్లను యధాతథంగా కొనసాగించింది. మంగళవారం ప్రారంభమైన పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఎంఎస్‌ఎఫ్, బ్యాంకు రేటు కూడా 6.75శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. గత జూన్ సమావేశంలోనూ రెపో రేటును ఎలాంటి మార్పు చేయకుండా 6.5శాతంగా కొనసాగించారు. వడ్డీరేట్లను యధాతథంగా ఉంచడం వరుసగా ఇది మూడోసారి. అంతకుముందు ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు 2022 మే నుంచి వరుసగా ఆరు దఫాల్లో రెపోరేటును 250 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బిఐ పెంచింది. ఈ సందర్భంగా గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతూ వడ్డీ రేట్లను యధాతథంగా



ఉంచాలని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. సర్దుబాటు విధాన వైఖరి ఉపసంహరణను కొనసాగించాలని పరపతి విధాన కమిటీ నిర్ణయించినట్లు శక్తికాంత దాస్ తెలిపారు. ద్రవ్యోల్బణంపై ఎంపిసి దృష్టిసారించిందని, అయితే ప్రస్తుతం ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ లక్ష్యిత పరిధి అయిన 4 శాతం ఎగువనే ఉందని తెలిపారు. కీలక రేట్లపై నిర్ణయాన్ని తీసుకునేందుకు రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలను ఆర్‌బిఐ పరిగణనలోకి తీసుకుంటుంది. జూన్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త పెరిగి 4.81శాతంగా నమోదైంది. వాణిజ్య రంగంలో వనరుల ప్రవాహం గతేడాది రూ.5.7లక్షలకోట్లుగా ఉండగా, ఈ యేడాది అది రూ.7.5లక్షల కోట్లకు పెరిగిందని వెల్లడించారు. ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సవాళ్లుగా మారుతున్నాయని చెప్పారు. అయినప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే అయిదో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదిగేందుకు వృద్ధిపథంలోనే పయనిస్తోందని ఆర్‌బిఐగవర్నర్ వెల్లడించారు. టమాటాలు,పప్పుధాన్యాల ధరలు విపరీతంగా పెరగడంతో ఈ యేడాది రిటైల్ ద్రవ్యోల్బణ అంచనాలను ఆర్‌బిఐ సవరించింది. గతంలో ఈ అంచనాలు 5.1శాతంగా ఉండగా, ఇప్పుడు దాన్ని 5.4శాతానికి పెంచింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 6.2శాతం, మూడో త్రైమాసికంలో 5.7శాతం, నాలుగో త్రైమాసికంలో 5.2శాతం ఉండనున్నట్లు అంచనా వేసింది.

## యుపిఐ లైట్ చెల్లింపుల పరిమితి పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** డిజిటల్ చెల్లింపులు వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ఆర్థిక వ్యవస్థలో అందుకు అవసరమైన నిర్ణయాలను ప్రభుత్వం సకాలంలో తీసుకుంటోంది. ఈ క్రమంలో ఆఫ్‌లైన్ యుపిఐ లైట్ లావాదేవీ పరిమితిని రూ.200 నుంచి రూ.500కి పెంచాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు నిర్ణయించింది. ఈ లావాదేవీలు పూర్తి చేయడానికి వినియోగదారులు ఎలాంఇట పాస్‌వర్డ్ లేదా పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం ఉండదు. మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి యుపిఐ లైట్ సదుపాయం అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. దీని కింద మీరు బ్యాంకు ద్వారా వెళ్లకుండా మాత్రమే వాలెట్ ఉపయోగించి చెల్లింపు చేయవచ్చు. దీనికోసం ముందుకు మీరు వాలెట్‌కు యాడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఫోన్‌పే, ఏటిఎం వంటి ప్లాట్‌ఫారమ్‌లు ఈ సేవలను ప్రారంభించాయి. ఈ సౌకర్యం కింద యూజర్లు ప్రతి రోజు రూ.2వేల వరకు లావాదేవీలు చేయవచ్చు.




## 'ఈవీ' రంగంలోకి మైక్రోమ్యాక్స్!

**ముంబై, ఆగస్టు 10:** భారతీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ మైక్రోమ్యాక్స్ కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టనుంది. ఇటీవల అత్యంత వేగంగా పెరుగుతున్న ఎలక్ట్రిక్ వాహనాల తయారీలోకి వచ్చేందుకు కంపెనీ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు మైక్రోమ్యాక్స్ సహ వ్యవస్థాపకులు వికాస్‌జైన్, రాజేష్ అగర్వాల్, సుమీత్ కుమార్, 'మైక్రోమ్యాక్స్ మొబిలిటీ' పేరుతో కంపెనీని స్థాపించినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్ ద్వారా సమాచారం. ఇప్పటికే కొత్త వ్యాపారం కోసం కంపెనీ గురుగావ్‌లోని తమ కార్యాలయంలో మార్పులు కూడా చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో 'ఇన్' బ్రాండ్‌తో రీ-ఎంట్రీ ఇచ్చిన మైక్రోమ్యాక్స్ మునుపటి స్థాయిలో వినియోగదారులను ఆకట్టుకోవడంలో విఫలమైంది. ఒకప్పుడు 2014 సమయంలో భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో అత్యంత ఆదరణ పొందిన మైక్రోమ్యాక్స్ ఆ తర్వాత చైనా స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ల కారణంగా వెనుకబడింది. వివో, షావోమీ, ఒప్పో లాంటి బ్రాండ్లు తక్కువ ధరలో స్మార్ట్ ఫోన్‌లను తీసుకు రావడంతో మైక్రో మ్యాక్స్ మార్కెట్లో నిలదొక్కుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్‌మార్కెట్లో ఇప్పటికీ ఐదారు బ్రాండ్లతో పోటీ అధికంగాఉండడంతో ఈవీ విభాగంలోకి రావాలని భావిస్తోంది. ఇప్పటికే ఆపిల్ లాంటి గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ దిగ్గజం ఈవీ విభాగంలోకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్న విషయం విదితమే. దేశీయంగా ఓలా, ఏథర్, హీరో సహా పలు టూ-వీలర్ దిగ్గజాలు ఈవీ రంగంలో ఉన్నాయి. కాబట్టి భవిష్యత్తులో ఈ విభాగంలో గట్టిపోటీ ఉండనుంది. మైక్రోమ్యాక్స్ ఈవీ రంగంలోకి వచ్చే సమయం, వాహన మోడల్ లాంటి వివరాలను ఇంకా వెల్లడించాల్సి ఉంది.

## కంపెనీలు, ఇన్వెస్టర్లకు సెబి గుడ్‌న్యూస్



**ముంబై, ఆగస్టు 10:** మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ఐపిఒ షేర్ల లిస్టింగ్‌కి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ ప్రక్రియ ముగిసిన తర్వాత కంపెనీల షేర్లను లిస్టింగ్ చేసే సమయాన్ని ప్రస్తుతం ఉన్న ఆరు రోజుల నుంచి మూడు రోజులకు తగ్గించింది. కొత్త లిస్టింగ్ టైమ్‌ఫ్రేమ్ సెప్టెంబర్ 1 లేదా ఆ తర్వాత వచ్చే అన్ని పబ్లిక్ ఇష్యూలకు అమలవుతుంది. అయితే అది స్వచ్ఛందంగా ఉంటుంది. అనంతరం డిసెంబరు 1 తర్వాత వచ్చే అన్ని ఇష్యూలకు తప్పనిసరి అని సెబి తన సర్క్యులర్‌లో తెలిపింది. ఐపిఒ ముగిసిన తర్వాత మూడు రోజులకే లిస్ట్ కావడం ద్వారా కంపెనీలతో పాటు పెట్టుబడిదారులకూ ప్రయోజనం కలుగుతుందని సెబి అభిప్రాయపడింది. లిస్టింగ్ సమయాన్ని కుదించడం ద్వారా సమీకరించిన నిధులను కంపెనీలు తమ వ్యాపార అవసరాలకు వినియోగించే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులపై షేర్లు, లిక్విడిటీ వీలైనంత త్వరగా పొందగలుగుతారని సెబి వివరించింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం స్తబ్దుగా కదలాడిన సూచీలు, ఆర్‌బిఐ కీలక పరపతి విధాన సమీక్ష నిర్ణయాల అనంతరం మరింత నష్టాల్లోకి జారు కున్నాయి. కీలక వడ్డీరేట్ల జోలికిపోనప్పటికీ ద్రవ్యోల్బణఅంచనాలను సవరించింది. ఉదయం సెన్సెక్స్ 65,945.39 పాయింట్ల వద్దప్రారంభమై చివరికి 307.63 పాయింట్లు క్షీణించి 65,688.18 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 89.45 పాయింట్లు క్షీణించి 19,543.10 పాయింట్ల వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, భారతీఎయిర్ టెల్ వంటి షేర్లుక్షీణించగా, ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు పుంజుకున్నాయి. పవర్, మెటల్ షేర్ల మినహా అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్- సోనీ ఇండియా విలీనానికి నేషనల్ కంపెనీలా ట్రిబ్యునల్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో జీ షేర్లు రాణించాయి. ఓ దశలో 18శాతం ర్యాలీతీసింది. చివరికి ఎన్‌ఎస్ఇలో 16.18 శాతం లాభంతో రూ.281.45 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.17 వద్ద నిలిచది.



## కనీస నిల్వల ఛార్జీలు రూ.21వేల కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ ఉంచని వినియోగదారులపై బ్యాంకులు ఛార్జీలు విధిస్తాయి. దీంతో పాటు ఎటిఎం లావాదేవీ ఛార్జీలు, ఎస్సెమ్మెస్ ఛార్జీలు కూడా ఉంటాయి. ఇలా వసూలు చేసిన ఛార్జీల వివరాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ రాజ్యసభలో లిఖితపూర్వకంగా తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు ఐదు ప్రధాన ప్రైవేట్ బ్యాంకులు కస్టమర్ల నుంచి వసూలుచేసిన సొమ్ము వివరాలను వెల్లడించింది. 2018 నుంచి ఇప్పటి వరకు రూ.35



వేల కోట్లకుపైగా ఛార్జీలు వసూలు చేసినట్లు అందులో తెలిపింది. ప్రభుత్వ బ్యాంకులతో పాటు యాక్సిస్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఐడిబిఐ బ్యాంకుల నుంచి కనీస బ్యాలెన్స్ ఉంచని కారణంగా రూ.21వేల కోట్లు వసూలు చేసినట్లు ఆర్థిక శాఖ తెలిపింది. ఎటిఎం లావాదేవీల కోసం రూ.8వేల కోట్లు, ఎస్సెమ్మెస్ సేవలు అందిస్తున్నందుకు రూ.6వేల కోట్లు సేకరించినట్లు అందులో తెలిపింది. కొన్ని రకాల ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ ఉంచకపోతే వాటిపై బ్యాంకులు ఛార్జీలు విధిస్తాయి. అయితే ఈ ఛార్జీలు ప్రాంతాల వారీగా మారుతుంటాయి. నెల వారీ సగటు బ్యాలెన్స్ మెట్రో నగరాల్లో రూ.3 వేల నుంచి రూ.10వేల వరకు ఉంటుంది. చిన్న నగరాల్లో రూ.2వేల నుంచి రూ.5వేల వరకు, గ్రామీణప్రాంతాల్లో రూ.500 నుంచి రూ.1000 వరకు ఉంటుంది. అయితే ఈ ఛార్జీలు బ్యాంకులను బట్టి మారుతూ ఉంటాయి. అయితే ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన కింద తెరిచిన ఖాతాల్లో, బేసిక్ సేవింగ్స్ బ్యాంకు డిపాజిట్ ఖాతాలో కనీస బ్యాలెన్స్ ఉంచాల్సిన అవసరం లేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.